

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

11-1-2023 బుధవారం సంపుటి : 28 సంచిక : 342, పేజీలు : 10+4 వెల : 6.50


మరో పట్టణంలోనూ ఇళ్లకు పగుళ్లు

ఇండొనేసియాలో భారీ భూకంపం

5లో

# సిఎస్ సోమేశ్ ఎపికి..



## వెంటనే రిలీవ్ చేసిన కేంద్రం

## రేపటిలోగా వెళ్లాలని ఆదేశం

### తెలంగాణకు సోమేశ్ కుమార్ కేటాయింపును రద్దు చేసిన హైకోర్టు

### విఆర్ఎస్ తీసుకునే యోచన..

### సిఎం కెసిఆర్‌తో సోమేశ్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి10:** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగిలాయి. తెలంగాణ నుంచి సోమేశ్‌కుమార్‌ను కేంద్ర సిబ్బంది వ్యవహారాలు,శిక్షణా శాఖ(డివోపీటీ) రిలీవ్ చేసింది. తెలంగాణలో సోమేశ్ కొనసాగింపును రద్దు చేస్తూ హైకోర్టు తీర్పు నేపథ్యంలో సోమేశ్‌కుమార్‌ను రిలీవ్ చేస్తూ డీవోపీటీ మంగళవారం సాయంత్రం ఆదేశాలు జారీ చేసింది. క్యాట్ ఆదేశాలను కొట్టి వేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రస్తావించిన కేంద్రం... సోమేశ్‌కుమార్‌ను తెలంగాణ నుంచి రిలీవ్ చేసింది. ఈ అదేశాలు తక్షణమే అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. 12వ తేదీలోగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో చేరాలని సోమేశ్‌కుమార్‌ను ఆదేశించిన డీవోపీటీ.. ఇందుకు సంబంధించిన నివేదిక పంపాలని తెలంగాణ సిఎస్‌కు స్పష్టం చేసింది. 2014లో రాష్ట్ర విభజన వేళ అఃల భారత స్థాయి ఉద్యోగుల విభజనలో భాగంగా సోమేశ్‌కుమార్‌ను ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించారు. దీనిని సవాల్ చేస్తూ అప్పట్లో ఆయన కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారు. సోమేశ్ పిటీషన్‌ను విచారించిన క్యాట్.. ఆయన్ను తెలంగాణకు కేటాయిస్తూ 2016లో ఉత్తర్వులు జారీ చేసింది. అప్పటినుంచి సోమేశ్‌కుమార్ తెలంగాణలోనే కొనసాగుతున్నారు. కాగా, క్యాట్ జారీ చేసిన ఉత్తర్వులపై కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో అప్పీల్ చేసింది. సోమేశ్‌కుమార్‌కు సంబంధించి క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులపై స్టే ఇవ్వాలంటూ కేంద్రం పట్టుబడగా.. ఇలాంటి నిర్ణయాలతో రెండు రాష్ట్రాల్లో సీనియారిటీ గొడవలు తలెత్తుతాయని,బ్యూరోక్రాటిక్ బ్యాలెన్స్‌ను ప్రభావితం చేసే అవకాశం ఉందని రాష్ట్ర ప్రభుత్వం వాదిస్తూ వచ్చింది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు సోమేశ్‌కుమార్ తరఫున సుదీర్ఘ ≫2






### తాత్కాలిక సిఎస్‌గా రామకృష్ణారావు?

#### శాంతి కుమారి,అరవింద్,రజత్ పేర్లు కూడా పరిశీలన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి10:** తెలంగాణ కేడర్ నుంచి రిలీవ్ చేస్తూ సోమేశ్‌కుమార్‌పై హైకోర్టు తీర్పు,డివోపీటీ ఉత్తర్వులు వెలువడిన నేపథ్యంలో ఆయన స్థానంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఎవరు నియమితులు ≫2



## తెలంగాణ కొత్త బడ్జెట్ రూ.2.75 లక్షల కోట్లు!

### 2023-24 వార్షిక అంచనాలపై కసరత్తు

### జిఎస్‌డిపి వృద్ధిరేటు 10 శాతం అంచనా

### కేంద్ర ఆదాయంలో రూ.56 వేల కోట్ల కోత

### సంక్షేమ, వ్యవసాయ, ఆరోగ్య, విద్యకు పెద్ద పీట

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** వచ్చే 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను ఇచుమించు 2.75 లక్షల కోట్ల రూపాయలతో రాష్ట్ర అంచనా బడ్జెట్‌కు కసరత్తు జరుగుతోంది. డిసెంబరు నెలలో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో సాంకేతికంగా ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను సమర్పించనప్పటికీ ఇది కొనసాగుతున్న అన్ని పథకాలను కొనసాగించే స్వభావంతో ఉండటంతో ఇది పూర్తి బడ్జెట్ అవుతుందని ఆర్థిక శాఖ అధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత 2022-23 వార్షిక బడ్జెట్ కంటే 2023-24 వార్షిక బడ్జెట్ 19 వేల కోట్ల రూపాయలు అధికంగా ఉండే అవకాశాలు ఉన్నట్లు ఆర్థిక శాఖ అధికారవర్గాల ద్వారా వెల్లడవుతోంది. అలాగే ప్రాథమిక అంచనాల ప్రకారం తెలంగాణ స్థూల రాష్ట్ర దేశీయోత్పత్త (జీఎస్‌డీపీ)లో స్థిరమైన ధరల వద్ద 10 శాతం కంటే ఎక్కువ వృద్ధి రేటును అధికమించే అవకాశాలు స్పష్టంగా కన్పిస్తున్నాయని లెక్క కడుతున్నారు. ప్రస్తుత వార్షిక బడ్జెట్‌లో 1.89 లక్షల కోట్ల రూపాయల మేర ఆదాయం, వ్యయం కాగా, 29,728.44 కోట్ల రూపాయల మూలధన వ్యయంతో సహా మొత్తం 2.56 లక్షల కోట్ల రూపాయలను ప్రతిపాదించింది. అయితే 2022-23 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు, గ్రాంట్లు, పరిహారంతో సహా తెలంగాణ ఖజానాకు దాదాపు 56 వేల కోట్ల రూపాయల మేర ఆదాయంలో కోత పడింది. అయినప్పటకీ రాష్ట్ర సర్కార్ గత ఏడాదితో పోలిస్తే డిసెంబరు వరకూ మొత్తం రాబడుల్లో సుమారు 19 శాతం గణనీయమైన వృద్ధిని నమోదు చేసింది. 2021-22 ఆర్థిక సంవత్సరం డిసెంబరు మెదటి వారం వరకూ 1,05,167 కోట్ల రూపాయల నుండి 2022-23 ఆర్థిక సంవత్సరం అదే నెలకు రాష్ట్ర రెవెన్యూ రాబడులు 1,25,157 కోట్ల రూపాయలుగా ≫2

## ప్రజల్లోనే ఉంటా.. ప్రజల్లోనే చస్తా



### ప్రజలే నా సెక్యూరిటీ.. ఉన్న ఇద్దరు గన్‌మెన్‌లను కూడా వెనక్కి తీసుకోవచ్చు: పొంగులేటి

**పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త, జనవరి 10:** అవకాశం, అవసరం ఉన్న ప్రతి చోట తనను వాడుకుని వదిలేశారని, అధికార మదంతో బీఆర్ఎస్ పార్టీ నేతలు తనను, తన అనుచరులను పెడుతున్న ఇబ్బందులకు ప్రజా క్షేత్రంలో శిక్ష తప్పదని ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికార బీఆర్ఎస్‌కు హెచ్చరిక చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాతోపాటు తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ వేడిని రగిల్చిన పొంగులేటి కొత్త ప్రయాణానికి పినపాక నియోజకవర్గం వేదికగా మారింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 10 నియోజకవర్గాల్లో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించి కార్యకర్తలు, తన అనుచరుల అభీష్టం మేరకు భవిష్యత్తు ప్రణాళిక నిర్ణయించుకునేందుకు తొలి సమావేశాన్ని పినపాక నియోజకవర్గంలోని మణుగూరు కేంద్రంలో నిర్వహించారు. మంగళవారం స్థానిక సమ్మక్క సారక్క గుడి వద్ద నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న 1000 మంది ముఖ్య అనుచరగణంతో శ్రీనివాసరెడ్డి బృందం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించింది. ఈ సందర్భంగా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార బీఆర్ఎస్ పార్టీపై, పార్టీ అదినాయకుల తీరుపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ నాయకత్వంలో మంత్రి కేటీఆర్ హామీ మేరకు గులాబి కండువా కప్పుకున్న తనకు ఆది నుంచి అవమానాలే ఎదురయ్యాయన్నారు. సందర్భం వచ్చినప్పుడు ప్రతి అంశాన్ని కూలంకుశంగా అనుచరులతో పంచుకోవడానికి మరో వేదిక ఎంచుకుంటానన్న పొంగులేటి ఇప్పటి వరకు జరిగిన ఇబ్బందులు దిగమింగుకుని ప్రయాణం చేస్తున్నామన్నారు. 2023నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా జనవరి1న తమకు జరిగిన అవమానాలను మీడియా ముందు వ్యక్తపరిచినందుకు గింజుకుంటున్న అధినాయకత్వం ≫2

## ఇది ట్రైలరే.. ఇక సినిమా




### సెస్‌లో గెలవని వారు తెలంగాణలో జెండా ఎగరేస్తారట!

### సంజయ్ చేసిందేమిటో చెప్పాలి

### కరీంనగర్ పార్లమెంటుపై గులాబీ జెండా ఎగరాలి: మున్సిపల్ మంత్రి కెటిఆర్

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాత వార్త:** సెస్‌లోనే గెలువలేరు.. రేపు తెలంగాణ మొత్తంలో జెండా పాతురటా.. మొన్న మీరు చూసింది ట్రైలర్ మాత్రమే.. అసలుసినిమా ముందుంది..అంటూ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యనించారు. సెస్ ఎన్నికల్లో మంచి విజయాన్ని కట్టబెట్టినందుకు ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాని, సెస్ బలోపేతానికి పక్కా ప్రణాళికలు రూపొందిస్తే ఎన్ని కోట్లయినా ఇస్తానని మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు అన్నారు. సెస్ ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పద్మనాయక పంక్షన్ హాల్‌లో కృతజ్ఞత సభ నిర్వహించారు. ఈసభలో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ డిసెంబర్ 24న సెస్ ఎన్నికలు ఉండగా కొంతమంది ఫోన్‌లు చేసి బిజెపి నాయకులు ఎన్నికల్లో అడ్డగోలుగా పైసలు పంచుతున్నారని గుజరాతోళ్ల దోచుకున్న సంపద బండి సంజయ్ ఐదు కోట్ల రూపాయలు తెచ్చిండంట అంటూ చెప్పారని తెలిపారు. మంచి చేసిన వారిని మాత్రమే రైతులు, వినియోగదారులు గెలిపిస్తారని ఖచ్చితంగా మా నాయకులకు చెప్పడం జరిగిందన్నారు. ఎన్నికల్లో డబ్బులు పంచుతూ వాళ్లే లొల్లి చేస్తారని ఆరోపించారు. తెలంగాణ జిల్లాలకు రాజన్న సిరిసిల్ల జిల్లా స్ఫూర్తినిచ్చిందని వచ్చే శాసనసభ ఎన్నికల్లో వందలు, వేల కోట్లు ఖర్చు చేసినా మంచి పనిమంతుడు, సమర్థుడు, తెలంగాణ సాదకుడు కెసిఆర్‌ని తిరిగి హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా చేయాల్సిన బాధ్యత ≫2



### కొలిక్కి రాని ఫాంహౌస్ కేసు విచారణ

#### కొనసాగుతున్న వాదోపవాదాలు

#### జటిలమవుతున్న కేసు!

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన ఫాం హౌస్ కుట్ర కేసుకు సంబంధించి హైకోర్టులో మంగళవారం కూడా వాదనలు కొనసాగాయి. మంగళవారం నాటి విచారణలో ప్రభుత్వ తరపు న్యాయవాదిగా వున్న దుధ్యంత్ దవే తన వాదనలు వినిపిస్తూ ఫాం హౌస్ కేసును సిబిఐకి ఇస్తూ సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పు ఏకపక్షంగా వుందని తెలిపారు. సిబిఐ కేంద్రంలో అధికారంలో వున్న బిజెపి చెప్పుచేతల్లో వుందని, ఈ సంస్థ సొంతంగా ఎలాంటి నిర్ణయం తీసుకునే అవకాశాలు లేవని ఆయన అన్నారు. సిట్ విచారణలో తేలని నిజాలు సిబిఐ విచారణలో వెలుగు చూస్తాయా...? అని ఆయన ప్రశ్నించారు. ఫాం హౌస్ కుట్ర కేసులో బిజెపి పాత్ర వుందని కేసు ≫7

# ఇంటర్ బోర్డు చెలగాటం..

### గుర్తింపు లేని కాలేజీల విద్యార్థులు ఇతర కాలేజీల్లో చేరాలంటూ ఆదేశం

### అడ్మిషన్ల సమయంలో చెప్పని బోర్డు

### జూన్‌లో చెప్పాల్సింది.. జనవరిలో చెబితే ఎలా అంటున్న పేరెంట్స్

### ఆందోళనలో 5వేల మంది విద్యార్థులు

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఇంటర్ బోర్డు విద్యార్థుల జీవితాలో చెలగాటమాడుతోందని విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు. ఇంటర్ వార్షిక పరీక్ష ఫీజు చెల్లింపు ముగిసిన తరువాత ప్రైవేటు కాలేజీలకు గుర్తింపు లేదని ప్రకటించడంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలోని ప్రైవేటు జూనియర్ కాలేజీలకు గుర్తింపు ఉన్నవి ఏవీ లేనివి ఏవి అనేది జూన్‌లో అడ్మిషన్లు జరిగే సమయంలో ప్రకటించకుండా.. వార్షిక పరీక్షఫీజు ముగిసిన తరువాత ప్రకటించడంపై విద్యార్థుల తల్లిదండ్రులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. జనవరిలో గుర్తింపులేదని ప్రకటించడంతో సుమారు 5వేల మంది విద్యార్థులు తాము చదువుతున్న కాలేజీల నుంచి కాకుండా ఇతర ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల నుంచి పరీక్షలకు హాజరు కావల్సి వస్తోందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏడాది రాష్ట్రంలోని ప్రైవేటు జూనియర్ కాలేజీలతోపాటు ప్రభుత్వ, ప్రభుత్వ అధీనంలో కొనసాగుతున్న గురుకుల, రెసిడెన్షియల్, మోడల్ స్కూల్స్‌కి కూడా తెలంగాణ స్టేట్ ఇంటర్మీడియట్ బోర్డు అనుబంధ గుర్తింపును ఇస్తుంది. ఇలా అనుబంధ గుర్తింపు ఉన్న కాలేజీల్లోనే చేరాలని ఇంటర్ బోర్డు ప్రకటిస్తుంది. కానీ జూన్‌లో అడ్మిషన్లు జరిగే సమయంలో అనుబంధ గుర్తింపు ఉన్న కాలేజీల వివరాలను మాత్రం ప్రకటించడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ పిల్లలను జూన్ నెలలోనే వివిధ ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో చేర్పించామని.. అడ్మిషన్ల సమయంలో ఇంటర్ బోర్డు గుర్తింపు ఉందని కాలేజీల యాజమాన్యాలు చెప్పాయని.. అయితే ఇప్పటికి ఆయా కాలేజీలకు గుర్తింపు ఉందా? లేదా? అనేది స్పష్టం చేసుకోవడానికి ఇంటర్ బోర్డు వెబ్‌సైట్‌లో ఏ ఒక్క కాలేజీ వివరాలను కూడా బోర్డు అధికారులు చేర్చలేదని తల్లిదండ్రులు చెబుతున్నారు. ఏ కాలేజీ వివరాలను బోర్డు అధికారికంగా ప్రకటించలేదు కాబట్టి తమ పిల్లలను చేర్చిన కాలేజీలకు గుర్తింపు ఉందని భావించి ఆయా కాలేజీల్లో చేర్పించామని తల్లిదండ్రులు చెబుతున్నారు. తీరా పరీక్ష ఫీజు గడువు ముగిసిన తరువాత సుమారు 25 కాలేజీలకు ఇంటర్ బోర్డు గుర్తింపు లేదని.. ఆయా కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులను ఇతర కాలేజీల నుంచి పరీక్షఫీజు చెల్లించి పరీక్షలకు హాజరయ్యేలా చూడాలని బోర్డుఅధికారులు ఆదేశాలు ఇచ్చారని.. తాము వేలాది రూపాయలు ప్రైవేటు కాలేజీల్లో ఫీజులుగా చెల్లించామని.. ఇప్పుడు ఆయా కాలేజీల నుంచి కాకుండా ఇతర కాలేజీల నుంచి తమ పిల్లలను పరీక్షలకు పంపించాలని పేర్కొనడం ఏమిటనీ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ≫2



మునిగడపలో మంగళవారం ఘటనాస్థలం నుంచి మృతదేహాలను బయటకు తీస్తున్న దృశ్యం

## దైవ దర్శనానికి వెళ్లివస్తూ.. అనంతలోకాలకు

### అదుపుతప్పి కాలువలో పడిన కారు

### ఇద్దరు పిల్లలు సహా ఒకే కుటుంబంలోని ఆరుగురు మృతి

### ఘటనా స్థలాన్ని పరిశీలించిన గజ్వేల్ ఎసిపి రమేష్

**జగదేవ్‌పూర్, జనవరి 10 (ప్రభాతవార్త):** దేవున్ని దర్శించుకొనివస్తుండగా జగదేవ్‌పూర్ సమీపంలో మంగళవారం జరిగిన ప్రమాదంలో ఆరుగురు మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలిలా ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం బిబినగర్‌కు చెం దిన బొల్లు సమ్మయ్య(38), స్రవంతి(36), భవ్య(14), లోకేష్(15)తో పాటు మల్యాలకు చెందిన స్రవంతి తల్లిదండ్రులు రాజమణి(56), వెంకటేష్(60)లతో కలిసి ఎపి29 బిడి4538 నెంబర్‌గల అల్టో ≫2

### 'శ్రీవాణి' టిక్కెట్ల కోటా తగ్గింపు!

#### తిరుపతిలో ఆఫ్‌లైన్ కౌంటర్ మూసివేత

**తిరుమల,జనవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు.. కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని మరింత దగ్గరగా వీక్షించే అవకాశం ఉన్న శ్రీవాణి బ్రేకదర్శనం (ప్రోటోకాల్ తరహాలో)టిక్కెట్ల కోటాను తిరుమల తిరుపతి దేవస్థానం తగ్గించింది. ఇదివరకు రోజుకు 2వేల వరకు జారీచేస్తూ వచ్చిన శ్రీవాణి దర్శనం టిక్కెట్లను ఏకంగా సగానికి కోత విధించారు. ఈ కొత్త విధానాలు బుధవారం ఉదయం నుంచి అమలులోకి తీసుకు వచ్చింది. ఏడుకొండల వెంకన్న దర్శనానికి దేశం నలుమూలల నుంచి తరలివస్తున్న సామాన్యభక్తుల సంఖ్య అనూహ్యంగా రెట్టింపవుతుండటంతో గోవిందుని దర్శనాలు మరింతగా సామాన్యభక్తులకు త్వరగా కల్పించేలా టిటిడి ≫7

## తమిళనాడు గవర్నర్‌పై డిఎంకె యుద్ధం

### గెటౌట్ రవి పేరుతో సంచలన పోస్టర్లు

5లో



మంగళవారం సిరిసిల్లలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కెటిఆర్

# ఇది ట్రైలరే.. ఇక సినిమా

అందరికి పైసలు ఉన్నాయి.. సెస్‌ను కాపాడుకుంటూ బలోపేతం చేసుకొని అవసరమయితే జిల్లాలోని 13 మండలాలు, రెండు మున్సిపాలిటీలకు ఒక ప్రత్యేక ప్రణాళిక రూపొందించి మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని దీని కోసం ఎన్ని కోట్లయినా కేటాయిస్తానని మంత్రి తెలిపారు. జిల్లాలో కొత్త రిజర్వాయర్లు వచ్చాయని, పరిశ్రమలు, వ్యవసాయ రంగం విస్తరణ, టెక్స్‌టైల్, అపెరల్ పరిశ్రమలు పెరుగుతున్నందున సెస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులు పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా ఆలోచించాలన్నారు. కరీంనగర్ ఎంపి బండి సంజయ్ నాలుగు సంవత్సరాలుగా ఒక్కపని చేయలేదని విమర్శించారు. సెస్ ఎన్నికల స్ఫూర్తితో ఈ సారి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంపై గులాబీ జెండా ఎగురవేయాలని కెటిఆర్ పిలుపునిచ్చారు. సెస్ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలపై భూత్‌ల వారిగా పరిశీలించుకున్నట్లు తెలిపారు. జిల్లాలోని 13 మండలాలు, రెండు మున్సిపాలిటీలు, 255 గ్రామ పంచాయితీలకు సంబంధించి అందరి పనితీరు తన దగ్గర ఉందని తెలిపారు. ఎక్కడైన లోటు పాట్లు ఉంటే సమీక్షిస్తూ బలోపేతం చేసుకుంటూ ముందుకు వెళదామని తెలిపారు. అభివృద్ధిలో మన జిల్లా దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని మంత్రి తెలిపారు. బిజెపి నాయకులు దమ్ముంటే వాతావరణ మార్చుకొంటే మంచి పనులు చేసి తెలంగాణ ప్రజల మనసు గెలుచుకోవాలని సవాల్ చేశారు. బండి సంజయ్ మోడీని దేవుడని జోకుతున్నాడని ఎవరికి దేవుడు...గుజరాత్‌కు దేవుడు...నీకు దేవుడా అంటూ ప్రశ్నించారు. సిలిండర్, పెట్రోల్, డిజిల్ ధరలు పెంచినందుకు దేవుడా అని కెటిఆర్ ప్రశ్నించారు. తెలంగాణకు ఒక్క విద్యా సంస్థ ఇవ్వలేదని, ఢిల్లీలో రైతుల చావుకు కారణమైన మోదీ ఎలా దేవుడని ఆరోపించారు. మోదీ కంటే ముందు 14 మంది ప్రధానమంత్రులుగా పని చేశారని ఎవరు కూడ చేనేతపై పన్ను వేయలేదన్నారు. కర్నాటక, మహారాష్ట్రల మధ్య కొన్ని గ్రామాల కోసం గొడవలు జరుగుతున్నాయని రెండు రాష్ట్రాల్లో బిజెపి అధికారంలో ఉన్నప్పటికీ సమస్య అలాగే ఉందని రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని మోడి ఆపాడంటు ఇక్కడి బిజెపి నాయకులు అంటున్నారని ఎద్దెవా చేశారు. తెలంగాణ నుంచి కేంద్ర ప్రభుత్వానికి పన్నుల రూపంలో 3 లక్షల 68 వేల కోట్లు చెల్లించామని తిరిగి మనకు లక్షా 68 వేల కోట్లు మాత్రమే ఇచ్చారని తెలిపారు. మిగతా రెండు లక్షల కోట్ల తెలంగాణ ప్రజల డబ్బు ఎక్కడకు పోయిందంటూ కెటిఆర్ బిజెపి నాయకులపై విరుచుకపడ్డారు.

తెలంగాణ ప్రజల రక్తం చెమటను బిజెపి పాలిత రాష్ట్రాలను సాదుతున్నాయంటూ ధ్వజమెత్తారు. తాను చెప్పిన లెక్కలు తప్పయితే తన మంత్రి పదవికి రాజీనామ చేస్తానని మంత్రి కెటిఆర్ స్పష్టం చేశారు. రుజువు చేసే దమ్ము కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బిజెపి అధ్యక్షులు బండి సంజయ్‌కు ఉందా అని ప్రశ్నించారు. ఎంపిగా బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఒక్క పని చేయలేదని ఆరోపించారు. ఈ సారి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంపై గులాబీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛ సర్వేక్షన్ పేరిట కేంద్ర ప్రభుత్వం దేశంలో అత్యుత్తమ 20 గ్రామ పంచాయితీల్లో 19 తెలంగాణలోనే ఉండడం గర్వకారణమన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని అంటున్నారని మోడి కంటే ముందు ఉన్న ప్రధానమంత్రులు 2014 వరకు 56 లక్షల కోట్ల అప్పు చేస్తే ఎనిమిదన్నర సంవత్సరాలలో మోడి 100 లక్షల కోట్ల అప్పులు చేశారని ఎవరు దేశాన్ని అప్పుల పాలు చేశారో ఆలోచించాలన్నారు. రాష్ట్రంలో చేసిన అప్పులతో 24 గంటల విద్యుత్, కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం, ఇంటింటికి తాగునీరు సరఫరా కోసం పెట్టుబడి పెట్టామన్నారు. కెసిఆర్ చేసిన అప్పులతో ప్రజల ముందుంచామని వంద లక్షల కోట్లు మోడి ఎవరికి పంచారో, గుజరాతోళ్లకు దోచిపెట్టారో బిజెపి నాయకులు తెలుపాలని డిమాండ్ చేశారు. 12 లక్షల కోట్ల రూపాయలను మోడి కార్పోరేట్ మిత్రులకు మాఫీ చేశారని మంత్రి ఆరోపించారు. వచ్చే శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా స్ఫూర్తిగా జైత్రయాత్ర ప్రారంభించాలని కెటిఆర్ అన్నారు. ఈ సభలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, శాసనమండలి సభ్యులు ఎల్ రమణ, ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్ ,టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, తెలంగాణ పవర్‌లూం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, మున్సిపల్ చైర్మన్‌లు జిందం కళా చక్రపాణి, రామతీర్థపు మాదవి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, జిల్లా రైతుబంధు సమితి అద్యక్షులు గడ్డం నర్సయ్య, సెస్ చైర్మన్ చిక్కాల రామరావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ గాజుల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# తాత్కాలిక సిఎస్‌గా రామకృష్ణారావు?

అవుతారనేది ఉత్కంఠంగా మారింది. సిఎస్ విషయంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఏం చేస్తారన్నది ఆసక్తి రేపుతోంది. డీవోపీటీ ఆదేశాలకు అనుగుణంగా సోమేశ్‌కుమార్‌ను విధుల నుంచి రిలీవ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు కొత్త సిఎస్‌ను నియమించాల్సి ఉంటుంది. ఈ విషయంలో సిఎం కెసిఆర్ ఏ నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది. రాష్ట్ర కేడర్‌లో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి హోదాలో పలువురు ఉన్నారు. వసుధా మిశ్రా,రాణి కుమిదిని, శాంతికుమారి, శశాంక్ గోయల్,సునీల్ శర్మ, రజత్‌కుమార్,రామకృష్ణారావు, అర్వింద్ కుమార్ ఉన్నారు. వీరిలో వసుధా మిశ్రా,శశాంక్ గోయల్,అశోక్‌కుమార్ కేంద్ర సర్వీసుల్లో ఉన్నారు. రాణికుమిదిని కార్మిక శాఖ, శాంతికుమారి అటవీ శాఖ బాధ్యతల్లో ఉన్నారు. సునీల్ శర్మ ఇంధన శాఖ, రజత్‌కుమార్ నీటిపారుదల శాఖ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. రామకృష్ణారావు ఆర్థిక శాఖ,అర్వింద్‌కుమార్ మున్సిపల్ శాఖ బాధ్యతల్లో ఉన్నారు. రాణి కుమిదిని పదవీకాలం జూన్ నెలతో ముగియనుంది. శాంతికుమారి 2025 ఏప్రిల్ వరకు ఉంటారు. సునీల్ శర్మ 2024 మే వరకు, రజత్‌కుమార్ ఈ ఏడాది నవంబర్ వరకు పదవిలో ఉంటారు. రామకృష్ణారావు 2025 ఆగస్టు వరకు,అర్వింద్‌కుమార్ 2026 ఫిబ్రవరి వరకు పదవిలో ఉంటారు. సీనియారిటీ జాబితాలో ముందు వరుసలో ఉన్న రామకృష్ణారావును తాత్కాలిక సిఎస్‌గా నియమించే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. తెలంగాణ కేడర్‌కు కేటాయించబడిన రామకృష్ణారావు పరిపాలన వ్యవహారాల్లో కూడా అనుభవం ఉందంటున్నారు. కేంద్ర ప్రభుత్వం సోమేశ్‌కుమార్‌ను తెలంగాణ నుంచి రిలీవ్ చేసిన నేపథ్యంలో కెసిఆర్ తక్షణం రామకృష్ణారావుకు చార్జ్ ఇవ్వాలనే నిర్ణయానికి వచ్చారని తెలుస్తోంది. ఈ మేరకు రామకృష్ణారావు సచివాలయంలోనే అందుబాటులో ఉండాలని సిఎం కార్యాలయం ఆదేశించినట్లు సమాచారం. సిఎస్‌గా తెలుగువారికి అవకాశం ఇవ్వాలన్న వాదన బలపడుతున్న నేపథ్యంలో రామకృష్ణారావు ఎంపిక జరగనుందని తెలుస్తోంది. అందరిలో రామకృష్ణారావు ఒక్కరే తెలంగాణ స్థానిక కలిగిన అధికారి. 1991 ఐఎఎస్ బ్యాచ్, బీహార్‌కు చెందిన తెలంగాణ కేడర్ ఐఎఎస్ అధికారి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్(1991) పేరు కూడా ప్రచారంలో ఉంది. అరవింద్‌కుమార్ పేరును మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సిఫారసు చేస్తే ఆయనకే సిఎస్ బాధ్యతలు అప్పగించే అవకాశం లేకపోలేదంటున్నారు. నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్(1991 బ్యాచ్) పేరు కూడా పరిశీలించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఇన్‌చార్జ్ డీజీపీగా ఉన్న అంజనీకుమార్ కూడా బీహార్‌కు చెందిన వ్యక్తి. తెలంగాణలో కీలక పోస్టుల్లో బీహార్‌కు చెందిన వాళ్లే ఉన్నారంటూ సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

1987 బ్యాచ్‌కు చెందిన వసుధా మిశ్రా పేరును కూడా పరిశీలించే అవకాశం లేకపోలేదని ప్రచారం. సిఎస్ పోస్టు ఇస్తే కేంద్రం నుంచి రిలీవ్ కానున్నారు. ప్రస్తుతం కేంద్ర సర్వీసులో(యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సెక్రటరీ) ఉన్నారు. రాణి కుమిదిని(ప్రత్యేక ప్రధాన కార్యదర్శి) 1988 బ్యాచ్‌కు చెందిన వారే. అదర్ సిన్హా(ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, పశుసంవర్ధక శాఖ) 1988 బ్యాచ్‌కు చెందిన వారే. రామకృష్ణారావు కుదరని పక్షంలో 1989 బ్యాచ్‌కు చెందిన ఎ.శాంతికుమారి పేరుపై మొగ్గు చూపే అవకాశం ఉందని తెలుస్తోంది. ఆమె గతంలో సిఎంఓలో విధులు నిర్వహించారు. కేంద్ర సర్వీసులో 1990 బ్యాచ్‌కు చెందిన శశాంక్ గోయల్ ఉన్నారు. 1990 బ్యాచ్‌కు చెందిన సునీల్ శర్మ(ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఇంధన శాఖ) ఉన్నారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఎవరివైపు మొగ్గు చూపుతున్నది ఉత్కంఠగా మారింది. ఈ ఏడాది రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని సిఎం కెసిఆర్ కొత్త సిఎస్‌ను నియమించనున్నారు. కొత్త సిఎస్ నియామకంతో పాటు సోమేశ్ ప్రస్తుతం చూస్తున్న రెవెన్యూ,వాణిజ్య పన్నులు,ఎక్సైజ్,సిసిఎల్ఏ,గనులశాఖ,ధరణి తదితర బాధ్యతలను కూడా ఇతర అధికారులకు అప్పగించాల్సి ఉంటుంది.

## సిఎస్ సోమేశ్ ఏపికి..

వాదనలు విన్న ధర్మాసనం కొన్ని నెలల క్రితం తీర్పు రిజర్వ్ చేసింది. తాజాగా, సిఎస్ సోమేశ్‌కుమార్ తరఫున సుదీర్ఘ వాదనలు విన్న ధర్మాసనం కొన్ని నెలల క్రితం తీర్పు రిజర్వ్ చేసింది. తాజాగా, సిఎస్ సోమేశ్‌కుమార్ క్యాడర్ కేటాయింపు వివాదంపై ఎట్టకేలకు కీలక తీర్పును హైకోర్టు వెలువరించింది. ఈ వ్యవహారంలో గతంలో కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్ ఇచ్చిన ఉత్తర్వులను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. తెలంగాణలో సిఎస్ సోమేశ్‌కుమార్ కొనసాగింపును రద్దు చేసింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సోమేశ్‌కుమార్ 2019 డిసెంబర్ 31న బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రంలో మూడేళ్ల పదవీకాలం పూర్తి చేసుకున్న తొలి సిఎస్‌గా సోమేశ్‌కుమార్ నిలిచారు. దేశంలో సుదీర్ఘంగా కొనసాగుతున్న సిఎస్‌లలో సోమేశ్‌కుమార్ ఒకరిగా ఉన్నారు. రెవెన్యూ, అబ్కారీ,వాణిజ్య పన్నులు, స్టాంపులు- రిజిస్ట్రే షన్లు,భూ పరిపాలన కమిష నర్ వంటి కీలక పోస్టులనూ ఆయనే నిర్వహిస్తున్నారు. భూ రికార్డుల కంప్యూ టీకరణకు ఉద్దేశించిన ధరణి వెబ్‌సైట్ రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు. 2023 డిసెంబర్ 31 వరకు సోమేశ్‌కుమార్ పదవీకాలం ఉండగా, తాజాగా హైకోర్టు తీర్పుతో తదుపరి కార్యాచరణపై ఆసక్తి నెలకొంది. తెలంగాణలో సోమేశ్‌కుమార్ కొనసాగింపును రద్దు చేస్తూ హైకోర్టు తీర్పును ఇచ్చిన నేపథ్యంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుతో భేటీ అయ్యారు.

ప్రగతి భవన్‌లో సిఎం కెసిఆర్‌ను కలిసిన సోమేశ్‌కుమార్ తాజా పరిణామాలపై చర్చించారు. ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం నుంచి తెలంగాణలో వివిధ హోదాల్లో కొనసాగిన సోమేశ్ సిఎస్‌గా మూడేళ్లపాటు పదవీకాలం పూర్తి చేసుకున్నారు. తెలంగాణలో సోమేశ్ కొనసాగింపును రద్దు చేస్తూ హైకోర్టు తీర్పును ఇవ్వడంతో దీనిపై ఆయన అప్పీల్‌కు వెళ్లాలని భావించారు. తీర్పు అమలును, అప్పీల్‌కు వెళ్లేందుకు మూడు వారాల గడువు ఇవ్వాలని సోమేశ్‌కుమార్ న్యాయవాది హైకోర్టు ధర్మాసనాన్ని కోరారు. సోమేశ్ న్యాయవాది అభ్యర్థనను హైకోర్టు చీఫ్ జస్టిస్ తోసిపుచ్చారు. సర్వీస్ ఆర్డర్ కాపీ రాగానే ఏపీ కేడర్‌కు వెళ్లాలని సోమేశ్‌కుమార్‌కు సూచించారు. ఇంతలో సాయంత్రం డిఓపిటీ కూడా హైకోర్టు తీర్పును ప్రస్తావిస్తూ సోమేశ్‌ను తెలంగాణ నుంచి రిలీవ్ చేస్తూ ఏపికి వెళ్లి 12వ తేదీలోగా రిపోర్ట్ వ్యాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది. దీంతో సోమేశ్ స్థానంలో మరొకరిని సిఎం కెసిఆర్ నియమించే అవకాశం ఉందని అంటున్నారు. కాగా, సోమేశ్‌కుమార్ ఏపీకి వెళ్లేందుకు సుముఖంగా లేరని సమాచారం. ఈ మేరకు ఆయన స్వచ్ఛంద పదవీ విరమణ(వీఆర్ఎస్) తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. తెలంగాణ హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టుకు వెళ్లే అవకాశాలను కూడా తోసిపుచ్చలేమని ఆయన సన్నిహితులు అంటున్నారు. ఇదిలా ఉండగా, కెసిఆర్‌తో సాన్నిహిత్యం దృష్ట్యా... వీఆర్ఎస్ అనంతరం సోమేశ్ ప్రభుత్వ సలహాదారుగా నియమితులయ్యే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది.





మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన జాయింట్ ఇండో-యుకె అకడమిక్ వర్క్‌షాప్‌లో పాల్గొన్న కేంద్రమంత్రి జితేంద్రసింగ్

## దైవ దర్శనానికి వెళ్లి వస్తూ.. అనంతలోకాలకు

కారులో వేములవాడ రాజన్న దర్శనానికి వెళ్ళి దర్శనం చేసుకొని తిరిగి స్వగ్రామానికి వస్తుండగా మునిగడప గ్రామ ముదుపుల ఎల్లమ్మ దేవాలయం వద్ద కారు అదుపుతప్పి కల్వర్టుకు తగలడంతో కొండపోచమ్మసాగర్ నుండి మునిగడప చెరువుకు నీరు వచ్చే కాలువలో పడింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న సమ్మయ్య, స్రవంతి, భవ్యశ్రీ, లోకేష్, రాజమణిలు అక్కడికక్కడే మృతిచెందగా వెంకటేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన విషయం తెలుసుకున్న జగదేవ్‌పూర్ ఎస్ఐ కృష్ణమూర్తి సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టి మృతులను బయటకు తీసి పరిస్థితి విషమంగా ఉన్న వెంకటేష్‌ను గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనా స్థలానికి గజ్వేల్ ఎసిపి రమేష్ చేరుకొని ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జగదేవ్‌పూర్ ఎస్ఐ కృష్ణమూర్తి తెలిపారు. అదుపుతప్పిన కారు కాలువలో పడి ఐదుగురు మృతిచెందిన విషయం మునిగడప గ్రామంలో దావానంలా వ్యాపించడంతో గ్రామ ప్రజలు సంఘటనా స్థలానికి తరలివచ్చారు. జరిగిన ప్రమాదాన్ని చూసి అయ్యో పాపం ఒకే కుటుంబంలో ఐదుగురు చనిపోయారే అని పలువురు కంటతడిపెట్టారు. సంఘటనను చూసిన ప్రతి ఒక్కరిని కలచివేసింది.

## ప్రజల్లోనే ఉంటా.. ప్రజల్లోనే చస్తా

ఇన్నాళ్లపాటు తాము పడుతున్న ఇబ్బందులకు ఏదైనా భరోసా ఇచ్చారా అని ప్రశ్నించారు. మాటలు చెప్పి కాలయాపన చేసి కార్యకర్తలను, నాయకులను మోసం చేసేది లేదని, ప్రత్యామ్నాయం తప్పదని తన మనస్సులోని మాటను బయట పెట్టారు. రాబోయే ఎన్నికల్లో తనను నమ్ముకుని ప్రజా క్షేత్రంలో ప్రజాప్రతినిధులుగా ప్రజలకు సేవలు అందించాలనుకున్న ప్రతి ఒక్కరు పోటీలో ఉంటారని ఆయన స్పష్టం చేశారు. పార్టీని అడ్డం పెట్టుకుని కోట్ల రూపాయలు కూడబెట్టుకుంటున్నారని తన మీద వస్తున్న అపవాదుకు మరో వేదికపై ఖచ్చితమైన ఖర్చులతో కూడిన వివరాలు అందజేస్తానన్నారు. టీఆర్ఎస్‌లోకి రాకముందే తనకు కాంట్రాక్టు పనులు ఉన్నాయని, టీఆర్ఎస్‌లో చేరిన తరువాత తాను చేపట్టిన ప్రతి కాంట్రాక్టు పనికి ముట్టజెప్పిన లెక్కలు వివరంగా అందిస్తానన్నారు. ప్రజా సమస్యలు పట్టించుకోవడంలో విఫలమైన ప్రభుత్వం తన సొంత ఖర్చులతో వేల కిలోమీటర్లు ప్రయాణం చేసి నిత్యం ప్రజల్లో ఉంటూ తాను ఉన్నానన్న భరోసా ఇస్తున్న ప్రతి సారి ఆ సేవలు కూడా భూతుతో జతకడుతున్న నేతలను ఈ వేదిక నుంచి ఏమని సంభోదించాలో అర్థం కావడం లేదన్నారు. సంక్రాంతికి వచ్చిపోయే గంగిరెద్దులా తాను చుట్టపు చూపుగా రావడం లేదన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ వారి కష్టాలు తీర్చడం కోసమే రాజకీయాన్ని ఎంచుకున్నానన్నారు. కష్టాలు పెట్టడం అధికారంలో ఉన్నవారి నైజం అని ఇన్నాళ్లపాటు కేసీఆర్‌తో తనకు ఉన్న అనుబందాన్ని తండ్రీ కొడుకుల బంధంగా భావించానని, ఇక బంధాలు, బందుత్వాలు లేవన్నారు. ఉద్దేశపూర్వంగా తనకు అడగకుండానే కల్పించిన సెక్యూరిటీని తొలగించిన ప్రభుత్వం తాను ఒంటరి వాడినని భావిస్తే పిచ్చితనం అవుతుందన్నారు. తనను ఒంటర్ని చేసి గద్దల్లా పొడవాలనుకుంటే మౌనంగా భరించడం జరగదన్నారు. గొంతు విప్పకుండా తాను ఉండలేనని పదవుల కోసం పాకులాడే మనస్థత్వం తనది కాదని పేర్కొన్న పొంగులేటి బీఆర్ఎస్‌పై ఇక తిరుగుబాటు తప్పదన్న రీతిన తన ప్రసంగాన్ని ముగించారు. పినపాక నియోజకవర్గం వేదికగా జరిగిన ఈ ఆత్మీయ సమ్మేళనంలో ప్రభుత్వ విప్ రేగా కాంతారావుపై ప్రత్యేక ఆరోపణలు తన నోటిగుండా రాకుండానే మిగిలిన నేతలతో తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తించారు.

## వారం - వర్జ్యం

**11-1-2023 బుధవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, పుష్య మాసం, కృష్ణ పక్షం, కార్తి ఉత్తరాషాఢ

చవితి ఉ.11-19; మఖ ఉ.09-31

వర్జ్యం సా.06-09 ల 07-52

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** విద్యార్థులకు శుభ యోగం. శుభ కార్యాలకు హాజరవుతారు. గృహ ప్రాప్తి.

**వృషభం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. తీర్థ యాత్రలు చేస్తారు.

**మిథునం:** వ్యవసాయదారులకు బాగుంటుంది. వృత్తి కళాకారులకు లాభం.

**కర్కాటకం:** కళాకారులకు బాగుంటుంది. క్రయ-విక్రయాలు సామాన్యం.

**సింహం:** సాహస నిర్ణయాలు అమలు. నూతన వ్యక్తులతో పరిచయం.

**కన్య:** ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది. ఉద్యోగులకు అదనపు ఖర్చులు.

**తుల:** శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**వృశ్చికం:** నూతన వ్యక్తులతో పరిచయం. ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి.

**వృశ్చికం:** విదేశీ వస్తువులపై మక్కువ ఏర్పడుతుంది.దేవాలయాలు సందర్శిస్తారు.

**మకరం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. చిరు వ్యాపారులకు సామాన్యం.

**కుంభం:** ఆలోచనలు ఫలిస్తాయి. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**మీనం:** శత్రువులు మిత్రులవుతారు. విందు-వినోదాల్లో పాల్గొంటారు. వాహన యోగం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## చెలగాటం..

ఇదేదో జూన్‌లోనే ఆయా కాలేజీలకు అనుమతులు లేవు.. ఆయా కాలేజీల్లో అడ్మిషన్ల తీసుకోవద్దని పేర్కొంటే తాము అటువంటి కాలేజీల్లో తమ పిల్లలను చేర్చే వాళ్లం కాదని తల్లిందద్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరీక్ష ఫీజు చెల్లింపు ముగిసిన తరువాత ఇటువంటి నిర్ణయాన్ని ఇంటర్ బోర్డు ప్రకటించడంతో తాము ఆందోళన చెందడమే కాకుండా.. తమ పిల్లలు కూడా ఒత్తిడికి గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుర్తింపులేని 25 ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో సుమారు 5వేల మందికిపైగా విద్యార్థులుంటారని వారిలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంకు చెందిన సైన్స్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ పరిస్థితి ఏమిటని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ప్రాక్టికల్స్ విషయంలో విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురవుతారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గుర్తింపు ఇవ్వడం విషయంలో ఇన్ని నెలలు ఎందుకు ఎదురు చూడాల్సి వచ్చిందని తలిదండ్రులు ఇంటర్ బోర్డుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం వచ్చే ఏడాది 2023-24 విద్యా సంవత్సరంలోనైనా ఇటువంటి పరిస్థితి రాకుండా ఇంటర్‌బోర్డు తగినచర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## 2.75 లక్షల కోట్లు!

ఉన్నాయి. అందువల్ల కేంద్రం నుండి అనుకున్నంత మేర ఆదాయంలో కోత, ఆర్థిక సవాళ్లు ఎదురైనప్పటికీ కొనసాగుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగించేందుకు ఆర్థిక శాఖ అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు తెలియవచ్చింది. ఇందులో భాగంగా 2023-24 వార్షిక బడ్జెట్‌లో ప్రాధాన్యతా రంగాలలో వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, సంక్షేమానికే అగ్ర స్థానం కల్పించనున్నారు. దళిత బంధు, ఆసరా పెన్షన్లు, మౌలిక సదుపాయల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని అందుకు అనుగుణంగా కొత్త బడ్జెట్‌లో కేటాయింపులు జరపనుంది. మరోపక్క 2023-24 వార్షిక బడ్జెట్‌కు సంబంధించి ప్రభుత్వ శాఖల నుండి ప్రతిపాదనలు సేకరించే ప్రక్రియను ఆర్థిక శాఖ ముమ్మరం చేసింది. ఇందుకు పబ్లిక్ వర్క్స్ పనులు చేసే అన్ని శాఖలు గత డిసెంబరు వరకూ చేయాల్సిన చెల్లింపు మొత్తాల వివరాలను సమర్పించాలని తాజాగా నోట్ పంపించింది. ఈ వివరాల్లో ఖచ్చితత్వం ఉండాలని స్పష్టం చేసింది. ఇంజనీరింగ్ పనులకు చెందిన అన్ని ఒప్పందాల వివరాలు అందించాలని సూచించింది. ప్రస్తుతం అమల్లో ఉన్న పన్నులు, ధరల ఆధారంగా వచ్చే 2023-24 ఆర్థిక సంవత్సరం ఆదాయాన్ని అంచనా వేయాలని సంబంధిత శాఖల అధికారులకు ఆర్థిక శాఖ సూచించింది. అదేవిధంగా అమలు చేసేకార్యక్రమాలు, పథకాలు,నిర్వహణ వ్యయాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతిపాదనలు ఇవ్వాలని, అదే సమయంలో ఊహాజనితంగా ఉండరాదని ఆర్థికశాఖ అన్నిశాఖలకు స్పష్టంచేసింది.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:10/01/23

DAY - SINGAM SERIES Dr No:169
1st Prize Rs.100000/- 454565
2nd Prize Rs.7000/- 31338
3rd Prize Rs.3500/-
06500 12754 23286 25415 30702
35450 55079 60598 84159 95393
4th Prize Rs.200/-
2013 2462 3213 5520 6089 6138 8137
8717 9070 9378
5th Prize Rs.100/-
0981 1839 1887 4118 4893 5035 7742
9361 9406 9531
6th Prize Rs.50/-
0197 1509 3002 4583 6066 7492 9035
0202 1567 3390 4780 6072 7740 9186
0323 1900 3463 4828 6314 7822 9311
0379 1938 3737 4835 6326 7965 9338
0400 2138 3774 4868 6398 7973 9348
0617 2347 3811 4955 6454 8157 9436
0650 2368 3857 5220 6518 8194 9479
0709 2479 3883 5276 6573 8213 9748
0790 2483 4195 5281 6675 8351 9788
0824 2593 4208 5282 6761 8513 9852
0889 2594 4383 5283 6931 8697
0931 2690 4403 5291 6995 8854
1141 2777 4529 5472 7175 8951
1195 2822 4533 5703 7213 8964
1222 2896 4572 5883 7468 9011

DAY - KUIL SERIES Dr No:169
1st Prize Rs.100000/- 765389
2nd Prize Rs.7000/- 00869
3rd Prize Rs.3500/-
00346 06647 10781 10974 28264
40837 72827 83355 86247 98196
4th Prize Rs.200/-
3540 3990 3997 4082 4829 5365 5660
5899 8377 9947
5th Prize Rs.100/-
2272 2327 2971 4119 4687 6097 6358
6995 9142 9350
6th Prize Rs.50/-
0064 1411 3463 4664 6466 7776 8958
0154 1831 3705 4683 6551 7788 8975
0235 1904 3796 4721 6592 7809 9024
0236 2019 3837 4833 6734 7824 9114
0339 2204 3854 4932 6765 7939 9290
0363 2228 3867 4952 6813 8108 9548
0523 2336 3869 5011 6819 8224 9549
0541 2611 3886 5371 6888 8270 9670
0639 2682 3984 5406 6924 8349 9911
0662 2686 4100 5424 7303 8356 9944
0665 2711 4112 5597 7449 8624
0914 2755 4179 5844 7461 8696
1140 2886 4303 6030 7648 8751
1254 3035 4534 6116 7677 8795
1397 3063 4593 6328 7723 8933

ROSA DEER SUPER TUESDAY
DrawDate on:10/01/23

DAY - ROSA SERIES Dr No:169
1st Prize Rs.100000/- 348715
2nd Prize Rs.7000/- 47623
3rd Prize Rs.3500/-
05497 08179 20424 36401 62136
74326 75589 75929 85003 97252
4th Prize Rs.200/-
0311 0370 0572 1836 1862 3484 5000
6048 9055 9556
5th Prize Rs.100/-
1654 2347 2860 4938 5358 6700 8438
8651 9785 9804
6th Prize Rs.50/-
0099 1147 2716 4697 6491 7726 8661
0288 1353 2952 4816 6502 7883 8707
0290 1357 3168 4982 6838 7892 8742
0329 1392 3234 5145 6921 7904 8782
0369 1408 3273 5484 6941 8039 8834
0471 1495 3281 5615 6996 8059 8862
0665 1596 3288 5679 6997 8129 8996
0736 1883 3609 5792 7035 8143 9018
0787 1899 3704 5895 7180 8233 9223
0877 1937 3813 6117 7281 8410 9559
0932 1959 3853 6133 7334 8448
0968 2127 4495 6227 7473 8480
1087 2172 4506 6248 7503 8510
1091 2416 4579 6309 7601 8572
1113 2610 4608 6440 7617 8582

DAY - DEER SERIES Dr No:169
1st Prize Rs.100000/- 338974
2nd Prize Rs.7000/- 94057
3rd Prize Rs.3500/-
05483 11089 13800 16955 25441
26703 33974 74041 91265 96205
4th Prize Rs.200/-
1282 2515 3330 4442 5372 6161 7907
8310 9415 9708
5th Prize Rs.100/-
0407 1954 4356 5369 5871 7132 7550
7567 8032 8529
6th Prize Rs.50/-
0008 1147 2885 4561 6141 7554 8853
0134 1227 2988 4911 6227 7726 8902
0238 1279 3277 5123 6262 7802 8992
0297 1634 3361 5310 6426 7880 9055
0394 1648 3382 5328 6615 7960 9070
0466 1705 3440 5520 6679 8192 9154
0495 1711 3454 5538 6695 8285 9163
0613 1865 3582 5547 6718 8309 9165
0747 1935 3616 5658 6846 8371 9750
0825 2494 3822 5705 6929 8431 9841
0860 2576 3947 5819 6931 8464
0948 2694 4198 5873 6963 8559
0983 2799 4274 6047 6984 8595
1060 2813 4443 6081 7210 8720
1146 2832 4536 6138 7299 8817

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:10/01/23

DAY - THANGAM SERIES Dr No:169
1st Prize Rs.100000/- 537436
2nd Prize Rs.7000/- 27344
3rd Prize Rs.3500/-
02414 09448 25061 28816 31009
43252 45845 72145 87119 95090
4th Prize Rs.200/-
1930 2164 2583 2923 3489 4126 6203
6395 6517 7301
5th Prize Rs.100/-
2942 3002 3871 4130 4511 4513 5303
6477 7761 9988
6th Prize Rs.50/-
0075 1352 2343 4780 6062 7562 9034
0364 1357 2366 4878 6192 7576 9049
0415 1533 2436 4927 6480 7582 9266
0443 1632 2717 5018 6509 7625 9295
0652 1792 2896 5072 6678 7725 9337
0691 1793 3038 5099 6735 7975 9410
0800 1798 3043 5240 6768 8018 9546
0945 1923 3115 5332 6838 8131 9748
1097 1973 3349 5402 6959 8224 9840
1160 1996 3384 5449 6985 8610 9896
1205 2084 3545 5502 7016 8690
1216 2090 4051 5507 7289 8759
1236 2101 4185 5753 7348 8799
1262 2116 4342 5782 7446 8895
1350 2152 4709 5922 7460 8964

DAY - VAIRAM SERIES Dr No:28
1st Prize Rs.50000/- 176428
2nd Prize Rs.7000/- 56700
3rd Prize Rs.3500/-
03621 33765 56904 64286 65110
69892 75897 91376 93138 98097
4th Prize Rs.200/-
1446 1688 2441 2883 3338 5644 6262
7057 8578 9526
5th Prize Rs.100/-
1304 1316 1477 2194 5156 5932 7110
8175 8301 8551
6th Prize Rs.50/-
0042 2047 3512 5538 6369 8036 9350
0046 2095 3516 5626 6506 8046 9527
0236 2121 3525 5635 6521 8195 9585
0390 2184 3730 5726 6696 8226 9668
0403 2478 3802 5799 6852 8350 9688
0671 2733 4069 5813 7230 8419 9780
0732 2850 4115 5879 7310 8479 9798
0774 3022 4178 5936 7348 8621 9852
0929 3126 4517 5973 7356 8860 9981
1009 3258 4693 6055 7479 8877 9998
1053 3325 4723 6155 7682 9004
1665 3328 4902 6168 7736 9086
1937 3359 5032 6211 7826 9197
2010 3380 5158 6319 7952 9332
2024 3430 5189 6356 8010 9334

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:10/01/23

DAY - NALLANERAM SERIES Dr No:169
1st Prize Rs.50000/- 447828
2nd Prize Rs.7000/- 57311
3rd Prize Rs.3500/-
16246 20445 27811 30272 33096
47412 49557 56333 69695 82538
4th Prize Rs.200/-
0273 2068 2405 2472 4692 5070 7356
8351 8664 9733
5th Prize Rs.100/-
0543 1488 2804 3087 3364 3731 3906
4078 8443 9842
6th Prize Rs.50/-
0060 1360 3254 4679 5430 7370 8557
0103 1364 3501 4874 5535 7539 8636
0312 1593 3551 4881 5574 7563 8639
0432 1669 3600 4926 5587 7633 8890
0484 1834 3692 4973 5944 7724 9093
0522 1892 3803 5033 6210 7769 9170
0798 2111 3847 5095 6539 7798 9373
0865 2270 3852 5133 6570 7951 9477
0881 2287 4009 5155 6637 8061 9621
0984 2438 4085 5206 6645 8252 9911
1010 2447 4188 5337 6967 8263
1045 2495 4407 5341 6989 8266
1166 2545 4619 5343 7010 8364
1177 2919 4628 5372 7027 8374
1297 3038 4651 5419 7099 8383

DAY - MANI SERIES Dr No:28
1st Prize Rs.50000/- 682159
2nd Prize Rs.7000/- 61585
3rd Prize Rs.3500/-
11331 34231 50186 51019 52872
58802 62925 84655 89526 89625
4th Prize Rs.200/-
1468 1600 2156 2212 4022 4682 6256
7000 9186 9693
5th Prize Rs.100/-
2530 2584 2802 3123 4509 5507 5930
6703 7835 9132
6th Prize Rs.50/-
0092 2297 3719 5456 6510 7659 8936
0111 2316 3854 5575 6549 7672 8985
0347 2346 3894 5647 6572 7776 9148
0632 2349 4090 5858 6649 7890 9577
0714 2365 4279 6053 6798 7918 9645
0773 2477 4505 6066 6824 8005 9727
0853 2663 4565 6138 6827 8024 9868
0854 3020 4840 6165 6846 8058 9879
0887 3066 4982 6203 6944 8079 9888
1109 3159 5047 6205 6964 8127 9946
1333 3169 5091 6377 7130 8287
1838 3178 5168 6426 7368 8368
1845 3331 5275 6469 7413 8570
1881 3399 5411 6479 7553 8680
2096 3453 5419 6499 7627 8681

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:10/01/23

DAY - KUMARAN SERIES Dr No:169
1st Prize Rs.50000/- 428343
2nd Prize Rs.7000/- 34912
3rd Prize Rs.3500/-
04715 05175 05872 11041 17149
45604 62136 81925 89721 99243
4th Prize Rs.200/-
1659 2013 5102 5299 5435 6625 7214
7713 7747 7951
5th Prize Rs.100/-
0308 0547 2464 3043 4000 5224 5697
5848 6461 7657
6th Prize Rs.50/-
0021 1547 2526 4895 6335 7654 9361
0038 1651 2533 4985 6388 7744 9390
0102 1761 2767 5107 6471 7923 9421
0385 1810 3045 5391 6622 8057 9507
0418 1823 3689 5518 6680 8070 9630
0442 1852 3746 5529 6701 8298 9679
0830 1938 3866 5670 6765 8322 9856
0856 2038 3898 5741 6831 8412 9906
0960 2120 4146 5757 6876 8561 9907
1118 2148 4309 5901 6892 8719 9931
1381 2239 4694 5912 6977 8773
1387 2267 4701 6100 7070 8829
1399 2292 4743 6132 7178 8953
1421 2437 4803 6323 7248 9028
1481 2520 4843 6331 7320 9220

DAY - VISHNU SERIES Dr No:169
1st Prize Rs.50000/- 934454
2nd Prize Rs.7000/- 62758
3rd Prize Rs.3500/-
06195 31835 38067 51579 60660
61803 63072 82542 88785 99048
4th Prize Rs.200/-
2140 5264 6143 6579 6840 7961 8422
8595 8742 9522
5th Prize Rs.100/-
1065 2394 3788 4018 5377 7075 7299
8060 8371 9012
6th Prize Rs.50/-
0064 1901 2976 4767 6370 7648 9145
0069 1943 3180 4868 6485 7687 9211
0147 1953 3363 4905 6732 7700 9374
0189 2009 3564 5099 6757 7744 9482
0482 2220 3660 5192 6819 7840 9580
0518 2354 3830 5231 6979 8043 9606
0631 2411 4061 5252 6980 8055 9710
0714 2489 4091 5390 7014 8202 9816
0768 2574 4409 5611 7058 8352 9832
0826 2617 4467 5624 7211 8525 9957
1071 2690 4483 5635 7309 8558
1311 2716 4554 5888 7339 8864
1332 2876 4577 6002 7360 8922
1691 2903 4663 6070 7521 8994
1832 2940 4701 6108 7545 9064

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:10/01/23

SWARNALAXMI SERIES Dr No:169
1st Prize Rs.50000/- 258201
2nd Prize Rs.7000/- 71435
3rd Prize Rs.3500/-
14572 25483 36302 47236 58839
69438 71713 82473 82900 93725
4th Prize Rs.200/-
1292 2343 2672 5650 6164 6503 7188
7781 8857 9552
5th Prize Rs.100/-
0114 0700 1975 2764 2895 4785 5619
6434 7003 9034
6th Prize Rs.50/-
0101 1749 2593 4196 5748 7643 9097
0293 1858 2603 4248 5873 7737 9424
0722 1972 2724 4291 5969 7743 9501
1063 2082 3014 4514 6051 7958 9524
1097 2126 3149 4667 6200 8108 9730
1110 2187 3197 4796 6294 8168 9845
1261 2290 3341 4874 6370 8281 9877
1301 2302 3407 5046 6382 8324 9933
1327 2333 3560 5104 6386 8326 9940
1353 2353 3621 5227 6412 8441 9972
1355 2384 3642 5299 6552 8775
1422 2483 3800 5526 7105 8829
1458 2487 3837 5586 7194 8865
1595 2539 4063 5589 7338 8880
1608 2551 4161 5633 7490 9006

DAY - LION SERIES Dr No:28
1st Prize Rs.50000/- 357962
2nd Prize Rs.7000/- 79260
3rd Prize Rs.3500/-
13732 24754 35140 46405 46993
57654 68644 79818 81729 92727
4th Prize Rs.200/-
0324 1032 4708 4965 5297 6992 7600
8538 9700 9752
5th Prize Rs.100/-
1955 2750 4211 4593 5074 6054 6435
7049 8204 9944
6th Prize Rs.50/-
0041 1321 2393 4761 6229 7633 9062
0095 1344 2454 4765 6372 7664 9088
0115 1406 3025 4978 6387 7791 9171
0346 1442 3152 5025 6395 7902 9216
0399 1550 3408 5083 6457 7966 9452
0434 1628 3590 5127 6528 7970 9582
0565 1669 3684 5154 6830 7988 9655
0601 1682 3823 5316 7109 8005 9748
0606 1870 3996 5539 7208 8106 9833
0757 1895 4041 5735 7319 8123 9838
0798 1980 4265 5834 7347 8537
1149 2057 4484 5886 7471 8578
1158 2158 4533 5970 7506 8710
1173 2285 4580 5973 7510 8852
1189 2392 4597 6078 7610 9055



గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తున్న సత్యనారాయణరెడ్డి, బాదేపల్లి సిద్ధార్థ, అశోక్‌రావు తదితరులు

# నేరగాళ్లతో చేతులు కలిపితే అంతే సంగతులు

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** నేరం చేసిన వారితో పాటు వారికి సహకరించిన వారు కూడా నేరానికి పాల్పడినట్లే అనేది అందరికి తెలిసిందే. అయితే ఇం తకాలం నేరాలు చేసిన వారినే అరెస్టు చేస్తూ వారికి సహకరించిన వారిని అనేక సందర్భాల్లో బాధితులుగానో...తెలియకుండా తప్పులు చేసిన వారుగానో చెబుతూ ఆ నేర మందిని పోలీసులు క్షమించిన ఉదంతాలున్నాయి. కానీ ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. నేరం చేసిన వారితో పాటు వారికి సహకరించిన వారు, దీనివల్ల ల బ్ధిపొందిన వారు కూడా ఊచలు లెక్కపెట్టాల్సి న రోజులు వచ్చాయి. ఈ క్రమంలోనే నిన్నమొన్నటి వరకు డ్రగ్స్ కేసుల్లో కేవలం స్మగ్లర్లనే అరెస్టు చేస్తూ వారి నుంచి మా దకద్రవ్యాలు కొనేవారిని బాధితులుగా చూసేవారు. ఇప్పుడు డ్రగ్స్ స్మగ్లర్లతో పాటు వీటిని కొంటున్న వారిని కూడా నేరాలుగా చూస్తూ అరెస్టులు చేయడం, జైళ్లకు పంపడం ఎక్కువయ్యింది. ఇదే సమయంలో నకిలీ సర్టిఫికెట్లను కొనే విద్యార్థులను కూడా పోలీసులు వదలడం లేదు. వ్యవస్థీకృత నేరాల నివారణలో ఈ తరహా కఠిన చర్యలు అవసరమని పోలీసు ఉన్నతాధికారులు చెబుతున్నారు. దొంగలనాలకు పాల్పడిన నేరగాళ్ల వద్ద చోరీ సొత్తును కొన్న వారిని రిసీవర్లుగా చూపుతూ దొంగలతోపాటు వారిని కూడా జైళ్లకు పంపుతు న్నట్టు గా రాబోయే రోజుల్లో డ్రగ్స్ వాడకందారులు, నకిలీ సర్టిఫికెట్లు కొన్న వారు కచ్చితంగా జైలుపాలు కావాల్సిందే.

రాష్ట్రంలో నేరాల నివారణకు పోలీసులు కొత్త తరహా చర్యలకు శ్రీకారం చుట్టారు. గతంలో దీనిపై ఆలోచన వచ్చినా అనేక కారణాల వల్ల ఆచరణలో అమలు కాలే దు. ఇంతకు ఈ కొత్త చర్యలు ఏమిటంటే ఇక ముందు నేరాలకు పాల్పడిన వారితో పాటు వారికి సహకరించిన వారు, లబ్ది పొందిన వారు ఎంతటి వారైనా సరే ఊ చలు లెక్కపెట్టాల్సిందే. ఈ విధానాన్ని మొదట మాదకద్రవ్యాల కేసుల విషయంలో అమలు చేయడం మొదలు పెట్టిన పోలీసులు మంచి ఫలితాలను సాధించారు. గత ఏడాది నైజీరియాకు చెందిన అంతరాష్ట్ర డ్రగ్స్ స్మగ్లర్ టోనీని అరెస్టు చేసిన పోలీసులు ఆతడిచ్చిన సమాచారం ఆధారంగా ఆతడి నుంచి మాదక ద్రవ్యాలను ఖరీదు చే సిన తొమ్మిది మందిని కటకటాల్లో నెట్టారు. ఇందులో ఆరుగురు బడా బాబులు కావడం, వీరంతా వేల కోట్ల రూపాయల ప్రభుత్వ, ప్రైవేటు సెక్టార్ల కాంట్రాక్టులు ని ర్వహిస్తుండడం విశేషం. రాష్ట్రంలో ఇంతకు ముందు ఇలాంటి ఉదంతాలు లేవు. అంతకు ముందు టాలీ వుడ్ డ్రగ్స్ కేసులో సినీ ప్రముఖుల పేర్లు వెలుగు చూసినా వారిని సర్కారు బాధితులుగా చూపించింది. టోనీ ఉదంతం తరువాత గోవాకు చెందిన బడా స్మగ్లర్ ఎడ్విన్ అతని అనుచరులు పలువురు పట్టుబడ్డారు. వీరిని విచారించి న తరువాత వారి అనుచరులు

**డ్రగ్స్ వాడకందారులు మొదలుకొని నకిలీ సర్టిఫికెట్లు కొనుగోలు చేసిన విద్యార్థుల వరకు జైలుపాలు**

ఇంకొందరు అరెస్టయ్యారు. ఇప్పుడు వీరి నుంచి మాదకద్రవ్యాలను ఖరీదు చేసిన వారి జాబితాను పోలీసులు తయారు చేస్తూ వారిని క టకటాల వెనక్కు పంపడానికి రెడీ అవుతున్నారు. అంతకు ముందు పలు సందర్భాల్లో గంజాయి అమ్ముతున్న స్మగ్లర్లతో పాటు వారి వద్ద గంజాయిని కొని వాడుతు న్న అనేక మందిని కూడా పోలీసులు అరెస్టుచేసి జైలుకు పంపారు. డ్రగ్స్ కేసులో కఠినంగా వుండాలని సర్కారు ఆదేశించిన దరిమిలా పోలీసులు ఒకవైపు స్మగ్లర్ల భరతం పడుతూనే మరోవైపు వాటిని కొనేవారిపైనా కొరడా ఝుళిపిస్తున్నారు. ఈ విషయం ఇలావుంటే నగరంలో గత ఏడాది వెలుగు చూసిన నకిలీ సర్టిఫికెట్ల కుంభకోణంలో తొలిసారిగా ఏడుగురు విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు. నగరంలోని రెండు ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీలు తమకు పరిచయం వున్న యావరేజ్, బిలో యావరేజ్ విద్యార్థుల నుంచి లక్షలాది రూపాయలు తీసుకుని వారికి ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో వున్న యూనివర్సిటీలకు చెందిన అసలైన సర్టిఫికెట్లుగా చెబుతూ నకిలీవి ఇవ్వడం సంచలనం రేపింది. వాస్తవానికి ఈ యూనివర్సిటీలు ఆయా రాష్ట్రాల్లో కాస్తో...కూస్తో...పేరున్నవేనని పోలీసుల విచారణలో తేలింది. అయితే వాటిలో పనిచేస్తున్న కొ ందరు అధ్యాపకులు, నిర్వాహకులు అడ్డదారుల తొక్కి హైదరాబాద్‌లోని ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీలతో చేతులు కలిపి అంతంత మాత్రం చదువుకునే విద్యార్థులకు బిటెక్, ఎంబిఎ, బికాం, బిఎస్సీ తదితర డిగ్రీలు 80 శాతం మార్కులతో పాస్ అయినట్లు సర్టిఫికెట్లు ఇచ్చేశారు. వాస్తవానికి నకిలీ సర్టిఫికెట్లు ఖరీదు చేసిన హైదరాబాద్ వి ద్యార్థులంతా ఏనాడు ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లోని యూనివర్సిటీల గడప తొక్కలేదు. అక్కడ కనీసం దూరవిద్య కోర్సులోనూ చేరలేదు. అయినా రెగ్యులర్ విద్యార్థు లుగా సర్టిఫికెట్లు పొందారు. ఇంతకు ముందు నకిలీ సర్టిఫికెట్లు తయారుచేసిన అనేక భోగస్ సంస్థల గుట్టురట్టవడం, వేల సంఖ్యలో విద్యార్థులు నకిలీ సర్టిఫికెట్లు పొం దడం జరిగినా ఒక్క విద్యార్థి కూడా అరెస్టవలేదు. నకిలీ సర్టిఫికెట్లు తయారు చేసిన సంస్థల నిర్వాహకులను మాత్రమే పోలీసులు అరెస్టు చేశారు. అయితే తొలిసారిగా నకిలీ సర్టిఫికెట్లు ఖరీదు చేసిన విద్యార్థులను అరెస్టు చేసిన పోలీసులు వీరితో పాటు వారికి నకిలీ సర్టిఫికెట్లను ఇచ్చిన నిర్వాహకులను కూడా అరెస్టు చేశారు. దీని తరు వాత ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డిగ్రీ, పిజి చదివినట్లు చెప్పుకుని కొందరు విద్యార్థులు విదేశాల్లో ఉన్నత ఉద్యోగాలు చేస్తుండగా వారంతా నకిలీ సర్టిఫికెట్లు పొ ందినట్లు విద్యార్థి సంఘాలు ఆరోపించడంతో దీనిపైనా పోలీసులు విచారణ చేబట్టారు. విద్యార్థి సంఘాల ఆరోపణలో నిజం వుందని కొన్ని సమ్మదగ్గ ఆధారాలు లభించినట్లు తెలిసింది. త్వరలో ఈ గోల్‌మాల్ రాకెట్‌లో విదేశాల్లో నకిలీ సర్టిఫికెట్లతో ఉన్నత ఉద్యోగాలు చేస్తున్న కొందరు అరెస్టయ్యే వీలుంది. ఈ స్కాంలో విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు అరెస్టు కానున్నారని సమాచారం.

## పంచాయతీరాజ్ ట్రెజరీల నిధుల మళ్లింపుపై విచారణ చేయాలి

### గవర్నర్ తమిళిసైకి పంచాయతీరాజ్ ఛాంబర్ నాయకుల ఫిర్యాదు

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** 15వ ఆర్థిక సంఘం నిధులను పంచాయతీ ట్రెజరీల నుంచి రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు బదలీ చేయడంపై విచారణ జరపాలని తెలం గాణ పంజాయతీరాజ్ ఛాంబర్ ప్రతినిధులు గవర్నర్ తమిళిసైని కోరారు. ఈ మేరకు మంగళవారం ఛాంబర్ అధ్యక్షుడు చింపుల సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలోని ప్రతినిధులు రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మీడి యాతో మాట్లాడుతూ గ్రామ పంచాయతీల స్వపరిపాలన, అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం తమ ఫైనాన్స్ కమిషన్ ద్వారా గ్రామాలకు నిధులను నేరుగా విడుదల చేస్తుందని, గత తొమ్మిది నెలలుగా కేంద్ర ఫైనాన్స్ కమిషన్ నిధులు విడుదల చేయ కుండా డిసెంబర్ 24న గ్రామ పంచాయతీలకు 3500 కోట్ల నిధులను విడుదల చేసిం దన్నారు. అంటే ఒక్కో గ్రామ పంచాయతీకి 25లక్షలను నేరుగాగ్రామ పంచాయతీ ఖాతాల్లోకి బదిలీ చేయగా ఆనిధులను రాష్ట్ర ప్రభుత్వం సర్పంచులకు గానీ, గ్రామ పంచా యతీలకు గానీ తెలపకుండా నేషనల్ హాలీడే అయిన డిసెంబరన 25న అక్రమంగా దొడ్డి దారిన తమ ఖజానాలోకి బదిలీ చేసుకుందని కావున దీనిపై విచారణ చేయడంతోపాటు కేంద్ర పంచాయతీరాజ్ మంత్రికి తెలియజేయాలని గరవ్నర్‌ను కోరిట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బాదేపల్లి సిద్దార్థ, ఉపాధ్యక్షులు పుస్కూరు అశోక్ రావు, కార్యదర్శి మండిపల్ వెంకట్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## కొడంగల్‌లో దళితులపై దాడులు..

### బాధ్యులపై చర్యలు తీసుకోవాలి : అంబేద్కర్ పార్టీ

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని కొడంగల్‌లో దళితులపై దాడులకు పాల్పడిన వారిపై చట్టరిత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ పార్టీ, రౌండ్‌టేబుల్ సమావేశం మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధికారప్రతినిధి, మాజీ ఎంపి మల్లు రవి, దళిత సంఘం నేత జె.బి.రాజు, దళిత బహుజన ఫ్రంట్ అధి నేత నల్ల సూర్యప్రకాశ్, లోక్‌సత్తా పార్టీ నేత మన్నారం నాగరాజు, యు.సుధాకర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. అంబేద్కర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ బహుదూర్, అంబేద్కర్ పూలే జ్ఞాన జాతర అధ్యక్షుడు సుధాకర్, ఆది జాంబవ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు గజ్జెల రాజయ్య, అంబేద్కర్ సంఘం కొడంగల్ తాలుక అధ్యక్షుడు యు.రమేశ్‌బాబు, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక అధ్యక్షుడు యరకపల్లి శ్రీనివాస్, కె.దస్తప్ప, స్వేరో ఇంటర్నేషనల్ జోన్ బోడ వెంకటేశ్, ఎంఆర్‌పిఎస్ తాలుక అధ్యక్షుడు బ్యాగరి రాములు, అంబేద్కర్ పూలే జాతర సలహాదారు వి.లక్ష్మయ్య, అంబేద్కర్ సంఘం సలహాదారు శేగరి శ్రీనివాస్, కోస్గి పట్టణం స్వేరో ఎం.వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు. దళితులపై దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని, యువత సమస్యలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## భర్త కాపురానికి తీసుకెళ్లడం లేదని వివాహిత ఆత్మహత్యాయత్నం

**ఉమ్మడి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త :** భర్త కాపురానికి తీసుకెళ్లడం లేదని మనస్థాపం చెందిన ఓ వివాహిత జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానం ఆవరణలో ఆత్మహత్యాయత్నానికి పాల్ప డింది. ఎస్సై ఆంజనేయులు కథనం ప్రకారం కన్నాల గ్రామానికి చెందిన వొడ్నాల మౌనికకి బెల్లంపల్లి పట్టణంలోని శాంతిఖని బస్తీకి చెందిన వొడ్నాల నరేష్‌తో 2014లో వివాహమైంది. 2015లో ఆమె తండ్రి చనిపోవడంతో వారసత్వంగా నరేష్‌కు సింగరేణి సంస్థలో ఉద్యోగం వచ్చింది. వారిద్దరి మధ్య వచ్చిన గొడవల కారణంగా 5 సంవత్స రాల నుంచి దూరంగా ఉంటున్నారు. 2018లో ఆమె నరేష్‌పై కోర్టులో ప్రైవేటు కేసు వేసింది. కోర్టుకు సైతం ఆమె భర్త గైర్హాజరవు తుండేవాడు. దీంతో ఆమె మనస్థాపానికి గురై ఇంటి దగ్గరే గడ్డిమందు తీసుకుని వచ్చి మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానం ఆవరణలోకి వచ్చాక తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. అక్కడ ఉన్న కోర్టు సిబ్బంది గమనించి వెంటనే ఆమెను దగ్గరలో ఉన్న బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయంపై కేసు నమోదు చేసుకుని ఆరా తీస్తున్నట్లు రెండో పట్టణ ఎస్సై ఆంజనేయులు తెలిపారు. బాధితురాలు ఇచ్చిన వివరాల ప్రకారం మాకు 2014లో పెళ్లి అయిందని, పెళ్లి అయిన నెల రోజుల తర్వాతనే హైదరాబాద్ వెళ్లిపోయాడని,నన్ను కొన్ని రోజులు ఆగి తీసుకువెళ్తానని అన్నాడని, అలా 6 నెలలు గడిచినా ఇంకా రాలేదని వాపో యింది. నేను అప్పట వరకు మామ వాళ్ల ఇంటిలోనే ఉన్నానని, ఆ తర్వాత వచ్చి 3 లక్షలు ఇస్తేనే తీసుకెళ్తానంటే ఇచ్చాం. అయినా తీసుకెళ్లలేదని, ఎంత కి వినకపోవడంతో కేసు పెట్టాను. అయనా కాపురానికి తీసుకెళ్లేదు. వేరే ఊర్లో మరో అమ్మాయిని పెళ్లి చేసుకుని ఉంటున్నాడని, నాకు ఎలాగైనా న్యాయం జరిగేలా చూడాలని బాధితురాలు మౌనిక కోరుతున్నది.

## జనగామ ప్రభుత్వాస్పత్రిలో ఒకేరోజు 35 ప్రసవాలు



### వైద్యులకు మంత్రి హరీశ్‌రావు ప్రశంసలు

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సీ- సెక్షన్లను తగ్గించి సాధారణ ప్రసవాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని చెబుతున్న వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు మాటల నేపథ్యంలో జనగాం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ఒకే రోజు 35 సాధారణ ప్రసవాలను చేశారు. సీ- సెక్షన్లను తగ్గించే క్రమంలో ఒకే రోజు 35 సాధారణ ప్రసవాలను చేసిన జనగాం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యబృందాన్ని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ట్విట్టర్ వేదికగా అభినందించారు. ఆరోగ్య తెలంగాణ భాగస్వా ములు అయినందుకు అభినందిస్తున్నట్టు ట్విట్టర్ లో పేర్కొన్నారు.

## సిఎస్ సోమేశ్‌కుమార్ తొలగింపుపై హైకోర్టు తీర్పుతో ఎపి క్యాడర్ ఐపిఎస్‌ల్లో గుబులు

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్‌ను ఎపికి పంపుతూ హైకోర్టు సోమవారం నాడు వెలువరించిన సంచలనా త్మక తీర్పు తెలంగాణలో పనిచేస్తున్న ఎపి క్యాడర్ ఐపిఎస్ అధికారుల్లో ఆందోళన రేకెత్తించసాగింది. ప్రస్తుతం ఎపి క్యాడర్‌కు చెందిన నలుగురు ఐపిఎస్ అధికారులు తె లంగాణ క్యాడర్‌లో వున్నారు. ఇందులో డిజిపి అంజనీ కుమార్, పోలీసు సంక్షేమ విభాగం అదనపు డిజిపి అభిలాష్ బిస్త్, సిఐడిలో అటాచ్‌మెంట్‌లో వున్న అభిషేక్ మొహంతిలు వుండగా కేంద్ర సర్వీసులో సంతోష్ మెహ్రా వున్నారు. 1987 బ్యాచ్‌కు చెందిన సంతోష్ మెహ్రా వచ్చే ఫిబ్రవరి నెల 28వ తేదీన పదవీ విరమణ చేయనుం డడంతో ఆయన విషయంలో వివాదం వుండే అవకాశాలు లేవు. ఆయన తరువాత తెలంగాణ డిజిపిగా గత డిసెంబర్ నెల 31వ తేదీన బాధ్యతలు చేబట్టిన అంజనీ కు మార్ కూడా సోమేష్ కుమార్ తరహాలో క్యాట్‌ను ఆశ్రయించి తెలంగాణ క్యాడర్ పొందారు. ఆయనకు ఇంకా మూడేళ్ల సర్వీసు వుంది. ఉమ్మడి ఎపికి చెందిన 1990 బ్యాచ్ అధికారి అయిన అంజనీ కుమార్ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయినప్పటి నుంచి రాష్ట్రంలోనే పలు విభాగాల్లో పనిచేసి ప్రస్తుతం డిజిపిగా వున్నారు. ఆయన తరు వాత 1994 బ్యాచ్‌కు చెందిన అభిలాష్ బిస్త్ ఇటీవల వరకు టిఎస్ఎస్‌పి అదనపు డిజిగా వుండి తాజా బదిలీలలో పోలీసు సంక్షేమ విభాగంలో నియమితులయ్యారు. ఈమె తరువాత సిఐడిలో అటాచ్‌మెంట్‌లో వున్న అభిషేక్ మొహంతి 2011 బ్యాచ్ ఐపిఎస్ అధికారి. ఉమ్మడి ఎపి హయాంలో ఐపిఎస్ అధికారిగా నియమితులైన ఆ యన విభజన సమయంలో ఎపికి కేటాయించబడ్డారు. అయితే ఆయన క్యాట్‌లో ఏడాది పాట పోరాడి తెలంగాణ క్యాడర్ పొందారు. అయితే క్యాట్ ఆదేశాలను రాష్ట్ర సర్కారు కొన్ని నెలల పాటు అమలు చేయకపోవడంతో అభిషేక్ మొహంతి మళ్లీ క్యాట్‌లో కోర్టు దిక్కార పిటిషన్ వేయగా క్యాట్ దీనిపై మండి పడుతూ సర్కారును మ ందలించింది.

ఈ విషయంలో సర్కారు హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు కూడా అభిషేక్ మొహంతిని తెలంగాణ క్యాడర్‌లో తీసుకోవాలని ఆదేశించింది. దీంతో ఏడాది క్రితం అభిషేక్ మొహంతి రాష్ట్ర సర్వీసులో చేరారు. కాగా అభిషేక్ మొహంతి ఉమ్మడి ఎపి విశ్రాంత డిజిపి అజిత్ కుమార్ మొహంతి (ఎకె మొహంతి) తనయుడు కావ డం గమనార్హం. ప్రస్తుతానికి ఎపికి చెందిన ఈ నలుగురు ఐపిఎస్ అధికారులు తెలంగాణ క్యాడర్‌లో వున్నారు. చీఫ్ సెక్రటరీగా వున్న సోమేష్ కుమార్ ఎపి క్యాడర్‌కు చెందిన అధికారి అవడంతో ఆయన్ను ఉన్న పళంగా రిలీవ్ కావాలని హైకోర్టు సోమవారం ఆదేశాలు ఇవ్వడం రాష్ట్రంలో సంచలనం రేపింది. సుప్రీం కోర్టులో అప్పీలు చేసేందుకు కూడా ఆయనకు హైకోర్టు అవకాశం ఇవ్వలేదు. ఇదే సమయంలో డిఓపిటి సైతం సోమేష్ కుమార్‌ను ఈ నెల 12వ తేదీన ఎపిలో రిపోర్టు చేయాలని ఆదేశి ంచడంతో రాష్ట్రంలో పనిచేస్తున్న ఎపి క్యాడర్‌కు చెందిన బ్యూరోక్రాట్లలో గుబులు రేపసాగింది. ఇందులో నలుగురు ఐపిఎస్ అధికారుల విషయంలో హైకోర్టుకు ఎవరైనా వెళ్లి...సోమేష్ కుమార్‌కు వర్తించిన తీర్పును వీరికి కూడా వర్తింప చేయాలని కోరితే దీనిపై న్యాయస్థానం ఎలా వ్యవహరిస్తుందనే దానిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవ సాగాయి. సోమేష్ కుమార్ విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు రాష్ట్రంలో పనిచేస్తున్న ఎపి క్యాడర్ ఐపిఎస్ అధికారులకు వర్తించే అవకాశాలు లేవని, ఈ విషయంలో హైకోర్టు అనేక అంశాలను పరిగణలోకి తీసుకుంటుందని న్యాయ నిపుణులు అంటున్నారు. తెలంగాణ క్యాడర్‌లో పనిచేస్తున్న ఐపిఎస్ అధికారులు పలు కారణాల చేత క్యాట్‌ను ఆశ్రయించి ఇక్కడ వున్నారని, సోమేష్ కుమార్ విషయంలో వెలువడ్డ తీర్పు వీరికి వర్తించే అవకాశాలు వుండబోవని వారంటున్నారు. ఇక డిజిపి అంజనీ కు మార్ విషయంలో పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌లు ఇప్పటికే పలుమార్లు కేంద్రానికి ఫిర్యాదు చేయడం తెలిసిందే. సోమేష్ కు మార్‌ను ఎపికి పంపినట్లుగానే తెలంగాణలోని ఇతర ఐఎఎస్, ఐపిఎస్ అధికారుల విషయంలో హైకోర్టు ఇదే విధంగా ఆదేశాలు ఇవ్వాలని వారు కోరసాగారు. ఇదే విషయమై వారు రాష్ట్ర సర్కారును డిమాండ్ చేయసాగారు. ఒకవేళ సర్కారు తమ డిమాండ్‌కు అంగీకరించకుంటే తామే హైకోర్టును ఆశ్రయిస్తామని వారంటున్నారు.

## సంక్రాంతి పండుగకు సికింద్రాబాద్-కాకినాడ ప్రత్యేక రైళ్లు

**హైదరాబాద్ (మెట్టుగూడ), జనవరి 10, ప్రభాతవార్త:** సంక్రాంతి రద్దీ దృష్టా దక్షిణ మధ్య రైల్వే ఆయా ప్రాంతాల్లో స్పెషల్ ట్రైన్‌లను నడిపేందుకు ఏర్పాట్లు చేసింది. సికింద్రా బాద్.. కాకినాడా టౌన్, కాకినాడా టౌన్.. తిరుపతి మధ్య ప్రత్యేక రైళ్లను నడిపేందుకు దక్షిణ మధ్యరైల్వే ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే ఆయా మార్గాల్లో ప్రత్యేక రైళ్లను నడుపు తున్న రైల్వే తాజాగా సికింద్రాబాద్.. కాకినాడా టౌన్.. కాకినాడా టౌన్.. తిరుపతి మధ్య ప్రత్యేక రైళ్లను నడుపనున్నట్లు దక్షిణ మధ్యరైల్వే అధికారులు వెల్లడించారు. ఈ ప్రత్యేక రైళ్లు ఈ నెల 12 నుంచి 14 వరకు అందుబాటులోకి రానున్నారు. జనవరి 12 రాత్రి 7 గంటలకు సికింద్రాబాద్‌లో బయలుదేరే ఈ స్పెషల్ ట్రైన్(07571) మరుసటిరోజు ఉదయం 6.45 కాకినాడటౌన్‌కు చేరుకుంటుంది. అదేవిధంగా 13వ తేదీ రాత్రి 9 గంట లకు కాకినాడ టౌన్ నుంచి ప్రత్యేక రైలు బయలుదేరి మరుసటిరోజు ఉయదం 8.20కి తిరుపతికి చేరుకుంటుంది. అదేవిదంగా 14వ తేదీ కూడ ప్రత్యేక రైలు (07574) తిరుపతి నుంచి బయలుదేరుతుందని అధికారులు వెల్లడించారు.

## భారీగా పెరిగిన కోడిగుడ్ల ధర

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కోడి గుడ్ల ధరలు భారీగా పెరిగాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా రిటైల్ మార్కెట్‌లో కోడి గుడ్డు ధర 7 రూపాయలకు చేరింది. అదే రిటైల్ షాపుల్లో 8 రూపాయలకు చేరింది. గుడ్లకు డిమాండ్ పెరగడంతో వాటి రేట్లను పెంచేశారు. దీంతో కొను గోలు దారులు ఆందోళన చెందుతున్నారు. చిల్లర దుకాణాలో మూడు గుడ్లు 24 రూపాయలు చొప్పున విక్రయిస్తున్నారు. దాణా ధరలు పెరగడంతోనే గుడ్లు ధరలు పెరిగినట్లు పలువురు వ్యాపారులు చెబుతున్నారు. సంక్రాంతి తర్వాత డిమాండ్ సాధారణంగా క్షీణిస్తుందని, ఆ సమయంలో గుడ్లు ధరలు తగ్గుతాయని అంటున్నారు. గుడ్లు పెట్టే లేయర్ కోళ్ల ఫారంలో రోజుకు 110 నుండి 120 గ్రాముల వరకూ మొక్కజొన్న, వరి ధాన్యంలోని నూకలు తదితరాలు ఉంటాయి. వీటికి ధరలు పెరగడంతో కిలో ప్రస్తుతం రూ. 25 లకు చేరింది. ఉత్పత్తి వ్యయంతో దాణా ధరలు పెరిగాయని డీలర్లు చెబు తున్నారు. మరోపక్క ఇథనాల్ తయారీలో ప్రధానంగా మొక్కజొన్నలు విని యోగించడంతో కోళ్ల ఫారాలకు అందుబాటులో ఉండటం లేదంటున్నారు.

## మరో వివాదంలో ఎయిరిండియా

### భోజనంలో రాళ్లు వచ్చాయని మహిళ ఫిర్యాదు

**న్యూఢిల్లీ, జనవరి 10:** ప్రముఖ విమానయాన సంస్థ ఎయిరిండియా మరో వివాదంలో ఇరుక్కుంది. విమానంలో తనకు వడ్డించిన భోజనంలో రాయి వచ్చిందంటూ ఓ మహిళా ప్రయాణీకురాలు ఫిర్యాదు చేశారు. అందుకు సంబంధించిన ఫోటోలను ట్విట్టర్‌లో ఆమె షేర్ చేశారు. జనవరి 8న ఈ ఘటన జరిగినట్లు ఆమె పేర్కొన్నారు. ఎయిర్ ఇండియా విమానంలో తనకు ఈ చేదు అనుభవం ఎదురైందని శార్వప్రియ సంగ్వాన్ అనే మహిళ ఈ ట్వీట్ చేశారు. రాళ్లులేని భోజనం అందించేందుకు ఎలాంటి అదనపు వనరులు, డబ్బు అవసరంలేదు. అయినా ఎయిరిండియా విమానంలో తనకు వడ్డించిన భోజనంలో రాయి వచ్చిందని ఆమె తెలిపారు. ఇలాంటి నిర్లక్ష్యం ఏమాత్రం ఆమోదయోగ్యంకాదని ఆమె పేర్కొన్నారు. ఈ ట్వీట్ వైరల్ కావడంతో ఎయి రిండియా అధికారులు స్పందించారు. ఇది ఆందోళనకరమైన విషయమే అని రీట్వీట్ చేశారు. దీన్ని గురించి తమ క్యాటరింగ్ సిబ్బందితో మాట్లాడు తున్న ట్లు తెలిపారు. ఇలాంటి సమస్య తిరిగి తలెత్తకుండా చేయడానికి కొంత సమ యం ఇవ్వాలని కోరారు. సమస్యను తమ దృష్టికి తెచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల న్యూయార్క్ నుంచి ఢిల్లీ వచ్చిన విమానంలో ఓ ప్రయా ణికురాలిపై మరో ప్రయాణీకుడు మూత్ర విసర్జన చేసిన ఘటనతో ఎయిర్ ఇండియాపై విమర్శలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే.

## ప్రైవేటు యూనివర్సిటీల్లో రిజర్వేషన్‌లు కల్పించాలంటూ

# విద్యా మంత్రి కార్యాలయం ముట్టడి



విద్యామంత్రి కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో ప్రసంగిస్తున్న రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

- **లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తాం: రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య హెచ్చరిక**

**హైదరాబాద్ (సైఫాబాద్), జనవరి 10, ప్రభాతవార్త:** ప్రైవేటు యూనివర్సిటీలలో ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులకు రిజర్వేషన్‌లు అమలు చేయాలని, విద్యార్థులకు స్కాలర్‌షిప్ ధరలను పెంచాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది విద్యార్థులు మంగళవారం బషీర్‌బాగ్ లోని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి కార్యాలయాన్ని ముట్టడిం చారు. అమలు చేయని పక్షంలో అన్ని విద్యార్థి, యువజన, కుల సంఘాలతో పెద్ద ఎత్తున ఉద్యమం రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు. తెలంగాణ నిరుద్యోగ జెఎసి ఛైర్మన్ నీల వెంకటేష్, బిసి సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, తెలంగాణ బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లపల్లి అంజీ నేతృత్వంలో జరిగిన ఈ ముట్టడి కార్యక్రమంలో ఆర్.కృష్ణయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం దశలవారి బిసి, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్‌లు అమలు చేయాలని కోరారు. గత కొని ్న సంవత్సరాలుగా ఆయా ప్రైవేటు కళాశాలల అడ్మిషన్లలో బిసిలకు 29 శాతం, ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 7 శాతం రిజర్వేషన్‌లు అమలు చేస్తున్నారని ప్రస్తుతం ప్రైవేటు విద్యా సంస్థలను యూనివర్సిటిలుగా మార్చివేయడంతో యాజమాన్యాలు రిజర్వేషన్‌లు అమలు చేయడం లేదని ఆరోపించారు. ఒక పథకం ప్రకారం పేద కులాలకు ఉన్నత విద్య, సాంకేతిక విద్య అందకుండా చేస్తున్నాయని ధ్వజమెత్తారు. కొత్తగా అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 5 యూనివర్సిటీలతోపాటు 2020లో, 2021లో స్థాపించిన 11 యూనివర్సిటీలలో బిసి, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్‌లు ఎత్తివేయడం దారుణమని, ఇది రాజ్యాంగ విరుద్ధమన్నారు. ప్రైవేటు యూనివర్సిటీలు గతంలో ఇంజనీరింగ్, ఫార్మసీ, ఎంబిఎ, ఎంసిఎ, బిఇడి కోర్సులు నడుపుకునేవని, మల్లారెడ్డి గ్రూప్ విద్యా సంస్థలలో 40 వరకు ఇంజనీరింగ్ తదితర కాలేజీ, అనురాజ్ గ్రూప్‌విద్యాసంస్థలో 25 వరకు ఇంజనీరింగ్ తదితర కాలేజీలు, ఎస్ఆర్ యూనివర్సిటిలో 20 వరకు ఇంజనీరింగ్ తదితర కాలేజీలు ఉండేవని, 2021లో 6 యూని వర్సిటీలకు అనుమతి వచ్చిందని, వీటికి దాదాపు 40 కాలేజీ ఉన్నాయని అలాగే ప్రస్తుతం ఐదు యూనివర్సిటీలను ప్రారంభించారని కాని రిజర్వేషన్‌లు మఅలు చేయడం లేదని ఆర్.కృష్ణయ్య ఆరోపించారు. 1980లో ప్రభుత్వం ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలల ప్రారంభించనప్పుడు తమ బిసి సంక్షేమ సంఘం పెద్ద ఎత్తున ఉద్యమించి ప్రైవేటు విద్యా సంస్థలో రిజర్వేషన్‌లు కల్పిస్తూ చట్టం తీసుకు వచ్చిందని గుర్తు చేశారు. 2006లో పార్లమెంట్ చట్టం చేసిందని, సుప్రీం కోర్టు సైతం రిజర్వేషన్‌లు అమలు చేయాలని తీర్పు ఇచ్చిందని స్పష్టం చేశారు. కాగా ప్రైవేటు విశ్వవిద్యాల యాలు రిజర్వేషన్‌లను ఎత్తివేసి సీట్లు అమ్ముకుంటున్నదని ఆరోపించారు. అలాగే విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్ లను 5, 500 నుంచి 20 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. పోరుగున ఉన్న ఎపి ప్రభుత్వం 20 వేల రూపాయలు చెల్లిస్తున్నదని గుర్తు చేశారు. ఈ ముట్టడి కార్యక్రమంలో పగిళ్ల సతీష్, అనంతయ్య, నర్సి ంగ్, పోలు శ్రీనివాస్, రాజ్‌కుమార్, నంద ం గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## 12 కిలోల గంజాయిని పట్టుకున్న శామీర్‌పేట పోలీసులు

- **నిందితుని అరెస్ట్.. రిమాండ్**

**శామీర్‌పేట, జనవరి 10, ప్రభాతవార్త:** తూంకుంటలో ఓ వ్యక్తి అనుమానస్పద స్థితిలో కార్టన్స్ డబ్బులు పట్టుకుని తిరుగుతున్నట్లు పోలీసులకు సమాచారం అందటంతో శామీర్‌పేట పోలీసులు తనిఖీ చేసి 12కిలోల గంజాయిని పట్టుకున్నారు. మంగళవారం శామీర్‌పేట మండలం తూంకుంటలో బస్టాప్ వద్ద గంజాయితో బట్ట శశిధర్ అలియాస్ శాండే (30) శామీర్‌పేట పోలీసులకు పట్టుబడ్డాడు. నిందితున్న అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ సుధీర్‌కుమార్ మాట్లాడుతూ తూంకుంటలో ఓ వ్యక్తి అనుమానస్పద స్థితిలో ఉండి గంజాయిని తూంకుంట వైపున నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు సమాచారం అందినట్లు తెలిపారు. అయితే పోలీసులు పక్కా సమాచారంతో తూంకుంట బస్టాప్ వద్ద ఉన్న బట్ట శశిధర్ అనే వ్యక్తిని పట్టుకుని తనిఖీ చేసి అతని వద్ద ఉన్న గంజాయి కార్టన్స్ డబ్బులు సుమారు 12కిలోల డ్రైగంజాయి పట్టుకోవటం జరిగిందన్నారు. తూంకుంట బస్టాప్ నుంచి హైదరాబాద్‌కు అక్రమంగ గంజాయిని తరలిస్తున్నట్లు గుర్తించామన్నారు. నిందితుడు పేయింట్ కాంట్రాక్టర్ అని, కూకట్‌పల్లిలో నివాసం ఉంటున్నట్లు తెలిపారు. అయితే బట్ట శశిధర్ అనే అతను తెనాలికి చెందిన వారని, బిటెక్ వరకు చదువుకున్నట్లు, ఇతను మూడు నెలల నుంచి కూకట్‌పల్లిలో నివాసం ఉంటున్నట్లు తెలిపారు. పేయింట్ కాంట్రాక్టర్‌గా వర్క్ చేసుకుంటూ జీవనం గడుపుతున్నట్లు వివరించారు. గుర్తు తెలియని వ్యక్తి నుంచి రెండు రోజుల క్రితం వైజాక్‌లో గంజాయి కిలోకు 15వందల రూపాయలకు కొనుగోలు చేసి కిలో 15వేల రూపాయలకు హైదరాబాద్‌లో అమ్ముదామని అనుకున్నట్లు తెలిపారు. అతని నుంచి 12కిలోల గంజాయిని, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.




తూంకుంటలో పట్టుబడిన గంజాయి వివరాలు వెల్లడిస్తున్న శామీర్‌పేట సిఐ సుధీర్‌కుమార్ తదితరులు

వార్త


ప్రపంచంపై ఒకరు సుగంధతైలం పులిమితే, మరొకరు ప్రపంచానికి క్షోభను కలిగిస్తారు.

-జాన్‌కీట్స్

# విద్యార్థుల జీవితాలతో ఆటలాడొద్దు!

అందరికి నాణ్యమైన విద్యాబోధన సౌకర్యం కల్పించేందుకు స్వాతంత్య్రం వచ్చినప్పటి నుండి ప్రయత్నాలు చేస్తున్నట్టు చెప్పుకుంటూనే ఉన్నారు. లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చించారు, వెచ్చిస్తున్నారు. అధికారుల మీద అధికారులను నియమిస్తున్నారు. ప్రకటనలు ఇచ్చే విషయంలో ఉన్న ఉత్సాహం ఆచరణలో కన్పించడంలేదు. ప్రధానంగా మితిమీరిన నిర్లక్ష్యం, అంతకుమించిన అవినీతి వల్లనే ఆశించిన ఫలితాలు రావడంలేదు. అసలు విద్య ఒకవ్యాపారంగా రూపాంతరం చెందిన తర్వాత పరిస్థితి మరింతగా దిగజారిపోయింది. దీనికితోడు ఇతర రంగాల్లోని కొందరు రాజకీయ నేతలు ఈ విద్యావ్యాపారంలోకి ప్రవేశించడంతో పరిస్థితి అదుపుతప్పిపోయింది. ఎప్పుడు ఏ ఆదేశాలు ఇస్తారో, అసలు గుర్తింపులేని విద్యాసంస్థలెన్నో అనుమతి పొందిన తరగతుల కంటే అదనంగా తరగతులు నిర్వహిస్తున్న యాజమాన్యాలు ఎన్నో ప్రజలకు తెలియదు. కానీ అధికారులకు తెలియదు అనుకోలేం. పరీక్షలు మరో రెండు నెలలు ఉన్న సమయంలో తాజాగా మొన్న శనివారం రాష్ట్రంలో ఇరవైనాలుగు జూనియర్ కళాశాలలకు గుర్తింపులు లేవని ఘనత వహించిన ఇంటర్మీడియేట్ బోర్డు ప్రకటించింది. అనుబంధ గుర్తింపునకు అవసరమైన ధృవపత్రాలు చూపనందున ఆ కళాశాలలకు ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించి (2022-2023) గుర్తింపు ఇవ్వరాదని బోర్డుఉత్తర్వులు వెలువరించింది. ఈ ఇరవైనాలుగు కాలేజీల విద్యార్థులు మరో కళాశాలలోకి చేరి పరీక్షలు రాయాలని ఆదేశాలు జారీచేశారు. చివరి క్షణంలో ఇలాంటి ఆదేశాలు ఇవ్వడంతో కొందరు విద్యార్థులే కాదు వారి తల్లిదండ్రుల్లో టెన్షన్ మొదలైంది. ఒకరు, ఇద్దరు కాదు ఏకంగా ఐదువేల మందికిపైగా విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఏర్పాట్లు చేస్తామని చెప్పినా వారిలో టెన్షన్ తగ్గడంలేదు. ఆ కాలేజీలు ఏవో ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చినవికాదు. పరీక్షలు రాయనున్న చివరి దశలో ఇలా ప్రకటించడం ఎంతవరకు సమంజసమో అధికారులు ఆలోచించాలి. ఇదేకాదు ఎన్నో విషయాలు ఇంటర్మీడియేట్ బోర్డు వ్యవహరిస్తున్నతీరు అభ్యంతరకరమే కాదు ఆందోళన కలిగిస్తున్నది. ఇంటర్మీడియేట్ కోర్సు అనేది ఎంతో కీలకమైంది. ఉన్నత విద్యకు పునాది వంటిది. విద్యార్థుల భవిష్యత్తుకు బాటలుపడే కీలకదశ అదే. అందుకే ఆ స్థాయిలో అటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎంతో జాగ్రత్తలు తీసుకుంటారు. పిల్లలకు నాణ్యమైన చదువులు చెప్పించేందుకు తలతాకట్టుపెట్టి లక్షలాది రూపాయల డబ్బులు వెచ్చిస్తున్నారు. ఇంటర్మీడియేట్ చదివే రెండేళ్లకు ఐదు లక్షల నుంచి పది లక్షల రూపాయలు వసూలు చేసే కాలేజీలు కూడా పుట్టుకొచ్చాయి. ఇంటర్మీడియేట్ బోర్డు ఎప్పుడూ ఈ ఫీజులను అదుపు చేయడంలో సమర్థవంతంగా వ్యవహరించడం లేదనే అపోహ ఏనాటి నుంచో మూటకట్టుకుంటున్నది. ఇక విద్యార్థులు కూడా ఇల్లు, ఒళ్లు పట్టించుకోకుండా తపస్సు మాదిరి ఈ రెండేళ్లపాటు అహర్నిశలు కష్టపడి చదువుతున్నారు. శక్తికిమించి శ్రమచేస్తున్నారు. ఈ చదువుల కోసమే ఆరోగ్యాన్ని పణంగా పెడుతున్న విద్యార్థులు ఎందరోఉన్నారు. ఈ పోటీలో కారణాలుఏమైనా, కారకులు ఎవరైనా ఇంటర్మీడియేట్ బోధనను పరీక్షల నిర్వహణను పర్యవేక్షించాల్సిన ఇంటర్మీడియేట్ బోర్డు నిర్వాహకంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ప్రభుత్వరంగంలో నడుస్తున్న జూనియర్ కళాశాలల్లో విద్యాప్రమాణాలు రోజురోజుకు పడిపోతున్నాయి. అంతకురెట్టింపుస్థాయిలో ప్రైవేట్ రంగం నాణ్యత పెంచినట్టు నమ్మించి లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నది. ప్రభుత్వ కళాశాలల్లో లెక్కకుమించి అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. తాత్కాలిక అధ్యాపకులతో నడుస్తున్న కాలేజీలుమరికొన్ని. ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలతో ఏర్పడిన అవినాభావ సంబంధమో, మరేకారణమోకానీ వారిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వ కళాశాలలను ఒక వ్యూహం ప్రకారం దెబ్బతీస్తున్నారనే భావన కలిగేలా పరిస్థితి దర్శనమిస్తున్నది. ప్రభుత్వ చేతకాని తనాన్ని చాటుతూ ఇంటర్మీడియేట్ స్థాయిలోనే విద్యావ్యాపారం మూడుపువ్వులు, ఆరుకాయలుగా వర్ధిల్లుతున్నది. ప్రస్తుతం అన్నివ్యాపారాల్లోకల్లా విద్యావ్యాపారం అనూహ్యమైన లాభాలు తెచ్చిపెడుతున్నది. ఒక ఇంటర్మీడియేట్ స్థాయిలోనే రెండు తెలుగు రాష్ట్రాల్లో దాదాపు పది, పదిహేనువేల కోట్లరూపాయలు వ్యాపారం జరుగుతుందని అనధికార అంచనా. ప్రభుత్వ నిబంధనలనుకొన్ని ప్రైవేట్ యాజమాన్యాలు పాటించవు. కొన్ని కార్పొరేట్ యాజమాన్యాలు అయితే ప్రభుత్వాన్నే శాసించే స్థాయికి ఎదిగిపోయాయి. ఏ అధికారి ఎక్కడ ఉండాలో కూడా కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలను నిర్దేశిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ ఆదేశాలు ఏ సందర్భంలోనూ తమను ఏమీ చేయలేవనే ధీమా కొందరు ప్రైవేట్ యాజమాన్యాల్లో పెరిగిపోయింది. నిర్దిష్టమైన, నిబంధనలకు అనుగుణంగా ఫీజులు వసూలు చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసినా కొన్నికాలేజీలు పట్టించుకునే పరిస్థితిలో లేవు. చదువులతల్లి సరస్వతిని నడిబజారులో విక్రయించే ఘోర స్థితికి చేరుకోవడం, చదివే జీవన్మరణ సమస్యగా రాత్రింబవళ్లు కృషిచేస్తున్న విద్యార్థుల భవిష్యత్తుగురించి ఆలోచిస్తే ఆవేదన కలగకతప్పదు. అందరూ ఇలా చేస్తున్నారని చెప్పడంలేదు. వారిలో కూడా కొందరు ఇప్పటికీవిద్యా బోధన పరమావధిగా భావించేవారుఉన్నారు. ఏదిఏమైనా విద్యా వ్యాపారంగా కోట్లకుపడగెత్తాలనే అత్యాశదురాశగారూపాంతరం చెందితే అక్రమాలకు అదుపుఉండదు. అందుకువారిని విమర్శించేకంటే నెలనెలావేలాది రూపాయలు జీతాలు తీసుకుంటున్న అధికారగణాన్ని నిందించాలి, తప్పుపట్టాలి.

మర్రి విత్తనమంత చిన్న పద్యంలో మహావృక్షమంత అనుభవాన్ని ఇవ్వగలడు మహాకవి.



బైరన్

నిజాయితీగల రాజకీయవేత్త అమ్ముడుపోయినప్పటికీ, అమ్ముడుపోనట్లుగానే కన్పిస్తాడు.



సైమన్ హేమరన్

## ప్రజావాక్కు



### ఒరిగిపోతున్న నగరం

**ఉత్తరాఖండ్** రాష్ట్రంలో బద్రీనాథ్‌కి దగ్గరలో ఉన్న జోషీమట్ పట్టణంపూర్తిగా మట్టిలోకి కృంగిపోతున్నదన్న వార్త ఆందోళనకరం. ఆ చారిత్రాత్మక పట్టణంలో రోడ్లు, ఇళ్లు పగుళ్లుబారడం అక్కడి నుండి వందలాది కుటుంబాల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సి రావడం బాధాకరం. ప్రధాని, అక్కడి ముఖ్యమంత్రి విపత్తు సహాయకచర్యల్ని స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. అయితే 17వేల మంది జనాభా కల ఆ పట్టణానికి ఈ ఉపద్రవం హఠాత్తుగా వచ్చిపడలేదు. యాభై ఏళ్ల క్రితం ఒక కమిషన్ ఆ ప్రాంతానికి రాగల ప్రమాదం గురించి ముందే హెచ్చరించింది. హిమాలయాలకు దగ్గరలో ఉన్న ఆ పర్వత ప్రాంతపు నేల స్వభావాన్ని బట్టీ అక్కడ స్వభావసిద్ధంగా ఉన్న బండరాళ్లను తొలగించరాదని, మొక్కల్ని ఎక్కువగా పెంచాలని చెప్పింది. పన్నెండేళ్ల క్రితం జియాలజిస్టులు కూడా నూతన నిర్మాణాల విషయమై సూచనలు చేసింది. అయితే పర్యావరణ సమతుల్యత సంబంధిత జాగ్రత్తలు తీసుకోవడంలో అధికారులు, ప్రజలు తేలిగ్గా తీసుకున్నట్లు తెలుస్తోంది. ఫలితంగా ఇప్పుడా సమస్య ముదిరి మరింత ప్రమాదకరంగా తయారైంది.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### గంజాయి ప్రదేశ్!

**రాష్ట్రంలో** గంజాయి, తదితర మాదకద్రవ్యాల సరఫరా, వినియోగం రాష్ట్రమంతా శరవేగంగావిస్తరిస్తున్నవైనం సభ్య సమాజానికి విస్తుగొలుపుతున్నది. విశ్వవిద్యాలయాల నుంచి పాఠశాలల వరకు, నగరాల నుంచి పల్లెలకు ఎటువంటిఆటంకం లేకుండా కొనసాగుతున్నది. పోలీసులు కూడా రాజకీయ జోక్యంతో ఏమీచేయలేని నిస్సహాయ స్థితిలోఉన్నారు. మీడియాలో విస్తృతంగా ప్రచారమైన సందర్భాలలో నామమాత్రపు కేసులతో ముక్తాయిస్తున్నారు. ప్రపంచమంతా మనవైపు చూసే మాటేమోగానిరాష్ట్రంమొత్తం గంజాయివైపు చూసేపరిస్థితి తీసుకొచ్చారు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పార్కుల్లో వృద్ధులను అనుమతించాలి

**హైదరాబాద్** నగరంలో అనేక ఉద్యానవనాలలో ఉదయం పది గంటలలోపు వరకు అనుమతిస్తున్నారు. ఆతర్వాత అధికారులు అనుమతించడం లేదు. దీనివల్ల పెద్దవారికి వయోవృద్ధులకు చాలా ఇబ్బంది కరవవుతున్నది. వీరు ఉదయాన్నే లేచి రావడానికి వయసురీత్యా సాధ్యంకాదు. కనీసం వారికి పార్కుల్లో అనుమతి ఇస్తే10-11గంటల వరకు సూర్యుని వెలుతురు వల్ల ఆరోగ్యానికి ఎంతోమేలు కలుగుతుంది. కావున అధికారులు వయోవృద్ధులను 10నుంచి 12గంటల వరకు అనుమతించాలి.

-పొన్నాల నరహరి, హైదరాబాద్

### ఎందుకు భయపడుతున్నారు?

జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ తెలుగుదేశం అధినేత చంద్రబాబుతో సమావేశం అవడం, రాష్ట్ర వైకాపా నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. కంగారుపడుతున్నారు. ఈవిషయంలో వైకాపా నేతలు ఆత్మవిమర్శ చేసుకోవాలి. నిరంకుశ, నిర్బంధ విధానాలతో రాజకీయపక్షాల ప్రజాస్వామ్యహక్కులను కాలరాస్తే ఇద్దరు నేతలే కాదు, రాష్ట్ర ప్రజలు మొత్తం ఏకమై గద్దెదించే పరిస్థితి వస్తుంది. చరిత్రలో ఎంతో మంది అహంకారంతో విర్రవీగి ప్రజాగ్రహానికి గురైన వారిని చూశాం. వైకాపాకు కూడా అదే పరిస్థితి దాపురించింది. వ్యర్థ ప్రేలాపనలతో, వెకిలి చేష్టలతో ప్రజలకు మరింతదూరం అవుతున్నారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### ఆపదలో జోషిమఠ్ నగరం

**జగద్గురు** ఆదిశంకరాచార్యులు స్థాపించిన మఠాలలో ఒక దానికి నెలవుగా ఉన్న జోషిమఠ్ నగరానికి ఆధ్యాత్మికంగా ఎంతో పేరుంది. హిమాలయ సానువుల్లో 6150 అడుగుల ఎత్తులో ఉన్నఈమఠాన్ని సందర్శిస్తే కాశీ, రామేశ్వరం సందర్శన ఫలాన్ని పొందుతామని హిందువుల విశ్వాసం. ఇక్కడినేల కుంగి భవనాలకు పగుళ్లు ఏర్పడ్డాయి. వందలాది కుటుంబాలను అత్యవసర ప్రాతిపదికన సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ విపత్తుకు ప్రభుత్వాలు, పాలక మండళ్ల స్వయంకృతాపరాదాలే కారణం. 1976లోనే మహేశ్‌చంద్ర కమిటీ ఇలాంటి విపత్కర పరిస్థితులు సంభవిస్తాయని హెచ్చరించింది. జోషిమఠ్ దుస్థితి నైనిటాల్, ఉత్తరకాశీ వంటి చోట్ల పునరావృతం కాకుండా తక్షణ దిద్దుబాటు చర్యలు చేపట్టాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### బిజెపిలో భిన్న స్వరం!

**రాష్ట్రంలో** రహదారులపై బహిరంగ సభలు, ఊరేగింపులు జరపకూడదని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన చీకటి జి.ఓ.ని బిజెపి రాష్ట్రశాఖ వ్యతిరేకించగా ఆపార్టీ రాజ్యసభ సభ్యుడు జి.వి.ఎల్ నరసింహారావు జి.ఓ.నిసమర్థించారు. ఇలాంటి నిబంధనలు, జి.ఓ.లు బిజెపి పాలిత రాష్ట్రాల్లో కానీ, దేశంలో మరే రాష్ట్రంలో కూడాలేదు. బిజెపిరాష్ట్రశాఖ ఉండగా ఎక్కడో యు.పి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న జి.వి.ఎల్ ఇక్కడ వేలు పెట్టి వివాదాస్పద ప్రకటనలు, అదీ విధానపరమైన అంశాల్లో భిన్న వ్యాఖ్యలుచేయడం క్రమశిక్షణారాహిత్యంఅవుతుంది. వారేమైనా ఇక్కడి అధికారపార్టీకి అధికార ప్రతినిధిగా ఉన్నారాఅన్న అనుమానం వస్తుంది. దీనిపై బిజెపి రాష్ట్రశాఖ స్పష్టతనివ్వాలి.

-జి.భారతీదేవి, ఏలూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# నానాటికి పెరుగుతున్న నిరుద్యోగుల ఆత్మహత్యలు

ఉద్యోగం కావాలనే సంకల్పంతో నిరుద్యోగులు కష్టపడి, ఒక ఉద్యోగాన్ని మనసులో ఫిక్స్ చేసుకొని, దానికోసం కష్టపడి చదివి పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. అది రాకపోతే డిప్రెషన్‌లోకి వెళ్లిపోయి, చిన్న పనులు కూడా చేయలేని స్థితిలో ఉన్నారు. అలా కాకుండా చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవితాన్ని ప్రారంభించాలి తప్ప ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు మనసు నుండి తీసివేసి, బతకడానికి బలంగా తయారు కావాలి. అలాంటప్పుడే నిరాశ, నిస్పృహాలో ఉన్న యువత కూడా ఒడిదుడుకులొచ్చినా దృఢ సంకల్పంతో వారు అనుకున్న గమ్యాలను చేరుతారు.



మోటె చిరంజీవి

గత కొన్నేళ్లలో ప్రజల్లో నిరుద్యోగం, నిరాశా, నిస్పృహలు గణనీయంగా పెరిగాయి. నిరుద్యోగం కారణంగా ఆత్మహత్యలు చేసుకుంటున్నవారి సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. ప్రభుత్వం చెబుతున్నా లెక్కల మాట అటుంచితే వాస్తవంలో పరిస్థితి ఇంకా ఘోరంగా ఉంది. దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది. లక్షల్లో యువత ఉద్యోగాలకు సిద్ధమవుతున్నవేళ వారికి ఉద్యోగాలు దక్కట్లేదు. అదేవిధంగా నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. దేశంలో నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరుగుతుంటే, తెలంగాణలో నిరుద్యోగిత రేటు తగ్గుతుంది. కేంద్రప్రభుత్వం వెల్లడించినటువంటి నేషనల్ క్రైమ్ రికార్డుబ్యూరో (ఎన్‌సిఆర్‌బి) గణాంకాలు, తాజాగా సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (పిఎంఐఈ) విడుదల చేసిన నివేదిక ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. 2016-2019 మధ్యకాలంలో దేశంలో నిరుద్యోగుల ఆత్మహత్యలు 24శాతం పెరిగినట్టు ఎన్సీఆర్బీ గణాంకాల ద్వారా వెల్లడయింది. దేశవ్యాప్తంగా నిరుద్యోగం కారణంగా 2018 నుండి 2020వరకు 9140 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని హోంశాఖ సహాయమంత్రి నిత్యానంద రాయ్ సైతం రాజ్యసభలో తెలిపారు. 2014తో పోలిస్తే 2020లో నిరుద్యోగం కారణంగా ఆత్మహత్యలు 60శాతం పెరిగాయి. 2014 నుంచి 2017 వరకు నిరుద్యోగం కారణంగా ఆత్మహత్యలు పెద్దగా పెరగలేదు కానీ 2020లో ఈ సంఖ్య అకస్మాత్తుగా పెరిగింది. ఇది చాలా పెద్దమార్పు. 2020లో ఆత్మహత్యలు ఇంతలా పెరగడానికి గత సంవత్సరాల్లో ఎలాంటి మార్పు చోటు చేసుకున్నాయో పరిశీలించాలి. ఒక్క రోజులో ఉద్యోగం పోవడమో, లేదా రాకపోవడమో కారణంగా ఎవరూ ఆత్మహత్యచేసుకోరు. పరిస్థితులు మెల్ల మెల్లగా విషమించి, పరిస్థితులను భరించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు యువత. ఐదో ఎకనామీ దేశంగా దూసుకెళ్తున్న భారత్‌ను పట్టిపీడిస్తున్న ప్రధాన సమస్యనిరుద్యోగ సమస్య. 2014లో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి రికార్డు స్థాయిలో నిరుద్యోగ సమస్య పెరిగిపోయింది. తాము అధికారంలోకి వస్తే సంవత్సరానికి ఒక కోటి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి, ఎన్నికల్లో ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చాక ఆ ఊసే లేదు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో తమ పార్టీకి ఓట్లువేస్తే మరో అడుగు ముందుకేసి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. 2014లో అధికారంలోకి వచ్చినప్పుడు నిరుద్యోగిత రేటు 5.44 శాతం ఉండగా 2017లో 5.44శాతం వద్ద ఉన్న తర్వాత నాలుగేళ్ల పాటు ఇదే విధంగా నత్తనడకన కొనసాగింది. 2019లో కొవిడ్ కారణంగా ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింది. డిమాండ్, సప్లయ్ గొలుసు దెబ్బతినడం, కార్మికుల వలస, ఇతర కారణాలరీత్యా 2020 నాటికి నిరుద్యోగ సమస్య ఎనిమిది శాతానికి పెరిగింది. 2021లో 2.02శాతం పుంజుకొని 5.98 శాతానికి క్షీణించింది. ప్రస్తుత ఆర్థికసంవత్సరం త్రైమాసికంలో నిరుద్యోగిత రేటు ఏకంగా 12.76 శాతం నమోదైంది. మానవాభివృద్ధి నివేదిక ప్రకారం 192 దేశాల్లో నిర్వహించిన సర్వేల్లో ప్రపంచ దేశాల్లో ఐదో అతిపెద్ద ఆర్థిక దేశంగాఎదుగుతున్న భారత్ ర్యాంకు నిరుద్యోగ ఆత్మహత్యల్లో 132కు పడిపోయింది. ఇక మన దాయాది దేశాల్లో పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉంది. నేపాల్ 143ర్యాంక్, పాకిస్థాన్ 161వ ర్యాంకులో ఉన్న ఇదేమీ ఓదార్పునిచ్చే విషయం కానే కాదు. మన పొరుగు దేశాల లిస్టులో ఉన్న భూటాన్ 127వ స్థానంలోను, బంగ్లాదేశ్ 129వ స్థానాల్లో ఉండి మనకంటే ఎంతో



బెటర్‌గా ఉన్నాయి. భారత్ కన్నా పైర్యాంకుల్లో నిలిచాయి. తాజా మానవాభివృద్ధి నివేదిక 2021-2023 చూస్తే మనదేశంలో నిరుద్యోగ సమస్య ఊహించని స్థాయికి చేరింది. 2020-2021లో 24శాతం నిరుద్యోగులు ఆత్మహత్యలు జరిగాయి. నిరుద్యోగ భృతేకాకుండా అప్పులపాలవడం, దివాలా వంటి ఆర్థిక సమస్యల కారణంగా కూడా 2018-2020 మధ్య ఆత్మహత్యలు పెరిగాయి. ఈ మూడేళ్లలో ఆర్థికసమస్యల కారణంగా 16,091 మంది ఆత్మహత్య చేసుకున్నారు. 2019లో అత్యధికంగా 5,908 మంది ఆత్మహత్య చేసుకున్నారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో రిపోర్టు ఆధారంగా ఈ గణాంకాలను ప్రభుత్వం వెల్లడించింది. 2016-19 మధ్యకాలంలో దేశంలో నిరుద్యోగుల ఆత్మహత్యలు చాలా పెరిగాయి. దేశవ్యాప్తంగా 2016లో నిరుద్యోగులు ఆత్మహత్య కేసులు 2,298 నమోదుకాగా, 2019లో ఈ సంఖ్య 2,851కి పెరిగింది. బిజెపి పాలిత రాష్ట్రాల్లో వీటి సంఖ్య ఎక్కువ ఉన్నట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలతోపాటు కేంద్రపాలిత ప్రాంతాల్లో సైతం నిరుద్యోగుల ఆత్మహత్యలు ఎక్కువగా నమోదవుతున్నాయి. కర్ణాటకలో 2016లో 224 ఆత్మహత్యలు నమోదుకాగా, 2019 నాటికి 553కు ఎగబాకింది. 2016లో 2,298, నిరుద్యోగుల బలవన్మరణాలు జరిగితే 2017లో 2,404 మంది, 2018లో 2,741 మంది, 2019లో 2,851 నిరుద్యోగుల ఆత్మహత్యలు వారి బలవన్మరణాలు కనిపిస్తున్నాయి. తాజాగా వెలువడిన గణాంకాల ప్రకారం రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల వారీగా చూస్తే దేశంలోఅత్యధికంగా హర్యానాలో 37.3 నిరుద్యోగ రేటు ఉంది. ఆ తర్వాత జమ్మూకాశ్మీర్ 32.8, రాజస్థాన్ 31.4, జార్ఖండ్ 17.3, త్రిపుర 16.3, గోవా 13.7, బీహార్ 12.8నిరుద్యోగ రేటు గల రాష్ట్రాలుగా ఉన్నాయి. ఇక తెలంగాణ రాష్ట్రానికి వస్తే నిరుద్యోగిత రేటును తగ్గించడంలో తెలంగాణ రాష్ట్రం మెరుగైన ఫలితాలు సాధించింది. సిఎంఈఇ నివేదిక ప్రకారం నిరుద్యోగిత రేటు ఏడుశాతం నుండి నాలుగుశాతానికి పరిమితమైనది. రాష్ట్రంలో నాలుగుశాతం ఉండగా, దేశంలో గ్రామీణప్రాంతాల్లో గతనెలలో 8.04 శాతం, పట్టణ ప్రాంతాల్లో 7.74 శాతం, నిరుద్యోగ రేటు పెరిగింది. ప్రపంచంలోనే టాప్ 6వ ఆర్థికవ్యవస్థలోని నిరుద్యోగిత రేటును పరిశీలిస్తే టాప్ 1 దేశమైన అమెరికాలో నిరుద్యోగిత రేటు 3.7 శాతంగా ఉండగా, రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న చైనాలో 5.40 శాతం, మూడో స్థానంలో ఉన్న జపాన్ 2.60 శాతం, జర్మనీలో ఇది 1.90 శాతం, యూకెలో నిరుద్యోగిత రేటు 3.80 శాతం ఉన్నాయి. ప్రపంచంలోనే ఏడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన ఫ్రాన్స్‌లో నిరుద్యోగిత రేటు 7.40శాతం, ఎనిమిదో ఆర్థిక వ్యవస్థ కలిగిన కెనడాలో 4.90 శాతం, తొమ్మిదో ఆర్థికవ్యవస్థ కలిగి ఉన్న ఇటలీలో 8.1 శాతం, పదవ ఆర్థిక వ్యవస్థ ఉన్న బ్రెజిల్‌లో నిరుద్యోగిత రేటు 9.10 శాతంగా ఉంది. ఈ దేశాలతో పోల్చితే మనదేశ నిరుద్యోగ రేటు మరీ దారుణమైనస్థితి ఉన్నట్లు అనిపించదు. అయితే వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా పేరుగాంచిన భారత్‌కు మాత్రం ఇవి గొడ్డలిపెట్టు వంటిదే. 2020 మార్చి1 నాటికి ప్రభుత్వ శాఖల్లో 8,72,243 పోస్టులు ఖాళీగా ఉన్నాయని పార్లమెంటులో వెల్లడించారు. పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానమిస్తూ 2018 మార్చి 1నాటికి 6,83,823 ఖాళీ పోస్టులు, 2019 మార్చి 1 నాటికి 9,10,153 ఖాళీలున్నాయన్నారు. అంటే రెండింటికి పొంతనలేని సమాధానాలు చెబుతుంది కేంద్ర ప్రభుత్వం. రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు స్టాఫ్ సెలక్షన్ కమిషన్, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ల ఆధ్వర్యంలో 2018-19నుంచి 2020-2021వరకు, 2,65,468 ఖాళీలను మాత్రమే భర్తీచేశారు. ఉద్యోగం కావాలనే సంకల్పంతో నిరుద్యోగులు కష్టపడి, ఒక ఉద్యోగాన్ని మనసులో ఫిక్స్ చేసుకొని, దానికోసం కష్టపడి చదివి పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. అది రాకపోతే డిప్రెషన్‌లోకి వెళ్లిపోయి, చిన్న పనులు కూడా చేయలేని స్థితిలో ఉన్నారు. అలా కాకుండా చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవితాన్ని ప్రారంభించాలి తప్ప ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు మనసు నుండి తీసివేసి, బతకడానికి బలంగా తయారు కావాలి. అలాంటప్పుడే నిరాశ, నిస్పృహాలో ఉన్న యువత కూడా ఒడిదుడుకులొచ్చినా దృఢ సంకల్పంతో వారు అనుకున్న గమ్యాలను చేరుతారు. ●

# అత్యాచారాలకు కఠిన శిక్షలు అవసరం

సి.హెచ్.ప్రతాప్

కామ పిశాచుల నుండి అభంశుభం ఎరుగని అమాయకపు పిల్లలను కాపాడడానికి పదేళ్ల క్రితం కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన పోక్సో (లైంగిక అత్యాచారాల నుంచి బాలలను రక్షించే) చట్టం ఆశించిన ప్రయోజనం కలిగించలేదన్న జాతీయ నేర గణాంకాల బ్యూరో గణాంకాలు ఆందోళన కలిగిస్తున్నాయి. సదరు గణాంకాల ప్రకారం ఈ పోక్సో చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత చిన్నారులపై లైంగిక వేధింపులు, దాడుల కేసులు తగ్గడానికి బదులు గణనీయంగా పెరిగాయి. 18ఏళ్లలోపు బాల బాలికలను లైంగిక దాడుల నుంచి కాపాడడం కోసం 2012 నవంబర్ 14 బాలల దినోత్సవం నాడు పోక్సో అవతరించింది. కాగా 2016-2020 మధ్య పోక్సో కేసులు 30శాతం పెరిగాయి. 2019, 2020లలో చేరి 49 వేలకు పైగా కేసులు రికార్డయ్యాయి. 2017-2020 మధ్య సంభవించిన ఉదంతాల్లో 97 శాతానికి పైగా బాలికలపై జరిగిన అత్యాచారాలే కావడం గమనార్హం. పసితనంలో జరిగే లైంగిక వేధింపులు వారి మనస్సులపై చెరగని ముద్ర వేసి వారి ప్రవర్తనను జీవితాంతం క్షోభ పెడుతుందని పలు మానసిక శాస్త్రవేత్తలు కుండబద్దలు కొడుతున్నారు. పిల్లలపై లైంగిక వేధింపుల వల్ల దీర్ఘకాలిక ఇబ్బందులు, వేధింపుల నివారణ, వాటిని సకాలంలో గుర్తించడం, చట్టం ద్వారా ఎదుర్కొనేందుకు ప్రభుత్వంతోపాటు ఇతర భాగస్వాములకు అవగాహన కల్పించడం ముఖ్యం. చాలా మంది చిన్న పిల్లలు లైంగిక వేధింపులు ఎదు



ర్కొంటున్నప్పటికీ వారిని గుర్తించలేకపోతున్నారు. దీంతో కీచకులపై ఫిర్యాదులు చేయలేకపోతున్నారు. ఇదే దుర్మార్గులకు అనుకూలంగా మారింది. చాలా సందర్భాల్లో లైంగికంగా వేధించే వారు కుటుంబ సభ్యులు లేదా దగ్గరి బంధువులై ఉండటం వల్ల ఫిర్యాదు చేయడానికి వెనుకాడుతున్నారు. ఈ చట్టం కింద నమోదవుతున్న 43.44 శాతం కేసుల్లో నిందితులు విడుదలైపోతున్నారని గణాంకాలు తెలియచేస్తున్నాయి. కేవలం 14.03 శాతం కేసుల్లోనే శిక్షలు పడుతున్నాయి. చట్ట ప్రకారం బాలలపై అత్యాచార కేసులను ఏడాదిలో పరిష్కరించాలి. కాని వాస్తవంలో కేసుల పరిష్కారానికి 6-8 సంవత్సరాలు పడుతోంది. దీనివల్ల విచారణ సమయంలో బాధితబాలలు మానసిక వేదనకు గురవుతున్నారు. కేసులు తొందరగా గట్టెక్కడానికి ప్రత్యేక న్యాయస్థానాల నియామకం కూడా జరుగుతున్నది. అయినా ప్రయోజనం కలగడం లేదు. కేసు నడుస్తున్న సమయంలో బాధిత బాలలకు సహాయకులను ఏర్పాటు చేయాలన్న నిబంధన అమలుకు నోచుకోవడం లేదు. బాలలపై అత్యాచారమనే అంశమే అత్యంత జుగుప్సాకరమైంది. బాధాకమైనది. పోక్సో చట్టం కూడా దీనిని అరికట్టలేకపోవడం దురదృష్టకరం. ఎన్ని చట్టాలు తెచ్చినా, ఎన్ని ప్రత్యేకన్యాయస్థానాలను నియమించినా వృథా అవుతున్నదితప్ప కేసులు తగ్గడంలేదు. బాలికలపై లైంగిక దాడుల నివారించడానికి ప్రభుత్వం తీసుకొస్తున్న చట్టాల ద్వారా విధించే శిక్షలు కఠినంగా ఉండాలి. నిందితులు శిక్షలనుండి తప్పించుకోకుండా చూడాలి. ●

# 'పొగమంచు నీరు' ఎద్దడికి పరిష్కారం!



యేచన్ చంద్రశేఖర్

మానవ మనుగడకు నీరు అత్యంతావశ్యకమని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ప్రపంచ జనాభాలో దాదాపు 40 శాతం మంచి నీటిఎద్దడి ఎదుర్కొంటున్నారు. దాదాపు ఇరవై లక్షల మంది రక్షిత మంచినీటి సమస్యను ఎదుర్కొంటుండగా అందుకురెట్టింపు సంఖ్యలో అంటే దాదాపు నలభైఐదు లక్షల మంది సరైన మురుగునీటి వ్యవస్థలేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పాపులేషన్ యాక్షన్ ఇంటర్నేషనల్ సంస్థ అంచనా ప్రకారం 2025 నాటికి 48 దేశాలలో దాదాపు రెండు కోట్ల 80 లక్షలపై చిలుకు జనాభా నీటిఎద్దడి ఎదుర్కోనున్నామని తెలిపింది. వీటిలో అత్యధికంగా 40దేశాలుపశ్చిమ ఆసియా, ఉత్తర ఆఫ్రికాలో ఉన్నాయి. భవిష్యత్తులో పొంచి ఉన్న ముప్పు నుండి ఉపశమనం పొందడానికి ఆయా దేశాలు ఇప్పటికే తమ ప్రయత్నాలు మొదలు పెట్టాయి. పొగమంచు నుండి మంచినీటిని ఉత్పత్తి చేయడం అన్ని సమస్యాత్మక ప్రాంతాల్లో సాధ్యం కాకపోయినప్పటికీ ఈ తరహా ఏర్పాట్లు పర్వత ప్రాంతాలు అధికంగా ఉండే యెమెన్, చిలీ, మెక్సికో, దక్షిణాఫ్రికా దేశాలలో చేపడుతున్నారు. ఉత్తర ఆఫ్రికా దేశమైన మొరాకో 'క్లౌడ్ ఫిషర్ నెట్' ప్రక్రియద్వారా పొగమంచును నీటిని ఒడిసిపట్టే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. జర్మన్ వాటర్ ఫౌండేషన్‌కు చెందిన పీటర్ ట్రౌట్వీన్ అభివృద్ధి చేసిన ఈ అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి వాతావరణంలో ఉండే తేమని మంచి నీరుగా మార్చే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. కొన్ని ఇతర దేశాలు కూడా ఈ సాంకేతిక ప్రక్రియను అవలంబిస్తున్నప్పటికీ ఈ ప్రక్రియ ద్వారా ప్రపంచంలోనే పొగమంచు నుండి భారీ పరిమాణంలో నీటిని సేకరిస్తున్న దేశం మొరాకో. క్లౌడ్ ఫిషర్ విధానంలో సాలెపురుగు తన గూడులోపడ్డ కీటకాలను భక్షించే లాగా ఇక ఇనుప జల్లెడను ఏర్పాటు చేసి దానిపై పేరుకునే పొగమంచు నుంచి స్వచ్ఛమైన మంచి నీటిని సేకరిస్తారు. గరిష్టంగా గంటకు 120 కి.మీ వేగంతో వీచే గాలిని సైతం తట్టుకునే సామర్థ్యం కలిగి ఉండటం క్లౌడ్ ఫిషర్ నెట్‌ల ప్రత్యేకత. సాధారణంగా దైనందిన మానవ వినియోగానికి, వ్యవసాయానికి, పరిశ్రమలకు అవసరమయ్యే నీటికోసం మనం వర్షాలు, భూగర్భజలాలు, నదులపై ఆధారపడుతుంటాం. అయితే వాతావరణ అసౌతుల్యం, యధేచ్ఛగా అడవుల నరికివేత, పట్టణీకరణ పెరిగిపోతున్న వాయుకాలుష్యం తదితర కారణాలతో రుతుపవనాలు ఆలస్యం కావడం దాని పర్యవసానంగా అతివృష్టి, అనావృష్టి పరిస్థితులు ఏర్పడడంతోపాటు భూగర్భజలాలు అడుగంటిపోయి తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడుతోంది. ప్రజారోగ్యానికి రక్షిత మంచినీటి అవశ్యకతను గుర్తెరిగిన ప్రపంచ దేశాలు అందుకు అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటూ కృషి చేస్తూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రకృతిలోని ఆవిరి, పొగమంచు నుంచి క్లౌడ్ ఫిషర్ నెట్‌లను ఉపయోగించి మంచినీటిని ఉత్పత్తిచేసే సాంకేతికప్రక్రియ అందుబాటులోకి రావడం ఒయాసిస్సులో మంచినీరు దొరికినట్లయింది.



ఈ అద్భుతమైన సాంకేతిక ప్రక్రియను ఉపయోగించి ప్రపంచంలో నీటిఎద్దడి ఎదుర్కొనే ఎన్నో దేశాలకు అతి తక్కువ ఖర్చుతో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాలకు అనుగుణంగా రక్షితమంచినీరు అందించగలడం విశేషం. క్లౌడ్‌ఫిషర్ నెట్ ఏర్పాటు, నిర్వహణ కూడా సులభమేకాక ఈ ప్రక్రియద్వారా మంచి నీటి ఉత్పత్తికి ఎలాంటి విద్యుత్‌శక్తి కూడా అవసరం లేదు. సంవత్సరం పొడుగునా పొగమంచు అధికంగా ఉండే పర్వతశ్రేణులు, తీర ప్రాంతాల్లో క్లౌడ్‌ఫిషర్ నెట్‌ల ఏర్పాటు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. సగటున ఒక్కో నెట్‌నుండి ప్రతిరోజు 600 లీటర్ల మంచి నీటిని సేకరించే అవకాశం ఉంది. ఈ నూతన విధానం మానవాళికి ఒక గొప్ప మంచినీటి సేకరణ వనరుగా మారనున్నది. క్లౌడ్ ఫిషర్ నెట్‌లపై పేరుకున్న మంచుబిందువులు క్రమంగా ఘనీభవించి ఒక పాత్రలోకి చేరి అక్కడినుండి ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన వడపోత వ్యవస్థ ద్వారా రక్షిత మంచినీరుగా బయటికి వెలువడి పైపులద్వారా పరిసరగ్రామాలకు చేరుకుంటాయి. 2013 నాటికి పొగమంచు ద్వారా మంచినీటిని ఉత్పత్తి చేస్తున్న వివిధ సాంకేతిక ప్రక్రియల్లోని లోటుపాట్లు ప్రత్యేకించి వేగంగా వీచే గాలుల సమస్యను అధిగమించడానికి జర్మన్ వాటర్ ఫౌండేషన్ వారుపీటర్ ట్రౌట్వీన్, ఇతర పరిశోధకులతో పని ప్రారంభించారు. 2013 నుండి 2016 మధ్యకాలంలో పీటర్ ట్రౌట్వీన్ బృందం బౌట్మేజ్‌గైడా పర్వతశ్రేణుల్లో ప్రయోగాత్మకంగా చేపట్టిన ప్రాజెక్టులో పది రకాల నెట్‌లను ఉపయోగించి వాటి నమూనాల రూపకల్పన, నిర్మాణం, నాణ్యతా ప్రమాణాలను క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. ఎట్టకేలకు రెండుసంవత్సరాలపాటు పీటర్ ట్రౌట్వీన్ వివిధ రకాల నెట్‌లను ఉపయోగించి తక్కువ ఖర్చుతో గరిష్ట నీటిసేకరణ సామర్థ్యాన్ని నిశితంగా అధ్యయనం చేసిన పిమ్మట 'మోనోఫిల్టర్స్' అత్యంత ప్రభావవంతమైనవిగా గుర్తించారు. క్లౌడ్ ఫిషర్ నెట్ ఏర్పాటు చేయబడినప్రాంతం, ఆయా రుతుకాలాన్నిబట్టి ఒక్క చదరపు అడుగు నెట్ నుండి దాదాపు నాలుగు నుండి పద్నాలుగు లీటర్ల మంచి నీరు ఉత్పత్తి అవుతుంది. ఇప్పటికే ఈ ప్రాజెక్టు ద్వారా మొరాకోలోని దుర్భిక్ష ప్రాంతమైన బౌట్మేజ్‌గైడా ప్రజలకు మంచినీరు అందిస్తుండడంతో మహిళలు, పిల్లలకు ఎంతో సమయం ఆదా అవుతోంది. మంచినీటి సేకరణ కోసం ఎంతో సమయం వెచ్చించేవారు. ఈప్రాజెక్టు కారణంగా ఆదా అవుతున్న సమయాన్ని చదువు, ఇతర పనుల నిమిత్తం సద్వినియోగం చేసుకోగలుగుతున్నారు. క్లౌడ్ ఫిషర్‌నెట్ సాంకేతిక పరిజ్ఞానంతో వాతావరణంలోని ఆవిరితో మంచినీటిని సంగ్రహించే విషయమై సుదీర్ఘకాలంగా ఒక స్వచ్ఛంద సంస్థతో కలిసి పనిచేస్తున్న పీటర్ ట్రౌట్వీన్ మొరాకోలో అత్యంత పొడి వాతావరణం ఉండే 'బౌట్ మెజ్గీడా' పర్వత ప్రాంతంలో ఏర్పాటుచేశారు. రెండు సంవత్సరాల పాటు వివిధ రకాల నెట్‌లను ఉపయోగించి గరిష్ట నీటి సేకరణ సామర్థ్యాన్ని నిశితంగా అధ్యయనం చేసిన పిమ్మట 'మోనోఫిల్టర్స్' అత్యంత ప్రభావవంతమైనవిగా గుర్తించారు. క్లౌడ్‌ఫిషర్ నెట్‌ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన మోనోఫిల్టర్స్ ఆహారభద్రత ప్రమాణాలతోపాటు అల్ట్రా వయోలెట్ కిరణాలను కూడా తట్టుకోగలవు. ఈ ప్రాజెక్టు యునైటెడ్ నేషన్స్ ఫ్రేమ్‌వర్క్ కన్వెన్షన్ ఆన్ క్లైమేట్ చేంజ్ మోమెంటం ఫర్ చేంజ్ అవార్డును దక్కించుకోవడం అత్యంత ప్రతిష్టాత్మకం. నానాటికీ తీవ్రమవుతున్న నీటిఎద్దడిని తట్టుకునేందుకు ప్రపంచవ్యాప్తంగా పర్వత ప్రాంతాలలో నివసించే ప్రజలకు పొగమంచు ద్వారా రక్షిత మంచినీటిని ఉత్పత్తి చేసే క్లౌడ్ ఫిషర్ నెట్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఒక చక్కటి పరిష్కారంగా అందించారు. ●

(రచయిత: మాజీ రాష్ట్ర కార్యదర్శి)

# ఇండోనేసియాలో భారీ భూకంపం

**న్యూఢిల్లీ, జనవరి 10:** ఇండోనేషియాలోని తనింబల్ ప్రాంతంలో మంగళవారం భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 7.7గా తీవ్రత నమోదైంది. యూరోపియన్ మెడిటరేనియన్ సిస్మోలాజికల్ సెంటర్ ప్రకారం, భూకంపం భూమి ఉపరితలం నుంచి 97 కిలోమీటర్ల లోతులో ఉంది. ప్రజలంతా తమ నివాసాల నుంచి బయటికి వచ్చి ప్రాణాలు కాపాడుకోవాలని హెచ్చరించింది. భూమి కంపించడంతో భయాందోళనలకు గురైన ప్రజలు తమ నివాసాల నుంచి దూరంగా బయటికి పరుగులు పెట్టారు. మొదట భూ కంపం కారణంగా సునామీ హెచ్చరికలు కూడా వచ్చాయి. అయితే ఎలాంటి సూచనలు లేకపోవడంతో మూడు గంటల తర్వాత ఈ సునామీ హెచ్చరికలను ఉపసంహరించుకుంది. శక్తివంతమైన భూకంపం తూర్పు ఇండోనేషియాలోని అనేక భవనాలను దెబ్బ తీసింది. ఉత్తర ఆస్ట్రేలియాలో కూడా ప్రకంపనలు విస్తృతంగా నమోదయ్యాయి. భూప్రకంపనలతో జనం ఇళ్ల నుంచి బయటికి పరుగులు తీశారు. 'భూకంపం కేంద్రం చుట్టూ నాలుగు టైడ్ గేజ్ పరిశీలనల ఆధారంగా, ఇది సముద్ర మట్టంలో గణనీయమైన క్రమరాహిత్యాన్ని లేదా మార్పును చూపలేదు' అని ఇండోనేషియా వాతావరణ శాస్త్రం, జియోఫిజికల్ ఏజెన్సీ అధిపతి ద్వికోరిటా కర్నావతి అన్నారు. నైరుతి మలుకులోని వాటువే గ్రామంలోని ఇళ్లు, కమ్యూనిటీ భవనాలకు నష్టం వాటిల్లినట్లు జాతీయ విపత్తు నివారణ సంస్థ తెలిపింది. ప్రాణనష్టం జరిగినట్లు ఎలాంటి సమాచారం లేదు. అయితే నివాసాలు, భవనాలు దెబ్బతిన్నట్లు తెలిసింది. డార్విన్ నగరంతో సహా ఉత్తర ఆస్ట్రేలియాలో 1,000 మందికిపైగా ప్రజలు భూకంపం అనుభూతి చెందినట్లు జియోసైన్స్ ఆస్ట్రేలియా తెలిపింది. జాయింట్ ఆస్ట్రేలియా సునామీ హెచ్చరిక కేంద్రం ఈ భూకంపం ప్రధాన భూభాగానికి లేదా ఏదైనా ద్వీపాలు లేదా భూభాగాలకు సునామీ ముప్పు లేదని పేర్కొం ది. కాగా ఇండోనేషియా తరచుగా భూకంపాలతో వణుకుతుంది. పంచం లోని భూకంపం, అగ్నిపర్వత కార్యకలాపాలు చాలా వరకు సంభవించే పసిఫిక్ మహా సముద్రం చుట్టూ భూకంప లోపాల ఆర్క్ అయిన పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్ అని పడుతుంది. గత యేడాది నవంబర్‌లో ఇండోనేషియాలోని ప్రధాన ద్వీపంలో సంభవించిన శక్తివంతమైన భూకంపం వల్ల 162 మంది మం ణించారు, వందలాది మంది గాయపడ్డారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 121, మృతి ఒకరు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,80,215

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి10:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 121 కేసులు నమోదయ్యాయి. ఒకరు మృతి. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,80,094 215కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,47,174మంది కోలుకోగా 2319మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,722కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,820కి చేరగా, 79,88,275 మంది వరకు కోలుకున్నారు. 1,48,418మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,28,929కి చేరింది. అందులో 67,56,016మంది కోలుకున్నారు. 71,567మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,317 చేరింది. అందులో 40,31,805మంది కోలుకున్నారు. 40,308మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,94,515కి చేరింది. అందులో 35,56,407 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.



# పంజాబ్‌లో భారత్ జోడోయాత్ర బహిష్కరణకు బిజెపి పిలుపు

**చండీగఢ్, జనవరి 10:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రను బహిష్కరించాలని పంజాబ్ ప్రజలకు బిజెపి పిలుపునిచ్చింది. సిక్కు వ్యతిరేక, పంజాబ్ వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ ఇంకా విడిచిపెట్టలేదని ఆరోపించింది. బిజెపి జాతీయ అధికార ప్రతినిధి జైవీర్‌షెర్గిల్ మంగళవారం ఓ ప్రకటనలో ఈ పిలుపునిచ్చారు. సిక్కుల మనోభావాలను బిజెపి గౌరవిస్తుందని ఆయన అన్నారు. సిక్కుల అమరత్వ దినోత్సవం డిసెంబర్ 26నే వీర్‌బాల్ దివస్‌ను బిజెపి అంకితభావంతో నిర్వహిస్తుందని షెర్గిల్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. 1984లో సిక్కులపై దాడులకు పాల్పడినవారికి కాంగ్రెస్ బహిరంగంగానే కిరీటాలు పెడుతోందని, అదే ఆ పార్టీ నిజ స్వరూపమని ఆయన విమర్శించారు. 1984, అక్టోబర్ 31న ఇందిరాగాంధీ హత్యానంతరం ఢిల్లీలో సిక్కులపై దాడులు జరిగిన విషయం గమనార్హం. అందుకు కాంగ్రెస్ అధినేత్రి ఓ సందర్భంగా సిక్కులకు క్షమాపణ తెలియజేశారు కూడా.

## 16,17 తేదీల్లో బిజెపి జాతీయ కార్యవర్గ సమావేశాలు


## ఎజెండాపై జాతీయ కార్యదర్శులతో చర్చించిన జెపి నడ్డా

న్యూఢిల్లీ, జనవరి 10: బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా అధ్యక్షతన పార్టీ జాతీయ కార్యదర్శులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఢిల్లీలోని బిజెపి ప్రధాన కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. జనవరి 16, 17 తేదీల్లో జరగనున్న జాతీయ కార్యవర్గ సమావేశాల ఎజెండా ఖరారు చేయడంతోపాటు పలు కీలక అంశాలపై ఈ సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది. ఈ యేడాది పలు రాష్ట్రాల అసెంబ్లీలకు జరగనున్న ఎన్నికలతోపాటు, పార్టీలో సంస్థాగతంగా చేపట్టాల్సిన మార్పులపై వ్యూహ రచన చేయనున్నారు. జి 20కి భారత్ అధ్యక్షత వహిస్తున్న అంశంపైనా చర్చించనున్నారు. జాతీయ కార్యవర్గ సమావేశాలకు ప్రధాని మోడీతోపాటు పార్టీ సీనియర్ నేతలు హాజరు కానున్నారు.

# రూ.28 కోట్ల విలటువైన కొకైన్ పట్టివేత

## ఓ మహిళ కోరికతో డ్రగ్ తెచ్చానన్న నిందితుడు

**ముంబయి, జనవరి 10:** రూ.28 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలను తరలించేందుకు యత్నించిన ఓ ప్రయాణీకుడిని ముంబయి విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. లగేజీ బ్యాగ్‌లో దాచిన 2.81 కిలోల కొకైన్‌ను



అధికారులు తమ తనిఖీల్లో భాగంగా గుర్తించారు. ఓ మహిళ హనీట్రాప్‌లో పడి ఆ ప్రయాణీకుడు ఈ డ్రగ్స్‌ను దేశానికి తీసుకొచ్చినట్లు దర్యాప్తులో తేలింది. నైనిటాల్‌కు చెందిన ఆ వ్యక్తి ఇటీవల ఇథియోపియాలోని అద్దిస్ అబాబా నుంచి ముంబయికి వచ్చాడు. ఎయిర్‌పోర్టులో అతడి బ్యాగును తనిఖీ చేయగా 2.81 కిలోల కొకైన్ బయటపడింది. కొకైన్‌ను బ్యాగులో పెట్టి ఆపైన దుస్తులతో కవర్ చేశాడు. పట్టుబడ్డ కొకైన్ విలువ రూ.28.10 కోట్లు ఉంటుందని అంచనా. సోషల్ మీడియా ద్వారా పరిచయమైన ఓ మహిళ ఉద్యోగం ఇప్పిస్తానంటూ నమ్మబలికిందని దర్యాప్తు అధికారులకు నిందితుడు తెలిపాడు. ఆమె కోరిక మేరకే కొకైన్‌ను తీసుకొచ్చానని వివరించాడు. దీనిపై దర్యాప్తు కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. ఈ ఏడాది ముంబయ ఎయిర్ పోర్టులో మాదకద్రవ్యాలు పట్టుబడటం ఇది మూడోసారి. శుక్రవారం భారత్‌కు చెందిన ఓ ప్రయాణీకుడు అద్దిస్ అబాబా నుంచి 1.59 కిలోల కొకైన్‌తో పట్టుబడ్డాడు. దీని విలువ రూ.15.96 కోట్లు. కాగా, జనవరి 4న నైరోబీ నుంచి వచ్చిన మరో భారత ప్రయాణీకుడు 4.47 కిలోల హెరాయిన్‌తో పట్టుబడ్డాడు. దీని విలువ రూ.31.29 కోట్లు. వీటితోపాటు 13.73 కిలోల బంగారం, రూ.కోటిన్నర విలువ చేసే విదేశీ కరెన్సీని కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు.

# బలవంతపు మత మార్పిడులపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, జనవరి 10:** బలవంతపు మత మార్పిడులపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మత మార్పిడి అనేది రాజకీయ రంగు పులుముకోకూడదని తీవ్రమైన సమస్య అని గమనించింది. మోసపూరిత మత మార్పిడులను నియంత్రించేందుకు కఠిన చర్యలు తీసుకునేలా కేంద్రానికి, రాష్ట్రాలకు దిశానిర్దేశం చేయాలని దాఖలైన పిటిషన్‌పై భారత అటార్నీ జనరల్ సాయాన్ని కోరింది. బెదిరించి, మోసపూరిత చర్యలు, ఆర్థిక బహుమతులు, ఇతర ప్రయోజనాలతో ప్రలోభపెట్టడం ద్వారా జరిపే మత మార్పిడులకు చెక్ పెట్టాలని దాఖలైన పిటిషన్‌ను జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ సిటి రవికుమార్‌తో కూడిన బెంచ్ విచారిస్తోంది. న్యాయవాది అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ ఈ పిటిషన్ వేశారు. పిటిషన్ విచారణకు హాజరుకావాలని అటార్నీ జనరల్ వెంకటరమణిని ధర్మాసనం కోరింది. ప్రలోభపెట్టి, బలవంతంగా, ఇతర మార్గాల ద్వారా మత మార్పిడులు జరుగుతున్నట్లయితే, ఏం చేయాలి? దిద్దుబాటు చర్యలు ఏమిటీ? అని ప్రశ్నించింది. విచారణ ప్రారంభ ప్రారంభంలో ఈ పిటిషన్ రాజకీయ ప్రేరేపితమైనదని తమిళ నాడు తరపున వాది స్తున్న సీనియర్ న్యాయవాది విల్సన్ అన్నారు. అయితే దీనిపై కోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇది కేవలం ఒక రాష్ట్రానికి సంబంధించిన విషయం మాత్రమే కాదని, దీన్ని రాజకీయం చేయొద్దని సూచించింది. బలవంతపు మత మార్పిడులు దేశవ్యాప్త సమస్య అని,



ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని పిటిషనర్ కోరారు. బెదిరించి, ఆర్థిక ప్రయోజనాల ఆశ చూపించి చేసే మత మార్పిడులను నియంత్రించడంపై లా కమిషన్ ఒక నివేదికలను, బిల్లును రూపొందించేలా చూడాలని పిటిషనర్ కోరారు. దీనిపై ఫిబ్రవరి 7న తదుపరి విచారణ జరగనుంది. కాగా బలవంతపు మత మార్పిడి జాతీయ భద్రతకు ప్రమాదకరమే కాకుండా పౌరుల మత స్వేచ్ఛకు భంగం కలిగించవచ్చునని ఇటీ వల అత్యున్నత న్యాయ స్థానం పేర్కొంది. ఇలాంటి తీవ్రమైన సమ స్యను పరిష్క రించడానికి కేంద్రం జోక్యం చేసుకోవాలని, ఆ దిశగా నిజాయతీగా ప్రయతించాలని కోరింది. మోసం, ప్రలోభాలు, బెదిరింపుల ద్వారా తమ మార్పిడిని ఆపకపోతే చాలా క్లిష్ట పరిస్థితి తలెత్తుతుందని కోర్టు హెచ్చరించింది.

# తమిళనాడు గవర్నర్‌పై డిఎంకె యుద్ధం




## గెట్ అవుట్ రవి పేరుతో సంచలన పోస్టర్లు

**చెన్నై, జనవరి 10:** తమిళనాడులో గవర్నర్ అండ్ సిఎం మధ్య సాగుతోన్న కోల్డ్ వార్ బరస్ట్ అయింది. అసెంబ్లీ వేదికగా గవర్నర్ వర్సెస్ సిఎం ఫైట్ కాకరేపుతోంది. రాజ్‌భవన్ అండ్ సెక్రటేరియట్ మధ్య గ్యాప్ రోజురోజుకీ పెరిగిపోతోంది. పరిస్థితి ఎంతవరకూ వచ్చిందంటే అసెంబ్లీలో ప్రసంగాన్ని మధ్యలో ఆపేసి గవర్నర్ వెళ్లిపోయేంతగా. అవును తమిళనాడు అసెంబ్లీ సాక్షిగా గవర్నర్ రవి, సిఎం స్టాలిన్ మధ్య రచ్చ జరిగింది. ప్రభుత్వం ఇచ్చిన ప్రసంగం కాకుండా ఇతర అంశాలను గవర్నర్ ప్రస్తావించారంటూ డిఎంకె కూటమి ఎమ్మెల్యేలు సభలో ఆందోళనకు దిగారు. దాంతో ప్రసంగాన్ని మధ్యలోనే ఆపేసి వెళ్లిపోయారు గవర్నర్ రవి. అసెంబ్లీలో గవర్నర్ రవి ప్రసంగాన్ని డిఎంకెతో సహా మిత్రపక్ష ఎమ్మెల్యేలు అడ్డుకున్నారు. లౌకికవాదంతో పాటు పెరియార్, అంబేద్కర్, కె.కామరాజ్, సిఎన్ అన్నాదురై, కరుణానిధి లాంటి ప్రముఖ పేర్లను ప్రస్తావించకుండా గవర్నర్ ప్రసంగించడం అభ్యంతరం తెలిపారు. తమిళనాడు పేరును తమిళగం అని మార్చాలన్న గవర్నర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. కావాలనే తమిళ ప్రజలను గవర్నర్ కించపరుస్తున్నారని ఆరోపించారు డిఎంకె సభ్యులు. తమిళనాడు చరిత్రను వక్రీకరించి పుస్తకాలు రాశారని, వాటిని సవరించాల్సిన అసవరం ఉందన్నారు గవర్నర్ రవి. తమిళనాడు అంటే ద్రవిడుల భూమి ఉన్న ప్రచారం జరిగిందని, కానీ ఆ పేరు తమిళగం అని మార్చాలన్నారు. దీనిపై సిఎం స్టాలిన్‌తోపాటు డిఎంకె సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేల తీరును నిరసిస్తూ తన ప్రసంగాన్ని ఆపేసి వెళ్లిపోయారు గవర్నర్ రవి. దాంతో రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంచేసిన ప్రసంగాన్ని మాత్రమే రికార్డు చేయాలంటూ సిఎం స్టాలిన్ స్పీకర్‌ను కోరారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వ ప్రసంగాన్ని యథావిధిగా ఉంచాలంటూ అసెంబ్లీ తీర్మానాన్ని కూడా సభ ఆమోదించింది. అయితే గవర్నర్ ప్రసంగం కొనసాగుతున్నంతసేపు, అధికార సభ్యుల నినాదాలతో దద్దరిల్లిపోయింది తమిళనాడు అసెంబ్లీ. బిజెపి, ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలను ఇక్కడ రుద్దొద్దు, దయచేసి తమిళనాడు వదిలి వెళ్లిపోండి అంటూ నినదాలు చేశారు డిఎంకె అండ్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు. ఇదిలా ఉండగా, గవర్నర్ వ్యవహారం శృతిమించిందంటూ ఆగ్ర హం వ్యక్తంచేస్తోన్న డిఎంకె నేతలు, ఊహించని విధంగా గెట్ అవుట్ రవి అంటూ ప్రచారం చేస్తున్నారు. గవర్నర్‌కు వ్యతిరేకంగా గెట్ అవుట్ రవి అంటూ తమిళ నాడు వ్యాప్తంగా పోస్టర్లు అంటించారు. సోషల్ మీడియా ప్లాట్ ఫారమ్‌లలోనూ ఇదే స్లోగన్‌తో హ్యాష్‌ట్యాగ్ క్రియేట్ చేసి ట్రెండ్‌చేస్తున్నారు. దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది.

# కొవిడ్ రూల్స్ సడలించిన సౌదీ అరేబియా

**రియాద్, జనవరి 10:** ప్రపంచం నలుమూలల నుంచి హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు గుడ్‌న్యూస్. ఈ యేడాది హజ్ యాత్రకు వచ్చే యాత్రికుల సంఖ్యపై ఎలాంటి పరిమితి ఉండదని సౌదీ అరేబియా ప్రకటించింది. దేశ హజ్, ఉమ్రా మంత్రి తౌఫిక్ అల్-రబియా మాట్లాడుతూ, ఈ సంవత్సరం హజ్ యాత్రికుల సంఖ్య, వయోపరిమితి పరిమితులను తొలగిస్తున్నట్లుగా ప్రకటించింది. కరోనా మహమ్మారికి ముందు సంవత్సరాల్లో హజ్ యాత్రికుల సంఖ్య ఎక్కువగా ఉన్నందున, ఈ సంవత్సరం కూడా ఎక్కువ మంది వస్తారని భావిస్తున్నట్లుగా తెలిపారు. 2019లో తీర్థయాత్రలో సుమారు 2.5 మిలియన్ల మంది పాల్గొన్నట్లు తెలిపారు. కరోనా ఆంక్షల కారణంగా తర్వాతి సంవత్సరాల్లో సంఖ్య తగ్గిందన్నారు. ఆ తర్వాత కర్ఫ్యూ సడలింపు తర్వాత వారి సంఖ్య క్రమంగా పెరుగుతోందన్నారు. అయితే ఈ యేడాది హజ్ యాత్రికులకు వయోపరిమితి లేదన్నారు. ఈ వివరాలను సౌదీ అరేబియా హజ్, ఉమ్రా మంత్రిత్వ శాఖ ట్వీట్ ద్వారా ఈ వివరాలను వెల్లడించింది. దీంతో భారత్‌లో కూడా హజ్ యాత్రికుల కోసం నిబంధనలను విడుదల చేసింది. అందులో తీర్థయాత్ర దరఖాస్తు ప్రయాణం జులై మధ్య వరకు చేసుకోవచ్చని తెలిపింది. ఇందుకోసం జాతీయ లేదా నివాస ధృవీకరణ పత్రాలను కలిగి



ఉండాలి. కరోనా వ్యాక్సినేషన్‌కు సంబంధించిన రుజువు తప్పనిసరిగా ఉండాలి. అదనంగా వారు పవిత్ర స్థలాలను సందర్శించడానికి కనీసం 10 రోజుల ముందు ఎసివైడబ్ల్యూ క్వాడ్రపుల్ మెనింజైటిస్ వ్యాక్సినేషన్ సర్టిఫికేట్‌ను తీసుకెళ్లాలని సూచించింది.

## మెట్రో పిల్లర్ కూలి తల్లి, కుమారుడి మృతి

**బెంగళూరు, జనవరి 10:** కర్ణాటక రాజధాని బెంగళూరులో విషాదం చోటు చేసుకుంది. నిర్మాణంలో ఉన్న మెట్రో పిల్లర్ కూలి ఇద్దరు మృతి చెందారు. నగవర ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, ద్విచక్రవాహనంపై వెళ్తోన్న కుటుంబ సభ్యులపై నిర్మాణంలో ఉన్న ఇనుప రాడ్డులతో ఉన్న పిల్లర్ జారిపడింది. దాంతో వారు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ఘటనలో తల్లి, మూడేళ్ల కుమారుడు మృతి చెందగా, తండ్రి, కుమార్తె తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం వారిద్దరిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సహాయచర్యలు కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు. కొద్దిరోజుల క్రితం మహారాష్ట్రలో కూడా ఈ తరహా ఘటన ఒకటి చోటు చేసుకుంది.



## సెర్బియా కంపెనీలో సోనాకు వాటాలు

**ముంబై, జనవరి 10:** ఆటో విడిభాగాల తయారీ సంస్థ సోనా బిఎల్‌డబ్ల్యూ ప్రెసిషన్ ఫోర్జింగ్స్ (సోనా కామ్‌స్టార్) తాజాగా సెర్బియాకు చెందిన నోవెలిక్‌లో 54శాతం వాటాలు కొనుగోలు చేసింది. ఈ డీల్ విలువ 40.5మిలియన్ యూరోలు అంటే దాదాపు రూ.356 కోట్లు. అధునాతన డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్స్ సెన్సార్స్ మార్కెట్లోకి ప్రవేశించేందుకు ఇది ఉపయోగపడనుంది. ఆటోమోటివ్ పరిశ్రమలో అత్యంత వేగంగా ఎదుగుతున్న ఈ విభాగం 2030 నాటికి 43 బిలియన్ డాలర్ల స్థాయికి చేరుతుందన్న అంచనాలున్నాయి. వాటాల కొనుగోలు డీల్ 2023 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయని సోనా కామ్‌స్టార్ ఎడి వివేక్ విక్రమ్ సింగ్ తెలిపారు.

# ఆసుపత్రిలో చేరిన బొల్సొనారో

**ఒర్లాండో, జనవరి 10:** బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సొనారో అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరారు. అమెరికాలోని ఫ్లోరిడాలో ఓ ఆసుపత్రి బెడ్‌పై ఉన్న ఫొటోను ఆయన ట్విట్టర్‌లో షేర్ చేశారు. బ్రెజిల్‌లో బోల్సొనారో మద్దతుదారులు అరాచకం సృష్టించిన మరుసటి రోజు ఈ పరిణామం చోటు చేసుకోవడం విశేషం. కడుపునొప్పితో ఆయన ఆసుపత్రిలో చేరినట్లు సతీమణి మిషెల్ వెల్లడించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి మెరుగ్గానే ఉందని కుటుంబ వర్గాలు వెల్లడించాయి. 2018 ఎన్నికల సమయంలో బోల్సొనారో కత్తిపోట్లకు గురయ్యారు. ఆ దాడిలో ఆయన మృత్యువు అంచు వరకు వెళ్లి ప్రాణాలతో బయటపడ్డారు. ఆ తర్వాత కొన్ని శస్త్రచికిత్సలు జరిగాయి. ఆ దాడి కారణంగా ఇప్పటికీ ఆయన కడుపునొప్పితో బాధపడుతున్నారు. ఆది కూడా కడుపులో నొప్పి రావడంతో ఒర్లాండోలోని ఆసుపత్రిలో చేరానని బోల్సొనారో తెలిపారు. తన క్షేమం కోసం ప్రార్థించిన వారికి కృతజ్ఞతలంటూ ట్వీట్ చేశారు. కాగా, బ్రెజిల్ రాజధాని బ్రసీలియాలో బోల్సొనారో తెలిపారు. తన క్షేమం కోసం ప్రార్థించిన వారికి కృతజ్ఞతలంటూ ట్వీట్ చేశారు. కాగా బ్రెజిల్ రాజధాని బ్రసీలియాలో బోల్సొనారో మద్దతుదారులు ఆదివారం



హింసాత్మక అల్లర్లకు పాల్పడిన విషయం విదితమే. ఇటీవల జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో బోల్సొనారో ఓటమిని వ్యతిరేకిస్తున్న నిరసనకారులు, దేశ అధికార కేంద్రాలైన నేషనల్ కాంగ్రెస్, సుప్రీంకోర్టు, అధ్యక్ష భవనాలను ముట్టడించారు. భద్రతా వలయాలను ఛేదించుకుని కీలక భవనాల్లోకి చొరబడి అక్కడి సామగ్రిని ధ్వంసం చేశారు. భద్రతా దళాలు బాష్పవాయువు ప్రయోగించి ఆందోళనకారులను చెదరగొట్టారు.



## జోషీమఠ్‌పై సుప్రీంకోర్టులో 16న విచారణ

### ప్రతిదానికీ మా వద్దకు రావొద్దు

### చీఫ్‌జస్టిస్ చంద్రచూడ్

**న్యూఢిల్లీ, జనవరి 10:** జోషీమంఠ్‌పై అత్యవసరంగా విచారణ చేపట్టాలంటూ సుప్రీంకోర్టులో దాఖలైన పిల్‌పై చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహ ధర్మాసనం మంగళవారం వాదనలు విన్నది. అయితే, దీనిపై అత్యవసరంగా విచారణ జరిపేందుకు నిరాకరించిన కోర్టు 16వ తేదీకి వాయిదా వేసింది. ఈ దేశంలో ప్రతిదీ ముఖ్యమైందే. అందువల్ల ప్రతిదానికీ కోర్టు దాకా రావాల్సిన అవసరంలేదు. అక్కడ ప్రజలు ఎన్నుకున్న వ్యవస్థలు ఉన్నాయి. వారి పరిధిలో వారు చేయగలర్ను అని చీఫ్ జస్టిస్ వ్యాఖ్యానించారు. తక్షణం అక్కడి ప్రజలకు ఉపశమనం కలిగించాల్సి ఉన్నందున వెంటనే తాము దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యం(పిల్)పై విచారణ చేపట్టాలంటూ పిటిషన్‌దారు తరపు న్యాయవాది పరమేశ్వర్‌నాథ్ మిశ్రా కోరగా చీఫ్ జస్టిస్ ఈ వ్యాఖ్యలు చేశారు. జోషీమఠ్ ఘటనను జాతీయ విపత్తుగా ప్రకటించాలని, అక్కడి బాధితులకు పరిహారం, ఆర్థిక సాయం అందించాలని అవిముక్తేశ్వరానంద సరస్వతి ఈ పిల్ దాఖలు చేశారు. పెద్దసంఖ్యలో ఆ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసినందున ఈ విపత్తు సంభవించిందని సరస్వతి తన పిల్‌లో పేర్కొన్నారు.

### మరో పట్టణంలోనూ 50 ఇళ్లకు పగుళ్లు

### వణికిపోతున్న చమోలీ జిల్లావాసులు

**చమోలీ, జనవరి 10:** భూమి కుంగిపోవడం, ఇళ్లు, రోడ్లు పగుళ్లు పారడం జోషీమఠ్‌కే పరిమితం కాదని, ఉత్తరాఖండ్‌లోని మరికొన్ని ప్రాంతాల్లోనూ ఆందోళనకర పరిస్థితి ఉన్నట్లు తెలుస్తోంది. తాజాగా చమోలీ జిల్లాలోని కర్ణప్రయాగ్ పట్టణంలోనూ అలాంటి పరిస్థితి నెలకొన్నదని స్థానికులు తెలిపారు. ఈ పట్టణంలోని బహుగుణనగర్‌లోని 50 ఇళ్లు బీటలు పారాయి. దాంతో, స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

ప్రభుత్వం స్పందించి తమకు తక్షణం సాయం చేయాలని బాధితులు కోరుతున్నారు. బహుగుణనగర్‌లోని పలు కుటుంబాలకు చెందినవారు ఇప్పటికే తమ ఇళ్లను ఖాళీ చేసి బంధువుల ఇళ్లల్లో తలదాచుకుంటున్నారు.

## మాస్కో-గోవా విమానానికి బాంబు బెదరింపు

## జామ్‌నగర్ ఎయిర్‌పోర్టులో అత్యవసరంగా దించివేత

**జామ్‌నగర్, జనవరి 10:** గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో రష్యన్ విమానం అత్యవసరంగా దిగింది. మాస్కో నుంచి బయలుదేరిన అజూర్ ఏయిర్ అంతర్జాతీయ విమానాన్ని బాంబు బెదరింపు కారణంగా సోమవారం సాయంత్రం గుజరాత్‌లోని జామ్‌నగర్ విమానాశ్రయంలో అత్యవసరంగా దించారని విమానాశ్రయ అధికారి ఒకరు చెప్పారు. ఆ తర్వాత తన గమ్యస్థానమైన గోవాకు మంగళవారం మధ్యాహ్నం చేరుకుందని ఆయన అన్నారు. ఈ అంతర్జాతీయ విమానం అత్యవసరంగా దిగిన 15 గంటల తర్వాత జామ్‌నగర్ విమానాశ్రయం నుంచి మంగళవారం మధ్యాహ్నం బయలుదేరి ఓ గంట తర్వాత గోవాలోని డాబోలిమ్ విమానాశ్రయంలో దిగిందని విమానాశ్రయానికి చెందిన సీనియర్ అధికారి ఒకరు చెప్పారు. అంతకుముందు.. మాస్కో



నుంచి గోవాకు వెళ్లాల్సిన ఈ అంతర్జాతీయ విమానంలో క్షుణ్ణంగా పరిశీలించిన జాతీయ భద్రతా సిబ్బంది (ఎన్ఎస్‌జి)కి అందులో అనుమానాస్పదంగా ఏమి కనిపించలేదు. విమానంలో బాంబు ఉందన్న బెదరింపు విషయం గురించి గోవా ఎటిసి చెప్పడంతో దాన్ని గుజరాత్‌లోని జామ్‌నగర్ విమానాశ్రయానికి మళ్లించారని జామ్‌నగర్ విమానాశ్రయ డైరెక్టర్ తెలిపారు. ఈ విమానంలో 236 మంది ప్రయాణికులు, 8 మంది విమాన సిబ్బంది ఉన్నారు. దాంతో ఈ విమానాశ్రయంలో అత్యవసరంగా దిగిన మాస్కో-గోవా చార్టెడ్ విమానంలో జాతీయ భద్రతా సిబ్బంది అణువణువూ గాలించారని జామ్‌నగర్ విమానాశ్రయ డైరెక్టర్ తెలిపారు. అయితే ఆ విమానంలో ఎటువంటి అనుమానస్పదమైన వస్తువేదీ వారికి కనిపించలేదన్నారు. వాస్తవానికి ఈ విమానం మంగళవారం ఉదయం 10-30 గంటల నుంచి 11 గంటల మధ్య చేరుకోవాల్సి ఉండిందని, బాంబు బెదరింపు దృష్ట్యా ప్రయాణికులందరి సామాన్ల బ్యాగులను తనిఖీ చేశారని ఆయన అన్నారు.

# రాహుల్ జోడో యాత్ర భద్రతకు పంజాబ్ పోలీసుల ప్రత్యేక దళం

**ఛండీగఢ్, జనవరి 10:** కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్ జోడో యాత్ర భద్రత విషయంలో ప్రతిపక్ష, అధికార పక్షాల మధ్య వివాదం నెలకొంది. రాహుల్ భద్రత విషయంలో కేంద్రం రాజీపడుతోందని కాంగ్రెస్ ఆరోపించింది. ఢిల్లీలో భద్రతా ఉల్లంఘనలు జరిగాయంటూ కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు లేఖ రాసింది. అయితే నిబంధనల ప్రకారం భద్రత ఇస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వ అధికారులు చెప్పారు. ప్రస్తుతం హర్యానాలో కొనసాగుతున్న రాహుల్ యాత్ర తదుపరి సున్నితమైన పంజాబ్ రాష్ట్రంలోకి ప్రవేశించనుంది. పంజాబ్ మీదుగా ఆయన ఎనిమిది రోజుల పాటు పాదయాత్ర చేస్తారు. ఈ నేపథ్యంలో యాత్ర సజావుగా సాగేలా పంజాబ్ పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. యాత్ర అంతటా విధుల్లో ఉండే ఎడిజిపి ర్యాంక్ అధికారి, ఎఐజి ర్యాంక్ అధికారితో ప్రత్యేక దళాన్ని ఏర్పాటు చేసినట్లు పంజాబ్ ఇన్స్‌పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఐజిపి) సుఖ్‌చైన్ గిల్ తెలిపారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రకు ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేశాం. ఎడిజిపి ఎస్ఎస్ శ్రీవాస్తవ పర్యవేక్షణ అధికారిగా ఉంటారన్నారు.

# నవ చండీయాగానికి హాజరైన చంద్రబాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 10:** ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో నిర్వహించిన దశ మహావిద్యాపూర్వక నవ చండీయాగానికి టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. తెలంగాణ టిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో వేదపండితులు ఈ యాగం జరిపించారు. తెలంగాణ టిడిపికి చెందిన రావుల చంద్రశేఖర్‌రెడ్డి, అరవింద్ కుమార్‌గౌడ్, నర్సిరెడ్డితో పాటు ఇతర ముఖ్య నాయకులు కూడా ఈ యాగంలో పాల్గొన్నారు. టిడిపి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని, అవరోధాలు తొలగిపోవాలని ఈ యాగం నిర్వహిస్తున్నట్లు పార్టీ వర్గాలు ప్రకటించాయి.



### నిజామాబాద్‌లో త్వరలో టిడిపి బహిరంగ సభ

నిజామాబాద్‌లో బహిరంగ సభకు తెలంగాణ తెలుగుదేశం పార్టీ సిద్ధమవుతోందని, సభ నిర్వహణ తేదీ త్వరలో ప్రకటిస్తామని టిటిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో చండీయాగం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కుప్పంలో చంద్రబాబును అడ్డుకోవడం హేయమైన చర్య అని, ప్రతిపక్ష నేత పట్ల ఏపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ఖండిస్తున్నామన్నారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నామని, బస్సు యాత్ర ద్వారా ప్రజల్లోకి వెళ్లి ఎన్నికలకు సిద్ధమవుతామని జ్ఞానేశ్వర్ స్పష్టం చేశారు.

# ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట

## వారి శ్రేయస్సే సిఎం లక్ష్యం : మంత్రి హరీశ్‌రావు

**చేర్యాల, జనవరి 10, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజారోగ్యానికి బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిం దని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. చేర్యాల మున్సిపాలిటీ పరిధిలో ఐదో వార్డులో బిడి కాలనిలో నూతనంగా రూ.8 కోట్ల 70 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన 30 పడకల ఆస్పత్రికి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దాయకర్ రావు, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డిలతో కలసి రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు మంగళవారం శంఖుస్థాపన చేశారు. అనంతరం నత్త నడక సాగుతున్న ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ నిర్మాణ కాంప్లెక్స్ పరిశీలించారు. అంతకు ముందు గుర్జకుంట గ్రామంలో ఇటీవలే హత్యకు గురైన చేర్యాల జడ్పిటిసి శెట్టి మల్లేషం కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సే సిఎం కేసిఆర్ లక్ష్యం పనిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందన్నారు. రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరుకలసి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి ఛైర్ పర్సన్ వేలేటి రోజారాధాకృష్ణ శర్మ, మున్సిపల్ ఛైర్ పర్సన్ అంకుంగారి స్వరూపరాణిశ్రీధర్ రెడ్డి, ఎంపిపి ఉల్లంపల్లి కర్ణాకర్, వైస్ ఛైర్మన్ తాండ్ర నవీణ్ రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, ఏమ్మిసి ఛైర్మన్ సుంకరి మల్లేషం, వౌస్ చైర్మన్ పుర్మ వెంకట్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెడతల ఎల్లా రెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ముస్త్యాల బాల నర్సయ్య, యూత్ నాయకులు శివగారి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



30 పడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేసిన మంత్రి హరీశ్‌రావు

# సోషల్ మీడియా చైతన్యపర్చేలా ఉండాలి

**ప్రజలను తప్పదోవ పట్టించే వారి కుయుక్తులను తిప్పికొడదాం: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని**

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** సోషల్ మీడియా అనేది ప్రజలను చైతన్యపర్చే వేదికగా నిలవాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. సీపీఐ సోషల్ మీడియా రాష్ట్ర సమావేశం మంగళవారం హిమాయత్‌నగర్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయమైన మగ్ధూమ్ భవన్‌లో జరిగింది. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అధ్యక్షతన సమావేశం జరగగా.. రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజల జీవన పరిణామ క్రమంలో టెక్నాలజీ పాత్ర కీలకంగా ఉందని సాంబశివరావు అన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థ సృష్టించిన సమాచార మాధ్యమాలతో సమాజానికి మంచితోపాటు చెడుకులోనయ్యే అవకాశం ఉందన్నారు. టెక్నాలజీ యువతపై తీవ్ర ప్రభావం పడుతుందనీ అన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధి చెందిన టెక్నాలజీని సమాజ మార్పుకు ఉపయోగించాలని నేటి ఆధునిక సమాజంలో సోషల్ మీడియా తీవ్రమైన ప్రభావాన్ని చూపెడుతుందన్నారు. సోషల్ మీడియా ద్వారా సమాజానికి ఉపయోగపడే విధంగా నేటి యువత రాజకీయ చైతన్యాన్ని పెంపొందించుకోవాలని కూనంనేని పిలుపునిచ్చారు. కొంత మంది సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాన్ని నిర్వహిస్తూ సమాజాన్ని, యువతను పక్కదారి పట్టిస్తున్నా్రని, కొన్ని రాజకీయ పార్టీలు సైతం సోషల్ మీడియా వేదికగా సమాజాన్ని పక్కదారి పట్టించే విధంగా తప్పుడు ప్రచారాలు నిర్వహిస్తున్నాయన్నారు. అటువంటి వారి కుయుక్తుల నుంచి ప్రజలను చైతన్యవంతం చేసే బాధ్యతలను సోషల్ మీడియా సభ్యులు స్వీకరించాలన్నారు. సోషల్ మీడియాను వేదికగా చేసుకొని రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కార దిశగా కృషి చేయాలని కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ దృష్టికి సినీకార్మికుల సమస్యలు, చిత్రపురి అక్రమాలు

## ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ అనిల్

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** సినీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, చిత్రపురి కాలనీ అక్రమాలను గూర్చి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎఫ్‌డిసి) ఛైర్మన్ అనిల్ కుర్మాచలం హామీ ఇచ్చారు. తెలంగాణ సినీ కార్మిక సంఘాల సర్వసభ్య సమావేశం హైదరాబాద్‌లో జరిగింది.

ఈ సందర్భంగా సినీ కార్మిక సంఘాల నేతలు తమ సమస్యలను గూర్చి ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమలో జరుగుతున్న పరిణామాలు, తెలంగాణ సినిమా కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గూర్చి వివరించారు. ముఖ్యంగా చిత్రపురి కాలనీలో గృహాల కేటాయింపు విషయంలో జరిగిన అక్రమాలను గూర్చి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. చిత్రపురి కాలనీలో ఇంకా మిగిలిన 13.50 ఎకరాల స్థలం తెలంగాణ సినిమా కార్మికులకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎఫ్‌డిసి ఛైర్మన్ అనిల్ చిత్ర పరిశ్రమకు చెందిన పలు అంశాలపై మాట్లాడుతూ వాటన్నింటిపై రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడిపరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు.

ఈ విషయంలో తెలంగాణ సినిమా కార్మికులకు న్యాయం జరిగేలా చూస్తానని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ జనరల్ సెక్రటరీ అనుపమ్‌రెడ్డి, తెలంగాణ సినిమా ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ వద్దే కరుణాకర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ హెచ్ మూర్తి, తెలంగాణ సినిమా అండ్ టీవీ స్టిల్ ఫొటోగ్రాఫర్స్ యూనియన్ ప్రెసిడెంట్ కర్ణకోట వెంకటేష్, వైస్ ప్రెసిడెంట్ బోగ చంద్రశేఖర్, ట్రెజరర్ యాస అరుణ్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ అవలూరు రవీందర్, వాటికి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పిహెచ్‌డి సబ్‌మిషన్‌కు యేడాది గడువు పెంచాలి

## ప్రొఫెసర్ హరగోపాల్

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** వివిధ కారణాలతో పిహెచ్‌డి సబ్మిషన్‌కు దూరంగా ఉన్న విద్యార్థులకు మరోఏడాది గడువు ఇవ్వాలని ప్రొఫెసర్లు,హరగోపాల్, ముత్తయ్యలు కోరారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఓయూ పిహెచ్‌డి ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పిహెచ్‌డి విద్యార్థులది న్యాయమైన డిమాండ్ అన్నారు. విసి ఏకపక్ష నిర్ణయం తీసుకోవడంతో ఎంతో మంది




సమావేశంలో మాట్లాడుతున్న హరగోపాల్, ముత్తయ్య తదితరులు

పిహెచ్‌డి విద్యార్థులు భవిష్యత్ అంధకారంలో వెళ్ళిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇలాంటి నిబంధన లేదని విద్యార్థులు వెసులుబాటును బట్టి పిహెచ్‌డి సబ్మిషన్ చేయించుకునే అవకాశం ఉందన్నారు.

సుమారు 75శాతం పూర్తి చేసుకున్న విద్యార్థులు విసి నిర్ణ యంతో వారి భవిష్యత్ అందకారంలోకి వెళ్లిపోతుందన్నారు. కరోనా కాలలో చదవులకు దూరమైన విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని నిబంధనలు ఉపసంహరించుకుని మరో ఏడాది అవకాశం కల్పించి వారి భవిష్యత్‌కు బాటలు వేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈసమావేశంలో ఓయూ పిహెచ్‌డి ఫోరం కన్వీనర్ మురళి, కోకన్వీనర్ కనకారెడ్డి, మల్లేష్, ప్రసాద్, కృష్ణ, సమ్మన్న, మల్లేష్, ఇక్బాల్, పరిమళ, అరుంధతి తదితరులు పాల్గొన్నారు.

# రేపటితో ముగియనున్న జెఇఇ మెయిన్ దరఖాస్తుల గడువు

## 24 నుంచి 31 వరకు పరీక్షలు

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** దేశంలోని ఎన్ఐటీలు, ఐఐఐటీల్లో ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(జేఈఈ) మెయిన్-2023 మొదటి సెషన్‌కు సంబంధించిన దరఖాస్తుల ప్రక్రియ రేపటి(గురువారం)తో ముగియనుంది. జేఈఈ మెయిన్ మొదటి సెషన్‌ను ఈ నెల 24 నుంచి 31 వరకు నిర్వహిం చనున్న సంగతి తెలిసిందే. జేఈఈ మెయిన్-2023ని మొత్తం 13 భాషల్లో నిర్వహించనుంది. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను డిసెంబర్ 15 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్నారు. జేఈఈ మెయిన్ పరీక్షను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. జేఈఈ మెయిన్-2023ని రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. మొదటి సెషన్‌ను జనవరిలో.. రెండో సెషన్ ఏప్రిల్‌లో నిర్వహించనున్నారు. అనంతరం జూన్‌లో జేఈఈ అడ్వాన్స్‌డ్‌ను నిర్వహిస్తారు. ఈ నెల రెండో వారంలో పరీక్షలను నిర్వహించే నగరాలను ఎన్‌టీఏ ప్రకటించనుంది. అడ్మిట్ కార్డులను ఈ నెల 3వ వారంలో డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పిస్తారు. పరీక్షలను ఈ నెల 24, 25, 27, 28, 29, 30, 31 తేదిల్లో నిర్వహించనున్నారు. విద్యార్థులకు సంబంధించిన పరీక్షా కేంద్రం, తేది, ఏ షిఫ్ట్ అనేది అడ్మిట్ కార్డులో ఉంటుందని ఎన్‌టీఏ ప్రకటించింది.

# మే 17న పాలీసెట్ పరీక్ష

## 16 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పాలిటెక్నిక్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్(పాలీసెట్)-2023 పరీక్షను మే 17న నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను పాలీసెట్-2023 కన్వీనర్ డాక్టర్ శ్రీనాథ్ మంగళవారం జారీ చేశారు. పాలీసెట్ దరఖాస్తులను ఈనెల 16 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. అపరాధ రుసుం లేకుండా ఏప్రిల్ 24 వరకు స్వీకరించనున్నట్టు ప్రకటించారు. అపరాధ రుసుం రూ. 100తో ఏప్రిల్ 25న స్వీకరి స్తామన్నారు. ఇక పరీక్షను మే 17న నిర్వహించనున్నారు. పరీక్షను నిర్వహించిన 10 రోజుల్లో ఫలితాలను విడుదల చేయనున్నట్టు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో ఇంజనీరింగ్ డిప్లమా కోర్సులతోపాటు నాన్ ఇంజినీరింగ్, టెక్నాలజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం పాలీసెట్ పరీక్షను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. వాటితోపాటు అగ్రికల్చర్ యూనివర్సిటీలోని అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కోర్సుల్లో, హార్టీకల్చర్ యూనివర్సిటీలోని హార్టీకల్చర్ డిప్లమా కోర్సుల్లో అలాగే పశువైద్య యూనివర్సిటీలోని యానిమల్ హజ్బెండరీ అండ్ ఫిషరీస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం పాలీసెట్-2023ని నిర్వహించనున్నారు. పాలీ సెట్‌లో వచ్చే మార్కులు, ర్యాంకుల ఆధారంగా పైన పేర్కొన్న కోర్సుల్లో ప్రవేశాలను కల్పించనున్నారు. ఎస్ఎస్‌సీ పాసైన విద్యార్థులు పాలీసెట్ రాయడానికి అర్హులు. పాలీసెట్-2023 ఫీజును రూ. 500గా నిర్ణయించారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ. 250గా నిర్ణయించినట్టు మార్గదర్శకాల్లో పేర్కొన్నారు.

# రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 4

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 10:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 4 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,430పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 5639 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,83,17,775మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,268మంది కోలుకోగా (99.50శాతం) మంగళవారం 8 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 51కు చేరింది. మంగళవారం నమోదైన కేసుల్లో జిహెచ్‌ఎంసి పరిధిలో 1 మందికి కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి.

## నీరాకు వేదామృతం పేరు పెడితే

# కించపరిచినట్లు ఎలా అవుతుంది?

- గౌడ, కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 10, ప్రభాతవార్త:** స్వచ్ఛమైన ప్రకృతి పానీయం నీరాకు వేదామృతం పేరు పెడితే కించపరిచినట్లు ఎలా అవుతుందని తెలంగాణ గౌడ కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాల్‌రాజ్‌గౌడ్, కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, వర్కింగ్ చైర్మన్ యెలికట్టె విజయకుమార్‌గౌడ్ ప్రశ్నించారు. మంగళవారం చిక్కడపల్లిలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బ్రాహ్మణ సంఘాలు ఇలాంటి వ్యతిరేకమైన ఆలోచనలను మానుకోవాలను హితవు పలికారు. ప్రకృతి సిద్ధంగా తాటి, ఈతచెట్ల నుంచి సూర్య రశ్మి రాకముందే తీసే స్వచ్ఛమైన పానీయం అని, కొన్ని బ్రాహ్మణ సంఘాలు దీనిని అనవసరంగా రాద్ధాంతం చేయడం సరైంది కాదన్నారు. వేదామృతం అనే పదం వాడకూడదని చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, అమృతం అంటే సురా అని, అంటే నీరా అని, నీరా అంటే కల్లు అని, అవగాహన లేని వారు తప్పుడు మాటలతో తెలంగాణలోని లక్షలాది మంది గీత వృత్తిదారులను అవమానించడమే అవుతుందని విమర్శించారు. ఆనాడే సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ బ్రాహ్మణులు లేకుండా ఎల్లమ్మ గుడులు, కాటమయ్య, గ్రామ దేవతల గుడులు నిర్మించి బహుజనుల రాజ్యస్థాపన చేశారని, నేడు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో పాపన్నగౌడ్ స్ఫూర్తితో నెక్లెస్‌రోడ్‌లో నీరాకు వేదామృతం అని పేరుపెట్టడాన్ని హర్షిస్తున్నామని, వేదామృతం అనే పదాన్ని వ్యతిరేకిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ వైస్‌చైర్మన్ గడ్డమీది విజయ్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న బాలగౌని బాలరాజ్‌గౌడ్, చిత్రంలో అయిలి వెంకన్నగౌడ్, యెలికట్టే విజయకుమార్‌గౌడ్

# వ్యవసాయ శాఖలో అంతర్గత విభేదాలు

**మంత్రి ఎదుటే బహిర్గతమైన అధికారులు**
**ప్రశ్నిస్తే ఎసిబి, విజిలెన్స్ దాడులు, క్రమశిక్షణాచర్యలు**
**ఆందోళన వ్యక్తంచేసిన అగ్రి డాక్టర్ల అసోసియేషన్ నేతలు**

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** వ్యవసాయ శాఖలో అధికారుల మధ్య అంతర్గత విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఏకంగా మంత్రి సమక్షంలోనే ఇవి బట్టబయలయ్యాయి. హైదరాబాద్‌లో అగ్రి డాక్టర్స్ డైరీ ప్రారంభ కార్యక్రమం వ్యవసాయ శాఖలో అంతర్గత విబేధాలకు వేదికగా అయింది. డెయిరీ ప్రారంభ కార్యాక్రమానికి హాజరైన పర్యాటక శాఖ మంత్రి వి శ్రీనివాసగౌడ్ సమక్షంలో వ్యవసాయ శాఖలోని వివాదాలు బయటపడ్డాయి. వ్యవసాయ శాఖలో ఒకే వర్గానికి చెందిన అధికారులకు పెద్ద పీట వేస్తున్నారని, ఈ క్రమంలో తమకు జరుగుతున్న అన్యాయాలను గూర్చి ప్రశ్నిస్తే దాడులు చేయిస్తున్నారని అగ్రి డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రాజారత్నం, తిరుపతి నాయక్ సభా వేదికపై మంత్రి ఎదుట తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పదోన్నతల అన్యాయంపై ప్రశ్నిస్తున్న తమపై ప్రధానంగా ఏసీబీ, విజిలెన్స్ దాడులతో పాటు, క్రమశిక్షణ చర్యలు, సస్పెన్షన్ల అంటూ భయోత్పాదం సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను కష్టపడి ఎప్పటికప్పుడు సాధిస్తున్నామన్నారు. అయినప్పటికీ 2018 సంవత్సరం జూన్ నెల నుండి రెండు సంఘాల మధ్య కిరికిరి ఉందంటూ పదోన్నతులు, బదిలీలు, సీనియారిటీ, స్పౌస్ కేసులు, ఇతర విజ్ఞప్తులన్నింటినీ తోసిపుచ్చుతోందని మండిపడ్డారు. తమకు సంబంధించి పలు సమస్యలు పరిష్కారం కాకుండా అపరిష్కృతంగా మిగిలిపోయాయని విమర్శించారు వ్యవసాయ రంగం అభివృద్ధి, రైతాంగానికి సంబంధించిన వివిధ సేవలను అందిస్తున్నామన్నారు. రైతుల సంక్షేమం, వారి ఆదాయం పెంచేందుకు, వ్యవసాయాన్ని వృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పెద్ద ఎత్తున నిధులు ఇస్తున్నప్పటికీ వ్యవసాయ శాఖలో ఒకరిద్దరు కలిసి త నైతికతను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. కాగా టీఏడీఏ గౌరవాధ్యక్షులు గువ్వల బాలరాజు మాట్లాడుతూ వ్యవసాయ శాఖలో పనిచేస్తున్న అందరి సహకారాలు ఉంటేనే ప్రభుత్వం చేపట్టి, అమలు చేస్తున్న కార్యక్రమాలు, పథకాలు ప్రజల్లోకి చేరుతాయన్నారు. శాఖా పరమైన ఎటువంటి సమస్యలు ఉన్నా వాటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం ద్వారా, ఇతర సంఘాల నేతలతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వ్యవసాయ శాఖలో ఉన్న సమస్యలపై అంశాల వారీగా స్నేహపూర్వక వాతావరణంలో చర్చించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మంత్రి శ్రీనివాసగౌడ్ మాట్లాడుతూ ఏ ఒక్కరూ నిరుత్సాహం చెందవద్దన్నారు. మొండిగా, ధైర్యంగా ఉంటే అన్నింటినీ సాధించుకోవచ్చని చెప్పారు. ఏ ఒక్క అధికారి భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. వ్యవసాయ శాఖలోని పదోన్నతులు తదితర సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో సహా, వ్యవసాయ శాఖ మంత్రితో మాట్లాడి అన్నింటిని పరిష్కరించుకుందామని విజ్ఞప్తి చేశారు.

# మహిళా చైతన్యంతోనే సమాజ అభివృద్ధి

- తల్లి పట్టించుకుంటేనే బాగుపడిన కుటుంబాలు అనేకం
- 'ఉమెన్ సింపోజియం' సదస్సులో ఎమ్మెల్యే ఈటల రాజేందర్




**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** మహిళా చైతన్యంతోనే సమాజాభివృద్ధి జరుగుతుందని గ్రామీణ ప్రాంతాల్లో తండ్రికాదు.. తల్లి పట్టించుకునే కుటుంబాలే బాగుపడిన సంఘటనలు ఉన్నాయని ఇది చరిత్ర సత్యమని మాజీ మంత్రి, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. ఈమేరకు మంగళవారం అమీర్‌పేట్ గ్రీన్‌పార్కులో బిసి సమాజ్ ఉపాధ్యక్షురాలు నాగపరిమళ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఉమెన్ సింపోజియం" సదస్సుకు ఈటల రాజేం దర్‌తో పాటు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరపల్లి నందాలు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్బంగా ఈటెల మాట్లాడుతూ భారత సాంప్రదాయంలో మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఉందని సరస్వతి, లక్ష్మీదేవి, భూదేవి, శక్తిపీఠాలు, అందరం మొక్కేది మహిళలకేనన్నారు. ప్రస్తుతం సమాజంలో ట్రెడ్ మారిందని అబ్బాయి వద్దు ..అమ్మాయి కావాలనే రోజులు వచ్చాయన్నారు. చదువుల్లో 80శాతం బాలికలే పై చేయిగా నిలుస్తున్నారన్న విషయాన్ని గుర్తుచేశారు.

చిన్నవయస్సులో భర్త చనిపోతే మళ్ళీ పెళ్లి చేసుకోకుండా కేవలం పిల్లలకోసమే బతికే మహిళలు ఎంతో మంది ఉన్నారని, మగవారు మాత్రం భార్య చనిపోతే కొద్దిరోజులకే మళ్లీ పెళ్ళి చేసుకున్న సంఘటనలు కోకొల్లలు అన్నారు.అలాగే పాఠశాలల్లో విద్యార్థులు భోజనం వండిపెట్టే వాళ్ళు, ఆసుపత్రుల్లో రోగులకు సేవలు చేసేది మహిళలని ఆడవాళ్లు ఎంతో త్యాగమూర్తులని కొనియాడారు. జ్ఞానం, సంస్కారం అనేవి కులాన్ని బట్టి రావని చైతన్యానికి,ఐక్యతకు, పోరాటానికి కులం లేదన్నారు.

అడుక్కుంటే వచ్చేది వస్తువని, కొట్లాడితే వచ్చేది హక్కు అన్నారు. జనాభాలో సగభాగం ఉన్న మహిళలకు కేసిఆర్ తొలి మంత్రి వర్గంలో చోటు లేకపోవడం బాధాకర మన్నారు. జస్టిస్ నందా మాట్లాడుతూ పేదరికం అనేది బిసిలకు పెద్దశాపమని ఇందుకు చదువు లేకపోవడమే ప్రధాన కారణమన్నారు. ఇంట్లో అమ్మ చదువుకుంటే కుటుంబం అంతా చదువుకున్నట్లేన్నారు.

చదువుతోపాటు రాజకీయం కూడా ముఖ్యమని ఇందుకు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము, రాష్ట్ర గవర్నర్ సౌందరరాజన్ రాజకీయ సాధికారతకు నిదర్శనమన్నారు.ఈకార్యక్రమంలో బిసి సమాజ్ అధ్యక్షులు సంగెం సూర్యారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.చొప్పరి శంకర్ ముదిరాజ్, కోశాధికారి సతీష్‌సాగర్, తదితరులు పాల్గొన్నారు.

### చిరుధాన్యాల సాగు, ఉత్పత్తి, ఉత్పాదకతపై దృష్టి

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** తెలంగాణలో చిరుధాన్యాల సాగు, ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుపై సర్కార్ దృష్టి సారించింది. పంటల జీవ వైవిధ్యం, పర్యావరణహితం దృష్ట్యా పెద్దఎత్తున చిరుధాన్యాల సాగును ప్రోత్సహించేందుకు చర్యలు చేపట్టింది. టిఎస్ ఆగ్రోస్ బ్రాండ్ పేరిట వీటి ఉత్పత్తుల విక్రయానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. జంక్ ఫుడ్‌కు ప్రత్యమ్నాయంగా చిరుధాన్యాలతో కూడిన ఆహారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించింది. ఇందుకు పట్టణాలు, నగరాల్లో నాణ్యమైన చిరుధాన్యాల లభ్యతతో పాటు, అదనపు విలువ జోడింపు, వివిధ రకాల ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు అధికవర్గాలు వెల్లడించాయి.

# థర్మల్ పవర్‌ప్లాంట్‌కు బొగ్గు సరఫరా.. సింగరేణితో ఒప్పందం

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** రామగుండం నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) నిర్మించిన తెలంగాణ సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్లకు సింగరేణి బొగ్గు సరఫరా చేయనుంది. ఈ మేరకు మంగళవారం ఇరు సంస్థల మధ్య ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం ఫేస్-1లోని 800 మెగావాట్ల ప్లాంట్‌కు ఈ యేడాది ఏప్రిల్ వరకూ 4 లక్షల టన్నుల బొగ్గును సింగరేణి సరఫరా చేయనుంది. వచ్చే ఏడాది నుండి ఫేస్ 1లోని రెండు ప్లాంట్లకు 80లక్షల టన్నుల బొగ్గును రవాణా చేసేందుకు సింగరేణి ముందుకు వచ్చింది. దీనికి త్వరలోనే మరో ఒప్పందం జరగనుందని సింగరేణి వర్గాలు వెల్లడించాయి. కాగా తెలంగాణతో సహా దేశంలోని 13 ఎన్టీపీసీ ప్లాంట్లకు సింగరేణి ఏటా 139 లక్షల టన్నుల బొగ్గును సరఫరా చేస్తోంది.

## ప్రభుత్వ నిర్వాకంతో పండగ పూట..

# మూడున్నర కోట్ల మంది పస్తులు

**కేంద్రం ఉచితంగా 5 కిలోల రేషన్ బియ్యం అందిస్తున్నా పేదలకు ఎందుకు పంపిణీ చేయడంలేదు?**

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్**

**ముఖ్యమంత్రి కెసిఆర్‌కు బహిరంగ లేఖ**

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ నిర్వాహకం వల్ల సంక్రాంతి పండుగపూట మూడున్నర కోట్ల మంది పస్తులుండబోతున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అన్నారు. కేంద్రం ఉచితంగా ఐదు కిలోల రేషన్ బియ్యం అందిస్తున్న పేదలకు ఇంత వరకు ఎందుకు పంపిణీ చేయడం లేదని ప్రశ్నించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర రావుకు బహిరంగ లేఖ రాసారు. మీ నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా రాష్ట్రంలోని పేదలకు రేషన్ బియ్యం అందక పండగ పూట పస్తులుండే దుస్థితి ఏర్పడటం క్షమించరాని నేరం అన్నారు. జాతీయ ఆహార భద్రత చట్టం కింద తెలంగాణలోని 1.92కోట్ల మంది లబ్దిదారులు సుమారు 4300 కోట్ల విలువైన 13లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని జనవరి 1 తేది నుంచి కేంద్రం అందిస్తుందన్నారు. కేంద్రం నిర్ణయం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి రూ.250కోట్ల రూపాయల మేర ఆదాయ అయిందన్నారు. ఈ సొమ్ముతో రాష్ట్రంలో 90లక్షల రేషన్ కార్డుదారులందరికి 2.83 కోట్ల మంది ప్రజలకు ఉచితంగా బియ్యాన్ని పంపిణీ చేయవచ్చు అన్నారు. కరోనా కాలంలోనూ కేంద్రం గరీబ్ కళ్యాణ్ యోజన పథకం కింద కేంద్రం ఇచ్చిన బియ్యాన్ని కూడా పేదలకు అందకుడా అనేక సార్లు రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుందన్నారు. పేదలకు బియ్యాన్ని పంపిణీ చేస్తే కేంద్రానికి పేరోస్తుందనే అక్కసుతోనే పేదల కడుపుకొట్టడం ఎంత వరకు న్యాయం అన్నారు. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ పేరుతో ఒక అనామ సంస్థ రూపొందించిన నివేదికను సాకుగా చూపి దేశ ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారంటూ కేంద్రాన్ని పదేపదే బదనాం చేస్తున్న మీరు చేస్తున్నదేమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్రం ఉచితంగా అందిస్తున్న బియ్యాన్ని రేషన్ కార్డుదారులందరికి ఉచితంగా పంపిణీచేయాలన్నారు. ఎఫ్‌సిఐ కోసం కొనుగోలు చేస్తున్న బియ్యాన్ని మొత్తం ఫోర్టిఫైడ్ రైస్‌గా ఇచ్చి విద్యార్థుల్లో పౌష్టికాహార లోపాన్ని నివారించేందుకు కేంద్రం చేస్తున్న కృషిలో భాగస్వామ్యం కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధత కారణంగా ఉద్యోగుల కుటుంబాలు పండగ కూడా జరుపుకోలేని దుస్థితి నెలకొందన్నారు. 10వ తేదిన వచ్చిన పలు జిల్లాల్లో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యయులకు జీతాలతో పాటు పెన్షనర్ల ఖాతాలో పెన్షన్ సొమ్ము పడకపోవడం బాధకరం అన్నారు. సంక్రాంతి పండగకు పెండింగ్‌లో నాలుగు డిఏలు చెల్లిస్తారని ఆశిస్తే, కనీసం జీతాలు కూడా ఇవ్వకపోవడం దురదృష్టకరం అన్నారు. నెలనెల సకాలంలో పెన్షన్ అందక మందులు కూడా కొనలేక పెన్షనర్లు పడుతున్న అవస్థలు మీకు పట్టవా అంటూ ప్రశ్నించారు. ప్రతినెల ఒకటో తేదిన జీతాలు తీసుకోవడం అనేది ఉద్యోగుల హక్కును కాలరాయడమంటే రాజ్యాంగ మౌలిక సూత్రాలను ఉల్లంఘించడమే అన్నారు. ఉద్యోగుల హక్కులను కాలరాసే అధికారం మీకెవరు ఇచ్చారన్నారు. వెంటనే ప్రభుత్వ, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరికి జీతాలతో పాటు పెన్షనర్లకు పెన్షన్ సొమ్మును విడుదల చేయాలన్నారు.



## ఆజ్మీర్‌దర్గాను సందర్శించిన స్పీకర్ పోచారం, చైర్మన్ గుత్తా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 10:** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం రాజస్తాన్‌లోని ఆజ్మీర్ షరీఫ్ దర్గాను దర్శించుకున్నారు. దర్గాపై చాదర్, పుష్పాలను సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు దర్గా పెద్దలు స్వాగతం పలికారు. ఆయన వెంట శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబి చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, నల్లగొండ జిల్లా జెడ్పీ ఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి, బాన్సువాడ నియోక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు. 83వ ఆల్ ఇండియా ప్రిసైడింగ్ ఆఫీసర్స్ కాన్పరెన్‌లో పాల్గొనేందుకు సోమవారం నాడు రాజస్థాన్ రాజధాని జైపూర్ వెళ్లిన అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వేదాంతం నరసింహాచార్యులు వెళ్లారు.

## ఐఎఎస్‌లు, ఐపిఎస్‌లు అంతా బిహారీ వాళ్లే

**ఇప్పటికైనా తెలంగాణ వారికి అవకాశం ఇవ్వాలి: పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్**

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్‌కు అనుకూలంగా పనిచేసిన వారికే పోస్టింగ్‌లు ఇస్తున్నారని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. టాప్ 15 మంది ఐఏఎస్, ఐపిఎస్‌లు అంతా బిహారీ వాళ్లే అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ వారికి అవకాశం ఇవ్వాలన్నారు. సిఎస్ సోమేష్‌కుమార్‌పై తాము మొదటి నుంచే ఫిర్యాదు చేస్తున్నామన్నారు. ఇక్కడ ఉన్న వాళ్లని కాదని ఏపి క్యాడర్ అధికారిని సిఎస్ చేయడం ఏమిటన్నారు. కొందరు అధికారులు కెసిఆర్ అడుగులకు మడుగులు వత్తుతున్నారన్నారు. ఇప్పటికైనా తెలంగాణ వారికి అవకాశం ఇవ్వాలన్నారు. బుధవారం, గురువారం రాష్ట్ర ఇంచార్జ్ మాణిక్‌రావ్‌థాక్రే హైదరాబాద్‌లో ఉంటారన్నారు. రెండు రోజుల పాటు వరుసగా సమావేశాలు ఉంటాయని, పిఏసి, ఎగ్జిక్యూటివ్ కమిటీ, డిసిసి నేతలతో, వివిధ కమిటీలో మాట్లాడుతారన్నారు. అనుబంధ సంఘాల నేతలతో కూడా మీటింగ్ ఉంటుందన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు మాట్లాడుతూ కొత్త ఇంచార్జ్ సీనియర్‌లతో విడివిడిగా భేటి కావాలని అడుగుతున్నామన్నారు. అందరికి సమయం ఇస్తే అన్ని విషయాలు చెప్తామన్నారు. ధరణి అనేది తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర భూముల సర్వే చేయాలన్నారు. కామారెడ్డి రైతులు ఆందోళన చెందిన ఆత్మహత్య చేసుకుంటున్నారన్నారు.

## పరస్పరం కొవిడ్ ఆంక్షలు విధించుకున్న చైనా, దక్షిణకొరియా

**వీసాల జారీని నిలిపివేసిన చైనా**



**బీజింగ్, జనవరి 10:** తమ దేశ ప్రయాణీకులపై ఆంక్షలు విధించిన దక్షిణ కొరియాపై చైనా ప్రతి చర్యలకు పూను కుంది. దక్షిణకొరియా నుంచి వచ్చే ప్రయాణీకులకు స్వల్పకాల వీసాలు జారీ చేయడం నిలిపివేసింది. సియోల్‌లోని చైనా రాయబార కార్యాలయం ఈ విషయాన్ని ధ్రువీకరించింది. చైనాలో ఇటీవల జీరో కొవిడ్ ఆంక్షలు తొలగించాక.. అక్కడ కరోనా కేసులు మరోసారి అనూహ్యంగా పెరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తమ దేశాన్ని సందర్శించే చైనా ప్రయాణీకులపై దక్షిణ కొరియా ఆంక్షలు విధించింది. కొవిడ్ పరీక్షల్ని తప్పనిసరి చేసింది. పరీక్షల్లో పాజిటివ్ తేలినవారిని వారంరోజులపాటు క్వారంటైన్‌కు పంపిస్తోంది. దీనికి ప్రతిగా దక్షిణకొరియా నుంచి వచ్చేవారికి స్వల్పకాల వీసాల జారీని చైనా నిలిపివేసింది. చైనా ప్రయాణీకుల పట్ల దక్షిణకొరియా వివక్షతో వ్యవహ రించి నంత కాలం తమ వైఖరిలో మార్పు ఉండదని చైనా స్పష్టం చేసింది. జనవరి 2 నుంచి స్వల్పకాల వీసాలతో కొరియాకు చేరుకున్న చైనా దేశీ యులు 2234మంది కాగా, వారిలో 17.5 శాతం మందికి కొవిడ్ పరీక్షల్లో పాజిటివ్ తేలిందని దక్షిణకొరియా అధికారులు తెలిపారు. చైనా దేశీయులు దక్షిణకొరియాకు వెళ్లాలంటే ప్రయాణానికి ముందే పరీక్ష చేయించుకొని నెగె టివ్ వస్తేనే అనుమతిస్తారు.

## మరో నాలుగైదు రోజులు గజగజ తప్పదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 10:** తెలంగాణలో మరో నాలుగైదు రోజులపాటు చలి తీవ్రత అధికంగా ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. పశ్చిమ అలజడి ఒకటి ఉత్తర భారతదేశం పైన కదులుతూ వెళ్లడం వల్ల దాని ప్రభావం ఉందని వాతావరణ శాఖ డైరెక్టర్ డాక్టర్ నాగరత్న చెప్పారు. దీంతో గత మూడు, నాలుగు రోజులుగా తెలంగాణ, విదర్భ ప్రాంతాల్లో పలు చోట్ల 10 డిగ్రీల సెల్సియస్ కనా ఉష్ణోగ్రతలు తగ్గు ముఖం పట్టాయని తెలిపారు. మంచు, పొగమంచు ప్రభావం నాలుగైదు రోజులు ఉండే అవకాశం ఉందని చెప్పారు.

## తెలంగాణ ఐఎఎస్‌లకు కీలక పోస్టులు రావడం లేదు

**బిజెపి నేత గూడూరు నారాయణరెడ్డి**

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్ కేడర్ సమస్యపై హైకోర్టు ఇచ్చిన తీర్పు, ముఖ్యమంత్రి కెసిఆర్‌కు, రాష్ట్ర ప్రభుత్వానికి అవమానకరంగా ఉందని బిజెపి సీనియర్ నేత గూడూరు నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి రాజ్యాంగాన్ని, చట్టాలను అపహాస్యం చేయడం మానుకోవాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ గౌరవాన్ని నిలబెట్టేందుకు సిఎం రూల్ బుక్ ఖచ్చితంగా పాటించాలన్నారు. ఉమ్మడి ఏపిలో విభజన సమయంలో సోమేష్‌కుమార్‌ను ఏపికి కేటాయించినా తెలంగాణ కేడర్‌లో కొనసాగుతున్నారని, ఏపికి వెళ్లాల్సిందేనని కేంద్రం పట్టుబడుతున్నా పట్టించుకోలేదన్నారు. తెలంగాణలో కేడర్‌లోని అధికారుల మనోధైర్యాన్ని దెబ్బతీసే విధంగా సోమేష్‌కుమార్ రాష్ట్ర సర్వీసులో కొనసాగిండాన్ని తీవ్రంగా పరిగణిస్తుందన్నారు. సోమేష్‌కుమార్ లాంటి అధికారులను ముఖ్యమంత్రి తనకు అనుకూలంగా మలుచుకుని అవినీతి కార్యకలాపాలను పాల్పడుతున్నాన్నారు. సిఎస్‌తో సన్నిహితంగా ఉండే అధికారులకు ప్రధాన శాఖలు కేటాయిస్తున్నారన్నారు.

## 'శ్రీవాణి' టిక్కెట్ల కోటా తగ్గింపు!

» యోచించింది. ఈ మేరకు తొలుత శ్రీవాణి బ్రేక్ దర్శనాలకోటాను తగ్గించాలని భావించి ఏకంగా సగానికి పైగా టిక్కెట్లను కుదించి బుధవారం నుంచి వెయ్యి(1000)టిక్కెట్లకే పరిమితం చేశారు. ఇందులో ఆన్‌లైన్‌లో రోజుకు 750 టిక్కెట్లు , ఆఫ్‌లైన్‌లో 250 టిక్కెట్లు జారీచేసేలా చూస్తున్నారు. సామాన్యభక్తులకు మరింత మందికి స్వామివారి దర్శనం చేయించాలనే కారణంతోనే శ్రీవాణి దర్శనం టిక్కెట్ల కోత విధించినట్లు టిటిడి వర్గాలు వెల్లడించాయి. అంతేగాక విమానప్రయాణీకులకు సౌలభ్యంగా రోజువారీగా శ్రీవాణి దర్శనం టిక్కెట్లు జారీపై కూడా కొన్ని షరతులు విధించింది.

**తిరుపతిలో కౌంటర్‌కు గ్రహణం!:**

హిందూ సనాతన ధర్మాన్ని విశ్వవ్యాప్తం చేయడంతో బాటు ఏడుకొండల వెంకన్న మహత్యాన్ని మరింతగా ప్రపంచానికి చాటిచెప్పేలా, మారుమూల వెనుకబడిన గ్రామాల్లో ప్రజలు హిందూ మతంపై విశ్వాసం కలిగిఉండేలా చూడటానికి శ్రీవాణి ట్రస్ట్ ద్వారా విఐపి బ్రేక్ దర్శనాలను టిటిడి మూడేళ్ళ క్రిందట ప్రవేశపెట్టింది. ఇందులో 10వేల రూపాయలు ట్రస్ట్‌కు విరాళంగా, 500 రూపాయలు బ్రేక్ దర్శనం టిక్కెట్‌గా నిర్ణయించారు. రోజువారీగా శ్రీవాణి దర్శనాలకు డిమాండ్ పెరిగింది. ఆన్‌లైన్ తోబాటు ఆఫ్‌లైన్‌లోనూ టిక్కెట్లు జారీచేస్తున్నారు. గత నవంబర్ వరకు తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలో ఉన్న శ్రీవాణి దర్శనం టిక్కెట్ కౌంటర్లను తిరుపతి మాధవం విశ్రాంతినిలయంకు మార్పుచేశారు. ఆ తరువాత ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన ఒత్తిళ్ళతో అదనంగా రేణిగుంట విమానాశ్రయంలోనూ శ్రీవాణి దర్శనం టిక్కెట్ ప్రత్యేక కౌంటర్‌ను టిటిడి గతనెలలో ప్రారంభించింది. విమానప్రయాణీకుల నుంచి వస్తున్న స్పందనతో తిరుపతిలోని మాధవంలో ఉన్న శ్రీవాణి దర్శనం టిక్కెట్ కౌంటర్‌ను పూర్తిస్థాయిలో మంగళవారం నుంచి మూసివేశారు. విమానాశ్రయంలో కౌంటర్‌ను మాత్రమే నిర్వహించి, విమానప్రయాణీకులకు ఈ కౌంటర్‌ను టిటిడి అధికారులు పరిమితం చేశారు.

## మంత్రి హారీశ్‌రావును ఢిల్లీకి పంపేందుకే జాతీయ పార్టీగా మార్చారు

**సిఎస్ సోమేశ్‌కుమార్ రాజ్యాంగబద్ధంగా ఎపికి కేటాయించారు: ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్**

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** రాష్ట్రమంత్రి హరీష్‌రావును ఢిల్లీకి పంపించేందుకే జాతీయ పార్టీగా పేరుమార్చారని బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బిఆర్‌ఎస్ బలమేంటో అర్థమైనందునే ఖమ్మంలో సభ పెట్టుకోవాలని నిర్ణయించా రన్నారు. ఖమ్మం సభలో రైతులకు దిక్సూచి చూపిస్తానన్న సిఎం కెసిఆర్ అదే రైతులకు సంకెళ్లు వేసిన విషయాన్ని మరిచిపోయారా అన్నారు.
పాసు పుస్తకాలు బ్యాంకుల్లో తనఖా ఉండడంతో రైతులు అవమానంగా ఫీలవుతున్నారన్నారు. ఖమ్మం సభకు ముందే రైతులకు కెసిఆర్ క్షమపణ చెప్పాలంటూ డిమాండ్ చేశారు. ఎనిమిదేళ్లలో ఫిరాయింపులకు బిఆర్‌ఎస్ పెట్టింది పేరు అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బిఆర్‌ఎస్‌లో చేర్చుకున్నప్పుడు సోనియా, రాహుల్‌గాంధీ స్పందించలేదన్నారు. అందుకే కాంగ్రెస్ వాళ్లు బిఆర్‌ఎస్‌పై ఎదురుదాడి చేయలేదన్నారు. కెసిఆర్‌ని కాపాడే పనిని రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వం భుజాలకు ఎత్తుకుందన్నారు. కెసిఆర్‌కు కమ్యునిస్టులు వంత పాడుతున్నారన్నారు. కమ్యునిస్టుల కోరిక మేరకు ఖమ్మంలో బిఆర్‌ఎస్ సభ పెడుతున్నారని, అక్కడి నుంచే హారీష్‌రావును ఢిల్లీకి పంపించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు.
సిఎస్ సోమేష్‌కుమార్‌ను రాజ్యాంగ బద్ధంగా ఏపికి కేటాయించారన్నారు. కెసిఆర్ పట్ల మక్కువతో తెలంగాణలో ఉండేలా చేశారన్నారు. పదవీ విరమణ పొందిన ఐఏఎస్, ఐపిఎస్‌లను సలహాదారులుగా సిఎం నియమించుకున్నారన్నారు. చేసిన తప్పులను కప్పించుకునేందుకు వారి సలహాదారులుగా వినియోగించుకుంటున్నారన్నారు.

## మోడీపై కామెంట్ చేసేవాళ్లా మీరు?

**బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ**



**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడీపై కామెంట్ చేసేంత మొనగాళ్లు అయ్యారా అంటూ బిజెపి జాతీయ అధ్యక్షురాలు డికె అరుణ టిఆర్‌ఎస్ నేతలను ప్రశ్నించారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మంత్రి కెటిఆర్ ప్రధానమంత్రి నరేంద్రమోడి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిలపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం గురించి మాట్లాడుతున్న మీరు ముందుగా ఉద్యోగస్తులకు ప్రతినెల ఒకటో తేదిన జీతాలు ఎందుకు ఇస్తలేరో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నాలుగేళ్లుగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదు? రుణమాఫీ, నిరుద్యోగు భృతి, పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు, దళితులకు మూడు ఎకరాలతో సహా ప్రజలకు ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయడం లేదన్నారు.
మోడీ ఫ్రీ రేషన్ ఇచ్చినప్పటికీ ఇంకా ఎందుకు ఇవ్వడంలేదో సమాధానం చెప్పాలన్నారు. గ్రామ పంచాయతీలకు సంబంధించిన నిధులను కెసిఆర్ ఎందుకు దొంగతనం చేశారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో ఎన్ని ఎకరాలకు నీళ్లు ఇచ్చారని ప్రశ్నించారు. ఏపికి కేటాయించిన సోమేష్‌కుమార్‌ను ఇక్కడ ఉంచడమే కాకుండా మీ అవినీతి కోసం ఆయనను సిఎస్ కూడా చేశారు. తెలంగాణలో సిఎస్ పదవికి అర్హులైన అధికారులు లేరా? అన్నారు. నరేంద్రమోడీ, బిజెపి నేతల గురించి పిచ్చిపిచ్చిగా మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు.

## నారా లోకేశ్‌ను కలిసిన గంటా శ్రీనివాసరావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 10:** తెలుగుదేశం పార్టీ పరంగా మంగళవారం ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. పార్టీ సీనియర్ నేత గంటా శ్రీనివాసరావు హైదరాబాద్ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌ను కలిశారు. గత ఎన్నికల తర్వాత గంటా శ్రీనివాసరావుకు, టిడిపికి మధ్య దూరం పెరిగింది. పార్టీ కార్యక్రమాల్లో గంటా పెద్దగా పాల్గొన్నది లేదు. ఈ నేపథ్యంలో లోకేశ్‌తో గంటా భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. జూబ్లీహిల్స్‌లోని లోకేశ్ నివాసానికి వచ్చిన గంటా దాదాపు 40 నిమిషాల సేపు చర్చించారు. పార్టీ పట్ల తన వైఖరిని ఆయన లోకేశ్‌కు వివరించినట్లు తెలుస్తోంది. ఇటీవలి రాజకీయ పరిణామాలపై ఇరువురు మాట్లాడుకున్నట్లు సమాచారం. అప్పట్లో విశాఖ ఉక్కు పరిశ్రమకు మద్దతుగా గంటా శ్రీనివాసరావు తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడం తెలిసిందే. ఇటీవల గంటా తదితర నేతలతో ఓ కాపు వేదిక ఏర్పాటైంది. ఈ వేదిక ద్వారా కాపుల సంక్షేమంపై తన బాణీ వినిపిస్తున్నారు.

**నారా లోకేశ్‌తో నందమూరి తారకరత్న సమావేశం**

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌ను ఆయన నివాసంలో నందమూరి తారకరత్న మర్యాదపూర్వకంగా కలిశారు. కుటుంబ పరమైన అంశాలతో పాటు రాజకీయ పరిణామాలపై ఇరువురు చర్చించారు. తారకరత్న గతంలో టిడిపి తరఫున ఎన్నికల ప్రచారం చేశారు. అప్పుడప్పుడు అగ్రనేతలకు మద్దతుగా తన గళం వినిపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన వచ్చే ఎన్నికల్లో ఏపీ అసెంబ్లీకి పోటీ చేయాలని భావిస్తున్నారు. లోకేశ్‌తో సమావేశంలోనూ తారకరత్న పోటీ చేసే నియోజకవర్గం అంశం ప్రస్తావనకు వచ్చినట్లు తెలుస్తోంది. టిడిపికి నందమూరి కుటుంబం నుంచి పూర్తి మద్దతు ఉంటుందని కూడా లోకేశ్‌తో తారకరత్న చెప్పినట్లు సమాచారం.

## కొలిక్కి రాని ఫాం హౌస్ కేసు విచారణ


» నమోదయిన మొదటి రోజునే తేలిపోయిందని దవే వాదించారు. తెలంగాణ ప్రభుత్వాన్ని కేంద్రంలోని బిజెపి అనైతికంగా కూల్చి వేసే ఎందుకు కుట్ర చేసిందని, ఇందులో భాగంగానే ఫాం హౌస్ కుట్ర వెలుగు చూసిందని ఆయన వాదించారు. ఫాం హౌస్ కుట్ర కేసు వెలుగు చూసిన రోజునే బిజెపి నేతల పై ఆరోపణలు వచ్చాయని, ఈ నేపథ్యంలో ఆరోపణలు వచ్చిన వారిని విచారణకు పిలవడంలో ఎలాంటి తప్పులేదని ఆయన హైకోర్టుకు విన్నవించారు. ఈ కేసును విచారించేందుకు తెలంగాణ సర్కారు సిట్‌ను నియమించిందని, ఇందులో సీనియర్ అధికారులున్నారని వీరి విచారణలో ఇప్పటికే అనేక విషయాలు వెలుగు చూశాయని ఆయన తెలిపారు. అయితే ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు కోర్టులను ఆశ్రయించి స్టే పొంది, వాటిని పొడిగించుకుంటున్నారని దవే కోర్టుకు తెలిపారు. ఇక ఈ కేసు విచారణను సిట్ నుంచి తప్పించి సిబిఐకి ఇవ్వడానికి సిఎం కెసిఆర్ మీడియా సమావేశం ఒక కారణంగా సింగిల్ బెంచ్ చెబుతుండడం కూడా ఎంత మా త్రం సరికాదని ఆయన వాదించారు. అక్టోబర్ 26వ తేదీన ఫాం హౌస్ కుట్ర కేసు వెలుగు చూడగా నవంబర్ మూడవ తేదీన సిఎం కెసిఆర్ మీడియా సమావేశం నిర్వ హించారని దవే గుర్తు చేశారు. సిఎం మీడియా సమావేశానికి ముందే కేసు విచారణలో వుందని దవే గుర్తు చేశారు. కేసు విచారణను సిఎం మీడియా సమావేశం ఎంత మాత్రం ప్రభావితం చేయలేదని ఆయన అన్నారు. కేసు నమోదైన తరువాత సిఎం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు తప్పించి, ముందుగానే ఏర్పాటు చేయలేదని ఆయన అన్నారు. ఇదే సమయంలో ఈ కేసు వెలుగుచూసిన వెంటనే బిజెపి నేతలు హైకోర్టును ఆశ్రయించి సిబిఐ విచారణ కోరడం వెనుక పెద్ద మతలబు వుందని ఆ యన తెలిపారు. తమ ఆధీనంలో వున్న సిబిఐ చేత విచారణ చేయిస్తే అంతా సర్దుకుంటుందనే భావన బిజెపి నేతల్లో వుందని దవే గుర్తు చేశారు. ఫాం హౌస్ కుట్ర కే సు నమోదయిన తరువాత అప్పటి నుంచి ఇప్పటి వరకు అన్ని అటాంకాలే ఎదురవు తున్నాయని దవే తెలిపారు మొదట ట్రయల్ కోర్టు నిందితులను రిమాండుకు తరలి ంచేందుకు నిరాకరించిందని, 41 సిఆర్‌పిసి జారీతో నిందితులు కోర్టుకు తరలించారని ఆయన తెలిపారు. సింగిల్ బెంచ్ కేవలం రెండు జడ్జిమెంట్‌లను పరిగణలోకి తీసు కుని తీర్పు ఇవ్వడం సరైంది కాదని దవే తెలిపారు. విచారణ అధికారిపై అనుమానాలు వుంటే సరిపోదని, దానికి సంబంధించిన ఆధారాలు వుండాలని దవే పేర్కొన్నా రు. ఇదే సమయంలో ఈ ఆధారాలతో కోర్టును ఒప్పించాలని, ఇలా ఏమీ లేకుండా తలాతోక లేకుండా వాదిస్తే విచారణాధికారి మొరాలిటీ దెబ్బ తింటుందని ఆయన వా దించారు. కేవలం రెండు జడ్జిమెంట్లను పరిగణలోకి తీసుకుని ఈ కేసు విచారణను సిబిఐకి ఇవ్వడం సరైంది కాదని ఆయన అన్నారు. ఢిల్లీ నుంచి ఆన్‌లైన్‌లో వాదించిన దవే తాను జ్వరంతో బాధపడుతున్నానని, తన వాదనలు వినిపించేందుకు బుధవారం వరకు అవకాశం ఇవ్వాలని, వీలైతే సంక్రాంతి పండగ తరువాత అవకాశం ఇవ్వా లని ఆయన కోరారు.

కాగా ఇదే కేసులో ఫిర్యాదిదారుడుగా వున్న తాండూరు ఎంఎల్‌ఎ రోహిత్ రెడ్డి తరపు న్యాయవాది గండ్ర మోహన్ రావు తన వాదనలు వినిపిస్తూ సిఎం కెసిఆర్ మీడియా సమావేశం నిర్వహించినపుడు రోహిత్ రెడ్డి అక్కడే వున్నారని తెలిపారు. సిఎం కెసిఆర్‌కు అందిన సిడిలు రోహిత్ రెడ్డి ఇచ్చారని, ఈ విషయాలను సిఎం అదే సమావేశంలోనే చెప్పారని ఆయన హైకోర్టుకు తెలిపారు. అయితే దీనిపై బిజెపి భిన్నంగా వాదిస్తూ లీకేజీలు అంటూ కోర్టు దృష్టికి తెచ్చిందని ఆయన అన్నారు. ఈ విషయమై కోర్టు నుంచి తమ క్లయింట్ రోహిత్ రెడ్డికి కానీ సర్కారుకు కానీ ఎలాంటి నోటీసులు అందలేదని ఆయన తెలిపారు. బిజెపి వాదించినట్లుగా కేసు విచారణకు సం బంధించి లీకేజిలు జరిగాయని హైకోర్టు భావిస్తే దీనిపై తమకు కౌంట రు దాఖలు చేసే సమయం ఇచ్చివుంటే సిఎం కెసిఆర్‌కు సిడిలతో పాటు ఆడియోలు ఎలా అందా యనే దానిపై స్పష్టత ఇచ్చేవారమని రోహిత్ రెడ్డి తరపు న్యాయవాది తెలిపారు. సిబిఐ కేంద్రం ఆధీనంలో పనిచేస్తుందని ఆయన అన్నారు. ఇక ఈ కేసులో నిందితులు గా వున్న వారు తమకు ఇష్టం వచ్చిన దర్యాప్తు సంస్థలను ఎంచుకునే అధికారం వుందా...? అని ఆయన ప్రశ్నించారు. కేసు విచారణను సిబిఐకి ఇస్తే నిందితులను వేధి ంచరని గ్యారంటీ ఏమిటని ఆయన ప్రశ్నించారు. నిందితులకు ఎలాంటి హక్కులు వున్నాయో...? ఫిర్యాదిదారుడికి కూడా హక్కులు వుంటాయని ఆయన గుర్తు చేశారు. ఈ కేసులో దవే మినహా మిగతా వారు బుధవారం మధ్యాహ్నం లోపు తమ వాదనలు పూర్తి చేయాలని పేర్కొన్న హైకోర్టు దీనిపై తదుసరి వి చారణను బుధ వారాని కి వాయిదా వేసింది.

## సిటీ పోలీసు ఉన్నతాధికారులతో కొత్వాల్ భేటీ

**● కొత్త యేడాదిలో అమలు చేయాల్సిన అంశాలపై సమీక్ష**

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** సిటీ కొత్వాల్ ఆనంద్ నగర పోలీసు ఉన్నతాధికారులతో మంగళ వారం భేటీ అయ్యారు. బషీర్‌బాగ్‌లోని పాత కమిషనర్ కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో 2023కి సం బంధించి అమలు చేయాల్సిన అంశాలపై ఆయన తన సహచర అధికారులకు దిశా నిర్దేశం చేశారు. శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నివారణ, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపడం, నేరగాళ్లకు శిక్షల శా తం పెంచడం, ట్రాఫిక్ నిర్వహణను మరింత మెరుగు పరచడం, పౌరులకు మరింత భద్రత కల్పించడం వంటి అంశాలపై కొత్వాల్ ఆనంద్ తన సహచర అధికారులకు కీలక విషయాలను వెల్లడించారు. ఈ నెలా ఖరులోగా అన్ని కాలేజీలలో మాదకద్రవ్యాల నిరోధం కోసం కమిటీలను ఏర్పాటు చేయాలని, పాఠశాలల్లో ఈ ఏడాది చివరి నాటికి వీటిని ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు.



సిటీ పోలీసు ఉన్నతాధికారులతో భేటీ అయిన కొత్వాల్ ఆనంద్

సైబర్ నేరగాళ్లను పట్టుకునేందు కు, ఈ తరహా నేరాలను మరింత సమర్థవంతంగా నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఇందుకోసం అన్ని పోలీసు స్టేషన్లలో సిబ్బందికి ప్రత్యేకంగా శిక్షణ ఇప్పించాలని కమిషనర్ ఆదేశించారు. పండగలు, వేడుకలు ప్రశాంతంగా ముగిసేం దుకు శాంతి సంఘాలను పటిష్టం చేయాలని, అ అందరు కలిసి వుండేవిధంగా చూడాలని ఆయన కోరారు.
ఈ సమావేశంలో శాంతి భద్రతల అదనపు కొ త్వాల్ విక్రం సింగ్ మాన్, ట్రాఫిక్ విభాగం అదనపు కొత్వాల్ సుధీర్‌బాబు, క్రైం అండ్ సిట్ అదనపు కొత్వాల్ ఏ.ఆర్ శ్రీనివాస్‌తో పాటు ఎస్‌బి జాయింట్ సిపి విశ్వప్రసాద్, సాయుధ బలగం జాయింట్ సిపి శ్రీనివాసులు, పరిపాలనా విభాగం జాయింట్ సిపి పరిమళా నూతన్‌తో పాటు ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## సంక్షోభంలో పాక్..

## గోధుమ పిండి కోసం తొక్కిసలాట!

**ఇస్లామాబాద్, జనవరి 10:** దాయాది దేశం పాకిస్థాన్ ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతోంది. విదేశీ మారక నిల్వలు ప్రమాదకర స్థాయిలో పడిపోతున్నాయి. ప్రస్తుతం అవి 5.8 బిలియన్ల డాలర్లకు తగ్గి, ఎనిమిదేళ్ల కనిష్టానికి చేరాయి. మూడు వారాల దిగుమతులకే సరిపోతున్నాయని సెంట్రల్ బ్యాంకు ఆఫ్ పాకిస్టాన్ నివేదిక వెల్లడిస్తోంది. దీనిపై ఆ దేశ ఆర్థిక మంత్రి ఇషాఖ్ దార్ స్పందించారు. తమ దేశం దివాళా తీయదని, ఈ పరిస్థితికి ఇమ్రాన్ ఖాన్ నేతృత్వంలోని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలే కారణమని నిందించారు. అయితే ఆర్థిక నిపుణుల అంచనాలు మాత్రం ఇందుకు విరుద్ధంగా ఉన్నాయి. పాక్ ఆర్థిక వ్యవస్థ దివాళాకు దగ్గరగా ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక ఇక్కడ గోధుమల కొరత వల్ల అందరికి పిండి అందుబాటులో ఉండడం లేదు. సబ్సిడీలో లభించే గోధుమ పిండి కోసం వేలాది మంది ప్రజలు గంటల కొద్దీ వేచి చూడాల్సి వస్తోంది. దాంతో ఖైబర్ ఫంక్తుఖ్వా, సింధ్, బలూచిస్థాన్ వంటి ప్రాంతాల్లో తొక్కిసలాట జరిగినట్లు వార్తలు వచ్చాయి. రేషన్ దుకాణాల వల్ల తోపులాటలు సర్వసాధారణమైనట్లు తెలిసింది. భద్రతా బలగాల పహారాలో పిండిని పంపిణీ చేసేందుకు వాహనాలు వస్తున్నాయి. వాటి చుట్టూ జరిగే తోపులాటలు తీవ్ర గందరగోళ పరిస్థితులకు దారితీస్తున్నాయి. ఉద్రిక్తతల కారణంగా కొందరు ప్రాణాపాయ స్థితిలోకి జారుకుంటున్నారు. ఇటీవల సింధ్ ప్రావిన్స్‌లోని ఒక దుకాణంలో పిండి తక్కువగా ఉండడంతో తొక్కిసలాట జరిగింది. దాంతో ఒక వ్యక్తి మృతి చెందాడు. తన ఆరుగురు సంతానం ఆకలి తీర్చేందుకు ప్రయత్నించి చివరికి ప్రాణాలు కోల్పోవడం తీవ్రంగా కలచివేసింది.

# పక్కా బ్లాక్ బస్టర్..రాసిపెట్టుకోండి

## -వీరసింహారెడ్డి' మూవీ దర్శకుడు గోపీచంద్ మలినేని

గాడ్ ఆఫ్ మాసస్ నటసింహ నందమూరి బాలకృష్ణ హీరోగా, బ్లాక్‌బస్టర్ మేకర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం వీరసింహారెడ్డి.. శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్‌యెర్నేని, వై.రవిశంకర్ భారీగా నిర్మిస్తున్నారు.. ఈసినిమా రిలీజ్‌డేట్ దగ్గర పడటంతో యూనిట్ జోరుగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తోంది.. థమన్ సంగీతం అందిస్తున్నారు. మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా నాలుగోపాట మాస్ మొగుడు..ను గ్రాండ్‌గా విడుదల చేశారు. బాలకృష్ణ శ్రుతిహాసన్‌పై థమన్ మాసివ్.. ఎనర్జిటిక్ ట్రాక్‌ను అందించారు.. మనో, రమ్య బెహరా సూపర్ ఎనర్జిటిక్‌గా పాడారు. రామజోగయ్య శాస్త్రి రచించారు.. ఈపాటలో బాలయ్య లైవ్లీగా , గ్రేస్‌ఫుల్ డ్యాన్స్ మూమెంట్స్‌తో మెస్మరైజ్ చేశారు. శ్రుతిహాసన్ చాలా అందంగా





కన్పించింది. వైబ్రెంట్ సెట్స్‌లో ఈపాటను చిత్రీకరించారు. విజవల్స్ కలర్‌ఫుల్‌గా ఉన్నాయి.. ఆఖరి విజువల్‌లో పవన్‌కల్యాణ్ సెట్‌లోకి రావటం కన్పించింది.. ఈసందర్భంగా జరిగిన ఈవెంట్ లో దర్శకుడు మలినేని గోపీచంద్ మాట్లాడారు. ఈచిత్రం సెన్సార్ పూర్తయిన తర్వాత బ్లాక్‌బస్టర్ అని కాల్స్ వస్తున్నాయన్నారు. చాలా ఆనందంగా ఉందన్నారు. ఒంగోలు ఈవెంట్‌లో రిలీజ్ చేసిన ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు. ఇది బాలయ్యబాబు మాస్‌లా ఉంటుందో జస్ట్ శాంపిల్ మాత్రమే అన్నారు. సినిమాలో మామూలుగా ఉండదని అన్నారు.. పండక్కి రాబోయే రెండు చిత్రాలు పెద్ద విజయాలు సాధించాలని మెగాస్టార్ చిరంజీవిగారు మనస్ఫూర్తిగా కోరకున్నారని అన్నారు. చిరంజీవిగారికి హృదయపూర్వక శుభాకాంక్షలు అని అన్నారు. వీరసింహారెడ్డి లాగే వాల్తేరు వీరయ్య పెద్దహిట్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. అన్నీ మా సినిమాలే అన్ని సినిమాలు బావుండాలి అన్నారు. కార్యక్రమంలో రామజోగయ్యశాస్త్రి తదితరులు మాట్లాడారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు, యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయాలు : నభా నటేష్‌కు సర్జరీ



ఇస్మార్ట్‌శంకర్ బ్యూటీ నభా నటేష్ ఇపుడు కొంత గ్యాప్ తీసుకున్నట్టు తెలిసిందే.. ఇందుకు కారణం కూడ ఉంది.. ఆ విషయాన్ని చెబుతూ,. ' గడిచిన ఏడాదిచాలా కష్టంగా సాగిపోయింది. నాకొక ప్రమాదం జరిగింది.. అపుడే నా ఎడమ భుజానికి తీవ్ర గాయమై క్లిష్టమైన సర్జరీ చేయించుకోవాల్సి వచ్చింది.. అని తన ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్ ద్వారా నభానటేష్ తెలిపారు.. చికిత్సలో భాగంగా తను తీవ్రమైన శారీరక, మానసిక బాధను ఎదుర్కొన్నట్టు పేర్కొన్నారు.. తాను మళ్లీ నటించటం మొదలుపెడతానని, తిరిగి చిత్రాలు చేస్తానని పేర్కొంది..




ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీమేకర్స్ పతాకంపై నిర్మాతలు యెర్నేని నవీన్, వై.రవిశంకర్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో వీరసింహారెడ్డి , మెగాస్టార్ చిరంజీవి బాబీ కొల్లి కాంబినేషన్‌లో వాల్తేరు వీరయ్య చిత్రాలు సంక్రాంతి కానుకగా ప్రపంచ వ్యాప్తంగా విడుదల అవుతున్నాయి.. వీరసింహారెడ్డి ఈనెల 12న విడుదల కానుండగా, వాల్తేరు వీరయ్య ఈనెల 13న విడుదల కాబోతోంది.. ఈరెండు చిత్రాల్లో స్టార్ హీరోయిన్ శృతిహాసన్ హీరోయిన్‌గా నటించటం విశేషం.. ఈసందర్భంగా శృతిహాసన్‌తో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..




**ఈ సంక్రాంతికి డబుల్‌ట్రీట్ ఇస్తున్నారు కదా.. ఎలా అన్పిస్తోంది?**

నిజానికి ఇది నేను ఊహించలేదు.. నా కెరీర్‌లో ఇలా జరగటం రెండోసారి. ఏడళ్లే క్రితం నేను చేసిన రెండు సినిమాలు ఒకేసారి విడుదల అయ్యాయి. చాలా ఏళ్ల తర్వాత ఇపుడు మరోసారి సంక్రాంతికి రెండు పెద్దసినిమాలు బాలకృష్ణగారు, చిరంజీవిగారు లాంటి ఇద్దరు లెజెండరీ స్టార్‌ల సినిమాలు విడుదల అవుతున్నాయి. చాలా ఆనందంగా ఉంది. ఈ విషయంలో చాలా అదృష్టంగా ఫీలవుతున్నా..

**రెండు సినిమాల్లోని ఏ క్యారెక్టర్ బావుందో అనే పోలికలు అభిమానుల్లో వస్తాయి కదా.. ఈ విషయంలో ఒత్తిడి ఉందా?**

పోలికలు పెట్టుకునే అవకాశం లేదండీ.. ఎందుకంటే రంఎడు భిన్నమైన కథలు.. భిన్నమైన పాత్రలు. వీరసింహారెడ్డిలో నా పాత్ర ఫన్‌ఫుల్‌గా ఉంటుంది. వాల్తేరు వీరయ్యలో పూర్తిగా డిఫరెంట్. రెండు పాత్రలు సవాల్‌లో కూడుకున్నవి .. వాల్తేరు వీరయ్యలోనా పాత్రను దర్శకుడు బాబీ చక్కగా డిజైన్ చేశ్వారు. ఈ విషయంలో ఆయనకు థాంక్స్ చెప్పాలి.. వీరసింహారెడ్డి విషయానికొస్తే. నాపాత్రలో కామెడీ ఉంటుంది. కామెడీ చేయటం చాలా కష్టం.. అందుకే ఏపాత్రకు ఆపాత్రే ప్రత్యేకం.

**'వాల్తేరు వీరయ్య'లో మెగాస్టార్‌తో ఫైట్ కూడ ఉందని విన్నాం?**

అవునండి.. రామ్‌లక్ష్మణ్ మాస్టర్లు చాలా మంచి కాన్సెప్ట్‌తో వచ్చారు. నాకు యాక్షన్ అంటే చాలా ఇష్టం.. ఆ ఫైట్ గురించి ఇపుడే చెప్పేస్తే ప్రేక్షకులకు థ్రిల్‌పోతుంది (నవ్వుతూ)..

**చిరంజీవి, బాలకృష్ణ చాలా మంచి డ్యాన్సర్లు. వారితో డ్యాన్స్‌చేయటం కష్టం అన్పించిందా?**

వారితో డ్యాన్స్ చేయటం నైస్ ఎక్స్‌పీరియన్స్.. వారిద్దరూ చాలా మంచిడ్యాన్సర్లు.. సుందరి పాట చాలా వైడ్‌గా రీచ్ అయ్యింది.. శ్రీదేవి చిరంజీవి సాంగ్ కూడ అద్భుతంగా వచ్చింది.

**ఇందులో ఒక పాట చాలా వేడిలో మరో పాట విపరీతమైన చలిలో తీశారు కదా.. సవాల్‌గా అన్పించిందా?**

వేడి మనకి సవాల్ కాదు.. కానీ చలిని మాత్రం హ్యాండిల్ చేయటం చాలా కష్టం.. ఆ చలికి తట్టుకోవటం ఒక కోట్‌తో సరిపోదు.. నాలుగు కోట్స్ కావాలి.. యూనిట్ అంతా నాలుగైదు లేయర్ల కోట్స్ వేసుకున్నారు.. చిరంజీవిగారు కూడ చాలా హార్డ్‌వర్క్‌చేశారు. అయితే ఫైనల్‌గా అవుట్‌పుట్ చూసేసరికి మేం పడిన కష్టం అంతా మర్చిపోయాం..

**ఇద్దరుస్టార్ హీరోలతో కలిసి పనిచేయటం ఎలా అన్పించింది?**

బాలకృష్ణగారు, చిరంజీవిగారితో పనిచేయటం గొప్ప అనుభవం.. బాలకృష్ణగారు చాలా పాజిటివ్ ఎనర్జీతో ఉంటారు. దేవుడిని బలంగా నమ్ముతారు. చిరంజీవిగారు చాలా ప్రశాంతత, సున్నితంగా ఉంటారు. వారిద్దరి నుంచి చాలా మంచి విషయాలు నేర్చుకున్నాను.

**మైత్రీ మూవీస్ మేకర్స్‌తో వర్క్‌చేయటం గురించి?**

మైత్రీ మూవీ మేకర్స్ మొదటి సినిమా శ్రీమంతుడులో పని చేశాను. అప్పటి నుంచి ఇప్పటి వరకు వారి జర్నీ అద్భుతం.. చాలా మంచి సినిమాలు తీశారు. వండర్‌ఫుల్ నిర్మాతలు. ఒకేసారి రెండు పెద్ద సినిమాలు తీసుకురావటం మామూలు విషయం కాదు.. చాలా హార్డ్‌వర్క్ చేశారు. నవీన్‌గారు, రవిగారు చాలా పాజిటివ్‌గా ఉంటారు. ఎవరికైనా సహాయం చేసే గుణం ఉన్న నిర్మాతలు.

**సంక్రాంతిని ఎలా సెలబ్రేట్ చేసుకోబోతున్నారు?**

సంక్రాంతి పండుగ నేను తెలుగు పరిశ్రమలోకి అడుగుపెట్టిన తర్వాత నా జీవితంలోకి వచ్చింది. తమిళ్‌లో పొంగిల్ అంటాం.. అందరిలాగే ఆ రోజుపూజ చేయటం, ఫ్యామిలీతో గడపటం ఇష్టం..

**కొత్త సినిమాలు?**

ప్రభాస్‌గారు, ప్రశాంత్‌నీల్ గారితో 'సలార్' చేస్తున్నా.

# 'వరల్డ్ ఆఫ్ శబరి' గ్లింప్స్ విడుదల



విలక్షణ పాత్రల్లో కన్పిస్తూ, పాత్రకు తగ్గట్టుగా స్టైల్, యాక్టింగ్ మారుస్తున్న నటి వరలక్ష్మీ శరత్‌కుమార్.తెలుగు సినిమా ఇండస్ట్రీలో మోస్ట్ హ్యాపెనింగ్ లేడీగా పేరుతెచ్చుకున్నా రామె.. ఆమె ప్రధాన పాత్రలో నటించిన పాన్‌ఇండియా మూవీ శబరి.. మహా మూవీస్ పతాకంపై మహర్షి కూండ్ల సమర్పణలో మహేంద్రనాథ్ కూండ్ల నిర్మిస్తున్నారు. అనిల్ కాట్జ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో రూపొందుతోంది.. వరల్డ్ ఆఫ్ శబరి పేరుతో మంగళవారం వీడియోగ్లింప్స్‌ను విడుదల చేశారు. సినిమాలో మెయిన్ క్యారెక్టర్లు ఇంట్రడ్యూస్ చేయటంతో పాటు సుమారు నిముషం నిడివి గల వీడియోలో శబరి టీం మూడ్ ఎలా ఉంటుందనేది చూపించారు. ప్రకృతికి చిరునామా లాంటి ఓ హిల్ స్టేష్‌లో ఓ మహిళ. తన చిన్నారి కుమార్తెతో జీవిస్తుంటుంది. మమ్మీ.. అనే అరుపుతో ఒక్కసారి మూడ్ మారింది.. మృగం మీ ఇంటిలోకి అడుగుపెడితే.. మీరు ప్రేమించే మనుషులను కాపాడుకోవటం కోసం ఎంత దూరం వెళతారు... అని వీడియోలో ఓ కోట్ వచ్చింది. విజువల్స్ బాగున్నాయి.. పాపను ఎవరో కిడ్నాప్ చేసినట్టు తెలుస్తోంది.. గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారు. స్ట్రాంగ్ ఎమోషనల్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది. షూటింగ్ పూర్తిచేసుకుంది..

# ఫెస్టివల్ స్పెషల్‌గా 'సంక్రాంతి తకధై'

ఏటా సంక్రాంతి పండుగ కోసం తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తారనే సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా



పండుగ వాతావరణం ఉట్టిపడేలా 'సంక్రాంతి తకధై' పాటను సోషల్‌మీడియా ద్వారా విడుదల చేశారు. అనీ మాస్టర్ నృత్య దర్శకత్వంలో శరద్ గుమస్తే నిర్మించిన సంక్రాంతి తకధై.. పాటకు అనూప్ రూబెన్స్ అద్భుతమైన మ్యూజిక్ కంపోజిషన్, మానస్ నాగులపల్లి, బిగ్‌బాస్ ఫేం కీర్తి భట్, నిఖిల్ నటించారు అంతేకాకుండా ఈ పాటలో కన్నడ సూపర్‌స్టార్‌రమేష్ అరవింద్ స్పెషల్ అప్పియరెన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అవినాష్ రావి నూతల రచించారు. అనూప్ మీనన్, లక్ష్మీ హిసల్ అద్భుతంగా ఆలపించారు. విజువల్స్ కూడ ఆకట్టుకున్నాయి.

# 'జీ2'ని ప్రపంచ వ్యాప్తంగా తీసుకెళ్తాం: అడివి శేష్

ప్రామిసింగ్ హీరో అడివి శేష్ తన తదుపరి ప్రాజెక్టుగా గూఢచారి సీక్వెల్ అయిన జీ2ను ఇటీవల ప్రకటించారు. గూఢచారి ఇండియాలో సెట్ చేయగా, జీ2 ఇంటర్నేషనల్‌గా ఉండుంది. ఈచిత్రానికి శేష్ స్వయంగా కథను అందించారు. టీజీ విశ్వప్రసాద్, అభిషేక్ అగార్వాల్ ఆర్ట్స్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్,ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్ ఇండియా



ప్రై.లి. బ్యానర్లపై సంయుక్తంగా నిర్మిస్తున్నారు. మంగళవారం జీ2 యూనిట్ మీడియాతో మాట్లాడింది.. అడివి శేష్ మాట్లాడుతూ, జీ2ను ఒక ఫ్రాంచైజీగా ప్రపంచ వ్యాప్తంగా తీసుకెళ్లాలనే తపన ఉందన్నారు. కొత్త దర్శకుడు వినయ్‌కు గ్రేట్ విజన్ ఉందన్నారు. మా నిర్మాతలకు కృతజ్ఞతలు అని అన్నారు.. జీ2 ఆల్ ఇండియా ఫ్రాంచైజీగా మారబోతోందన్నారు.. శ్రీచరణ్ సంగీతం అందిస్తున్నారని అన్నారు.

# స్పీకర్లు పగిలిపోతాయి: థమన్



నందమూరి బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లోరాబోతున్నచిత్రం వీరసింహారెడ్డి.. ఈచిత్రం ఈనెల 12న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. మైత్రీ మూవీమేకర్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది.. ఈసందర్భంగా సంగీత దర్శకుడు థమన్‌తో ఇంటర్వ్యూ విశేషాలు.ఆయన మాట ల్లోనే.. వీరసింహారెడ్డి కోసం చాలా హార్డ్‌వర్క్‌చేశాం.. ఈచిత్రం వేరే రేంజ్‌లో ఉంటుంది.. బాలకృష్ణగారి కల్ట్ మూవీ ఇది.. బాలకృష్ణగారిని ఫ్యామిలీ, మాస్ ఆడియెన్స్ ఎంత అభిమానిస్తారో వీరసింహారెడ్డి రిజల్ట్ చెబుతుంది..ఈచిత్రానికి అఖండతో పోలిక ఉండదు.. ఎమోషనల్‌గా హై సిస్టర్ సెంటిమెంట్, బాలకృష్ణగారి మాస్ అదిరిపోతుంది.. గోపీచంద్ బాలకృష్ణగారి అభిమానిగా చాలా గొప్పగా తీశారు. నేపథ్య సంగీతం కూడ చాలా బాగా వచ్చింది. బాలయ్యగారి ద్విపాత్రాభినయం చాలా అద్భుతంగా ఉంటారు.. ఈపాత్రలను దర్శకుడు చాలా బాగా డిజైన్ చేశారు.. సంక్రాంతి పోటీ అనేది ప్రతిచోటా ఉంటుంది.. పోటీ ఉన్నపుడే మంచి కంటెంట్ వస్తుంది.. ఆరోగ్యకమైన పోటీ మంచి విషయమే కదా.. అన్ని సినిమాలు గొప్పగా ఆడాలి. అందరూ బాగుండాలి.. తెలుగు సినిమా ఇపుడు మంచి స్థితిలో ఉంది.. చిరంజీవిగారి వాల్తేరు వీరయ్య, బాలకృష్ణగారి వీరసింహారెడ్డి రెండూ గొప్పగా ఆడాలని కోరుకుంటున్నాను. వీరసింహారెడ్డిలో కూడ స్పీకర్లు పగులుతాయి.. జాగ్రత్త అని ముందే చెప్పాను.. బాలకృష్ణగారి చూస్తేనే ఎక్కువ వాయించేయాలని అన్పిస్తుంది.. నన్ను ఏం చేమమంటారు (నవ్వుతూ) బాలయ్యగారి కటౌట్ ఎక్కువ మ్యూజిక్ అడుగుతుంది.. నేనేం చేయలేను. ఈచిత్రంలో బాలయ్యగారి లుక్స్ అదిరిపోతాయి.. కొత్త సినిమాల విషయానికొస్తే రామ్‌చరణ్ గారితో సినిమా అల్బమ్ పూర్తయింది.. మహేష్‌బాబుగారి సినిమా వర్క్ జరుగుతోంది.


# మాటలు గుర్తుండిపోతాయి

## -'వినరో భాగ్యము విష్ణు కథ' టీజర్ రిలీజ్ ఈవెంట్‌లో కిరణ్ అబ్బవరం



మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ జీఎ2 పిక్చర్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న చిత్రం వినరో భాగ్యము విష్ణు కథ.. బన్నీవాసు నిర్మాత.. ఈసినిమా టీజర్, రిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ, చాలా మంది యంగ్ మేకర్స్‌కు అల్లు అరవింద్‌గారు ఇన్‌స్పైరింగ్‌అన్నారు. గీతా ఆర్ట్స్‌లో ఏదైనా వర్క్‌చేస్తే చాలు అనుకునే వాళ్లు చాలా మంది ఉన్నారన్నారు.. నాకు ఈ అవకాశం ఇచ్చిన వాసుగారికి థాంక్స్ అన్నారు. ఫిబ్రవరి 17న విడుదల అవుతుందన్నారు.. గీతా ఆర్ట్స్‌లో గుర్తుండిపోయే సినిమా అవుతుందన్నారు.. ఈసినిమాలో డైలాగులు అలా గుర్తుండిపోతాయన్నారు. సినిమాచాలా ఇంపాక్ట్ ఫుల్‌గా ఉంటుందన్నారు. నిర్మాత బన్నీవాసు మాట్లాడుతూ, మా సంస్థ చాలా మంది కొత్త దర్శకులకు ఫ్లాట్‌ఫామ్ అవ్వాలని అనుకున్నామని, సాంగ్స్‌కు మంచి స్పందన వస్తోందన్నారు.. కార్యక్రమంలో సంగీత దర్శకుడు చైతన్ భరద్వాజ్, లిరిసిస్ట్ కళ్యాణ్ చక్రవర్తి, దర్శకుడు మురళి కిషోర్, హీరోయిన్ కశ్మీర పర్దేశీ తదితరులు మాట్లాడారు.

# 'కళ్యాణం కమనీయం' ఒక లైఫ్ ఎక్స్‌పీరియన్స్: హీరో సంతోష్ శోభన్



పేపర్ బాయ్, ఏక్‌మినీ కథ, మంచి రోజులు వచ్చాయి.. వంటి చిత్రాలతో టాలెంటెడ్ యంగ్ హీరోగా పేరుతెచ్చున్నారు సంతోష్ శోభన్.. ఆయన నటించిన తాజా చిత్రం కళ్యాణం కమనీయం.. ఇందులోప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటించింది. యూవీ కాన్సెప్ట్స్ నిర్మాణంలో దర్శకులు అనిల్ కుమార్ ఆళ్ల రూపొందించారు.. సంక్రాంతి పండుగ సందర్భంగా ఈనెల 14న ఈచిత్రం విడుదల కానుంది.. ఈసందర్భంగా హీరో సంతోష్ శోభన్ మీడియాతో మట్లాడారు. ఆయన మాటల్లోనే.. సంక్రాంతికి సిని మా రిలీజ్ చేసుకోవాలనేది నా కల.. అది ఈచిత్రంతో తీరుతోం ది.. బిగ్‌స్టార్స్ సినిమాలు కూడ విడుదల అవుతున్నాయి. కోవిడ్ తర్వాత ఇది బిగ్ సంక్రాంతి ఫర్ టాలీవుడ్ అనుకుంటున్నాను. నేనైతే రిలీజ్ ప్రకారం వీరసింహారెడ్డి, వాల్తేరు వీరయ్య, వారసుటు చిత్రాలు చూస్తాను.. వీటితోపాటు నా సినిమా కాబట్టి కళ్యాణం కమనీయం మరింత స్పెషల్ అనుకుంటా.. నాన్న దర్శకత్వంలో ప్రభాస్ అన్న నటించిన వర్షం సినిమా కూడ సంక్రాంతికి రిలీజ్ అయ్యింది.. ఇవన్నీ కోఇన్సిడెంటల్‌గా మా మూవీకి కలిసొచ్చాయి.. ఏక్‌మినీ కథ సమయంలో ఈచిత్రం కథ విన్నాను.. నా మిత్రుడు సినిమా కోప్రొడ్యూసర్ అజయ్ దర్శకుడు అనిల్ కుమార్‌ను పరిచయం చేశారు. ఆయన చెప్పిన కథ బాగా నచ్చింది. మనం రెండు రకాల సినిమాలు చూస్తుంటాం... ఒకటి అస్పిరేషనల్, రెండోది రిలేటబుల్.. ఇది మనందరికీ రిలేట్ అయ్యే కథ.. ఇలాంటి కథలు అరుదుగా వస్తుంటాయి.. కథ చెప్పగానే సంతోషంగా ఒప్పుకున్నాను. అలా ఈ ప్రాజెక్టు స్టార్ట్ అయ్యింది.. ఈచిత్రంలో నేను చేసిన శివ క్యారెక్టర్ చాలా జెన్యూన్‌గా ఉంటుంది.. ఇందులో ఫేక్‌నెస్ లేదు. ఆ సిట్యూవేషన్‌కు తగినట్టుగా శివ క్యారెక్టర్ నిజాయితీగా రెస్పాండ్ అవుతుంది. యూవీ క్రియేషన్స్ సంస్థ నా ఫ్యామిలీ బ్యానర్ లాంటిది.. ఇక్కడ మూడు చిత్రాలు చేశాను. మరో ముప్పై చేసేందుకైనా సిద్ధం.. నా లైఫ్‌లో పేరున్న దర్శకులు మారుతి, మేర్లపాక గాంధీ లాంటి వారితో కలిసి పనిచేయటం అదృష్టంగా భావిస్తున్నారు.. ప్రభాస్ అన్న నాకిచ్చే సపోర్ట్ గురించి మాటల్లో చెప్పలేను..

# యుఎస్ క్రికెట్ జట్టులో తెలుగమ్మాయిలు !

మన దేశ క్రీడ కాకపోయినా.. క్రికెట్‌పై అభిమానం భారతీయుల రక్తంలోనే ఉందేమో అనిపించకమానదు. ఈ అభిమానం ఖండాలు దాటినా తరగదని నిరూపిస్తున్నారు భారత సంతతికి చెందిన కొందరు అమెరికన్ అమ్మాయిలు. క్రికెట్‌పై మక్కువతో ఈ క్రీడనే కెరీర్‌గా మలచుకున్న వీరు.. తాజాగా అడర్-19 మహిళల ప్రపంచకప్ కోసంఎంపిక చేసిన అమెరికన్ జట్టులో చోటు దక్కించుకున్నారు. మొత్తం 15 మందితో కూడిన ఈ జట్టులో ఒక్కరు మినహా మిగతా 14 మంది భారత సంతతికి చెందిన అమ్మాయిలే కావడం విశేషం. అందులోనూ


గీతికా

ఆరుగురు తెలుగమ్మాయిలు ఉండడం మరో విశేషం. ఈ నేపథ్యంలో ఈ యువ కెరటాల క్రికెట్ జర్నీ గూర్చి తెలుసుందాం..

**గీతికా కొడాలి. కెప్టెన్....** పిల్లలకు ఆసక్తి ఉన్న రంగాల్లో వారిని ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టించగలరు. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ గీతికా కొడాలి. అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కోలో జన్మించిన ఆమె. చదువుతోపాటు ఆటల్లోనూ రాణించేది. ముఖ్యంగా క్రికెట్‌ను ఇష్టపడే గీతికను తన తల్లిదండ్రులు ఈ దిశగానే ప్రోత్సహిచారు. పదకొండేళ్ల వయసు నుంచే స్నేహితులు, బంధువులతో కలిసి క్రికెట్ ఆడుతూ మురిసిపోయిన ఈ క్రికెట్ లవర్.. 15 ఏళ్ల వయసులో క్యాలిఫోర్నియాలోని 'క్రికెట్ జీల్ అకాడమీ'లో శిక్షణలో చేరింది. అక్కడే ఈ క్రీడలో మరిన్ని నైపుణ్యాలు సంపాదించిన గీతిక. 219లో అమెరికా మహిళల క్రికెట్ జట్టులో చోటుదక్కించుకుంది. తన ఆటతీరును అంతకంతకూ మెరుగుపరచుకుంటూ పోయిన ఆమె.. తాజాగా 'అండర్-19 మహిళల ప్రపంచకప్' కోసం ఎంపిక చేసిన అమెరికా జట్టుకు నాయకత్వం వహించనుంది. మీడియం పేస్ బౌన్సర్లతో ప్రత్యర్థికి చెమటలు పట్టించగల ఈ ట్యాలెంటెడ్ గర్ల్. మరోవైపు ఆల్ రౌండర్ గానూ తనను తాను నిరూపించుకుంటోంది. ఇలా జాతీయ జట్టుకే కాదు. ఈ ఏడాది వెస్టిండీస్ వేదికగా తొలిసారి జరిగిన దేశవాళీ టోర్నీ 'విమెన్స్ కరేబియన్ ప్రీమియర్ లీగ్'లో భాగంగా 'ట్రిన్‌బాగో నైట్ రైడర్స్' జట్టు తరఫు న ఆడిందామె. ఆస్ట్రేలియా క్రికెటర్ జోష్ హేజెల్‌వుడ్ తన అభిమాన క్రికెటర్ అంటోంది గీతిక.

**అంకితా రెడ్డి కొలన్, వైస్ కెప్టెన్....** క్రికెట్‌పై మక్కువతో తొమ్మిదేళ్ల వయసులోనే బ్యాట్ పట్టుకుంది అంకిత. మొదట్లో తన ఫ్యామిలీ గ్యారేజ్‌లో కుటుంబ సభ్యులతో కలిసి సరదాగా క్రికెట్ ఆడేదామె. ఈ క్రమంలో ఆటపై తనకున్న ఇష్టాన్ని, తపనను గుర్తించిన ఆమె తండ్రి అంకితకు ప్రత్యేక శిక్షణ ఇప్పించారు. ఆపై అమెరికాలోనే ప్రముఖ దేశవాళీ క్రికెట్ అకాడమీ అయిన శాన్ రామన్ క్రికెట్ అకాడమీ తరఫున పలు మ్యాచులాడి సత్తా చాటిందామె. గతేడాది జాతీయ జట్టులోకొచ్చిన ఆమె. మెక్సికోలో నిర్వహించిన ఐసిసి మహిళా టి20 ప్రపంచకప్ అమెరికాస్ క్వాలిఫైయిర్ టోర్నమెంట్‌లో పాల్గొంది. అయితే ఎన్ని మ్యాచులాడినా.. బెంగళూరులోని 'కర్ణాటక క్రికెట్ ఇన్‌స్టిట్యూట్'లో తాను చేసిన తొలి అర్ధ సెంచరీ తన కెరీర్‌లో మరపురాని దంటోంది అంకిత. ప్రస్తుతం కుడిచేతి వాటం బ్యాట్స్‌ఉమన్‌గా, వికెట్ కీపర్‌గా కొనసాగు తోన్న ఈ యూత్ స్టార్‌కు ఆస్ట్రేలియా మహిళా క్రికెటర్ అలిస్సా హీలే అంటే ఎనలేని అభిమానమట. ఇక 'గర్ల్స్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్‌లో భాగంగా 'ఉత్తమ వికెట్ కీపర్ అవార్డు'ను కూడా అందుకుంది అంకిత.


అంకితా

**లాస్య ముళ్లపూడి...** తమ ఆటతీరుతో దేశానికి గర్వకారణంగా నిలవాలనుకుంటారు ఎంతోమంది క్రీడాకారులు. లాస్య ముళ్లపూడి కూడా ఇందుకు మినహాయింపు కాదు. క్రికెట్‌పై మక్కువతో చిన్న వయసులోనే ఈ క్రీడలో ఓనమాలు నేర్చుకున్న ఆమె.. క్యాలిఫోర్నియా క్రికెట్ అకాడమీలో తన నైపుణ్యాలకు మరిన్ని మెరుగులద్దుకుంది. ఎడం చేతి వాటం బ్యాట్స్‌ఉమన్‌గా, కుడి చేతి వాటం స్పిన్నర్‌గా ఎదిగిన లాస్య.. తన కోరిక మేరకే.. పిన్న వయసులోనే దేశానికి ప్రాతినిథ్యం వహిస్తోంది. తాను ఈ క్రీడలో రాణించడానికి కుటుంబ సభ్యులు, స్నేహితులు, కోచ్‌ల ప్రోత్సాహమే కారణమంటోన్న ఈ యంగ్ క్రికెటర్.. మ్యాచ్ మొదటి బంతి నుంచి ఆఖరి బంతి వరకు తగ్గని ఉత్సాహాన్ని ప్రదర్శిస్తుంది.


లాస్య


సాయి

**సాయి తన్మయి....** అటు కెరీర్‌లో రాణిస్తూనే.. ఇటు తమ అభిరుచులకూ సమప్రాధాన్యమిస్తుంటారు కొందరు. సాయి తన్మయి కూడా ఇదే కోవకు చెందుతుంది. క్రికెట్‌పై మక్కువతో ఈ క్రీడలో నైపుణ్యాలు నేర్చుకున్న ఆమె.. యూఎస్ఎ మహిళా జట్టులో సభ్యురాలిగా, అండర్-19 జట్టు లోనూ చోటు దక్కించుకుంది. ఈ ఏడాది జనవరిలో నిర్వహించిన ఓ టోర్నీలో భాగంగా యూఎస్ఎ అండర్-19 మహిళల క్రికెట్ జట్టులో పాలుపంచుకొని సత్తాచాటిన తన్మయి. లెగ్ స్పిన్ బౌలింగ్ చేయడంలో నిపుణురాలు. ఇలా క్రికెట్లోనే కాదు. సంగీతం లోనూ ఈ అమ్మాయికి పట్టుంది. అమెరికాలో పుట్టి పెరిగినా తెలుగు మూలాలు మర్చిపోలే దామె. తెలుగు భాషలో స్పష్టంగా మాట్లాడ గలిగే తన్మయి. తెలుగు భక్తి పాటలు, ఇతర పాటల్ని పాడుతూ యూట్యూబ్ వీడియోలు చేస్తుంటుంది. ఇప్పటికే పలు సంగీత పోటీల్లో గెలుపొందిన ఈ మ్యూజిక్ లవర్..

2017లో ఓ ఆల్బమ్‌ని కూడా విడుదల చేసింది. ప్రస్తుతం భారత్, అమెరకాల్లో లైవ్‌షోస్ చేస్తూ సంగీతంపై తనకున్న మక్కువను చాటుకుంటోన్న తన్మయి. క్రికెట్, సంగీతం.. ఈ రెండూ తనకు రెండు కళ్లంటోంది. ❑

# 26వ పాశురం

**మాలే! మణివణ్ణా! మార్గళి**
**నీరాడువాన్,**
**మేలైయార్ శెయ్‌వనకళ్**
**వేండువన**
**కేట్టియేల్, ఞాలత్తైయెల్లామ్**
**నడుంగ ముఅల్వన,**
**పాలన్నవణ్ణత్తు**
**ఉన్‌పాఞ్చశన్నియమే,**
**పోల్వనశంగమ్‌గళ్**
**పోయ్‌ప్పాడుడైయనవే,**
**శాలప్పెరుమ్ పఱైయే**
**పల్లాండిశైప్పారే,**



## తిరుప్పావై

**కోళవిళక్కే కొడియేవితానమే,**
**ఆలినిలైయాయ్! అరుళేలో**
**రెమ్బావాయ్.**

**భావం:** ఆశ్రితులను కాపాడువాడా. మణినిపోలిన శరీర కాంతి గలవాడా. మంచి స్వభావము కలవాడా, మార్గశిర స్నానము చేయుటకు మాకు కావలసిన వస్తువులు కోరి వచ్చినాము. ఈ వ్రతము పూర్వము పెద్దలు ఆచరించినారు. ప్రపంచము వణుకునట్లు ధ్వనిచేయునది, పాలను పోలిన వర్ణముగల పాంచజన్యమును పోలిన శంఖములు, పెద్దదైన 'పర' యనువాద్యము మంగళగానము చేయు భాగవతులు, మంగళదీపములు, ధ్వజమున్నూ మేలుకట్టును మాకు ఇమ్ము అని గోపికలు శ్రీకృష్ణుణ్ణి ప్రార్థిస్తున్నారు.


**ఫలం:** 'పరమపదం లభిస్తుంది' ❑



## చెలి చిట్కా

అప్పడాలను నిల్వ ఉంచిన డబ్బాలో చెంచా కందిపప్పు వేస్తే మెత్తబడ కుండా, మిరిగి పోకుండా ఉంటాయి.

# అందానికి మేలుచేసే తులసి



ప్రతి ఇంటా సులువుగా పెరిగే తులసిలోని ఔషధ గుణాలు ఆరోగ్యానికే కాదు.. అందానికీ మేలు చేస్తాయి అని చెబుతోంది ఆయుర్వేదం.

1. తులసిలో శక్తిమంతమైన యాంటీ మైక్రోబియల్ గుణాలు.. చర్మ వ్యాథులూ, సమస్యలను నయం చేస్తాయి. ఓ మూడు నాలుగు చొప్పున తులసి, వేప ఆకుల్ని తీసుకుని కాసేపు నీళ్లల్లో నానబెట్టాలి. ఆ నీటికి చెంచా తేనె కలిపి ముఖానికి రాసుకోవాలి. ఆరాక కడిగేస్తే చాలు. ఇలా ఓ వారం చేసి చూడండి ఫలితం కనిపిస్తుంది.

2. రాగి చెంబులో నీళ్ల పోసి గుప్పెడు తులసి ఆకులూ, కాసిన్ని గులాబీ రేకలూ వేసి నాననివ్వాలి. రెండు గంటల తర్వాత ఈ నీళ్లను వడకట్టి వాటిని ముఖాన్ని శుభ్రపరిచే యాస్ట్రిజెంట్‌గా వాడుకోవచ్చు.

3. చెంచా తులసి ఆకుల పేస్ట్‌కి పాలల్లో నానబెట్టిన చెంచా ఓట్‌మీల్, చెంచా తేనె, రెండు చెంచాల బ్రౌన్ షుగర్ కలిపి ముఖానికి రాసి నలుగులా రుద్దండి. ఇలా ఓ పదినిమిషాలైనా చేస్తే.. మృతకణాలు తగ్గుతాయి. ముఖంపై మొటిమల మచ్చలూ మాయమవుతాయి. చర్మం కాంతిమంతంగా మారుతుంది.

# పూర్తి అవగాహన అవసరం

పెళ్లయిన కొత్తల్లో చిన్న చిన్న గిల్లికజ్జాలు జరిగితే పెద్దలు 'ఇవన్నీ సహజం. రాను రానూ సర్దుకుంటాయి' అన్న సలహా ఇస్తారు. నిజమే కాలం గడిచేకొద్దీ ఒకరిపై మరొకరికి పూర్తి అవగాహన ఏర్పడుతుంది. అది సానుకూలంగా, ప్రేమబంధంగా



మారాలంటే 'మాట'కు ప్రాధాన్యమివ్వాలంటారు నిపుణులు.

◆ చిన్న సాయాలు, గుర్తుంచుకొని మీకోసమంటూ ప్రత్యేకంగా ఏదైనా తెచ్చినప్పుడు ఆనందించడం, 'థాంక్యూ' చెప్పడం సహజమే! ఒక అడుగు ముందుకేసి దాన్ని చూడగానే మీకనిపించిన అనుభూతిని మాటల్లో చెప్పండి. అందుకున్న మీకే కాదు.. అదాయనకీ మధురానుభూతిగా మారుతుందా క్షణం.

◆ భాగస్వామిలో నచ్చేవీ, నచ్చనివీ రెండూ ఉంటాయి. 'నాకు ఫలానాది చేస్తే నచ్చు తుంది/నచ్చదు' అని చెబుతుంటారు కదా! ఎందుకు నచ్చుతుందో? ఎందుకు నచ్చదో వివరంగా చెప్పండి. మంచిదైతే అభివృద్ధి పరచుకుంటారు. కాదనుకుంటే మారడానికి ప్రయత్నిస్తారు. రెండూ మంచివేగా! ◆ సంతోషాన్నిచ్చిన సందర్భం ఉంది.. మీకు సంతోషం కలిగించిందేదో చెప్పండి. పోనీ అవతలి వ్యక్తి మీరు చేసిన దానికి థాంక్యూ చెప్పారనుకోండి. వారికి సాయం చేయడంలో మీకష్టం చెప్పండి. కృతజ్ఞతగా ఉంటారు. నచ్చకపోయినా చేశారా.. దాన్నీ పంచుకోండి. లేదూ తనకి సాయం చేయడంలో మీకు సంతృప్తి ఉంటే చెప్పండి. మీ తీరేదో అర్థమవుతుంది. ◆ అందరూ అన్నీ చెప్పలేరు. ఎంతసేపూ మీరు చెప్పడమే కాదు. అవతలి వారి ఆసక్తులు, ఇష్టాయిష్టాలనూ కనుక్కోండి. అప్పుడు వాళ్లూ నోరుతెరుస్తారు. అభిప్రాయాలను చెబుతారు. సంతోషం, దుఃఖం గురించి పంచుకుంటారు. ఇవన్నీ భార్యాభర్తల మధ్య సహజంగా జరిగేవే.. చిరునవ్వు, కోపం అలక, చిన్నమాటకు బదులు వివరంగా భాగస్వామిముందుంచుతున్నారంతే! మాట అనే ఈ చిన్న మంత్రాన్ని పాటించి చూడండి. మీరు కోరుకున్న విధంగా జీవితం సాగుతూనే.. బంధం బలపడటాన్ని స్పష్టంగా గమనిస్తారు. ❑

# ముత్యాల ముగ్గు


కె. శ్రీలత
కరీంనగర్




17 చుక్కలు
17 వరుసలు
సరి చుక్కలు



టి.యమ్. దమయంతి
సనత్ నగర్

23 చుక్కలు
13 వచ్చే వరకు
సరి చుక్కలు


బుజ్జి ధారవతి



24 చుక్కలు
4 వరుసలు
4 వచ్చు వరకు

# కొబ్బరి లడ్డు

**కావలసిన పదార్థాలు:** పచ్చి కొబ్బరి తురుము- ఒకటిన్నర కప్పు, నెయ్యి స్పూను, యాలకులపొడి - అర స్పూను, తియ్యని కండెన్స్‌డ్ మిల్క్-ముప్పావుకప్పు, ఎండు కొబ్బరి - పావు కప్పు.

**తయారుచేసే విధానం :** ఓ మందపాటి పాన్‌లో నెయ్యివేసి కాగాక కొబ్బరి తురుమును వేసి అయిదు నిమిషాల పాటు వేయించాలి. దీంట్లోనే తియ్యని కండెన్స్‌డ్‌పాలు,



యాలకులపొడిని కలిపి ఉడికించాలి. కాసేపటికి కొబ్బరంతా దగ్గరికి వస్తుంది. రెండు నిమిషాల తరవాత ఈ మిశ్రమాన్నంతా మరో గిన్నెలోకి వేసుకోవాలి. కాస్త చల్లబడ్డాక లడ్డూల్లా చేత్తో వత్తాలి. వీటిని ఎండు కొబ్బరిలో అదితే ఘుమఘుమలాడే కొబ్బరి లడ్డు రెడీ.

# కొత్త సంవత్సర సంకల్పం..

కొత్త ఏడాదిలో ఎవరికి తోచిన నిర్ణయాలు వాళ్లు తీసుకుంటారు. మీరు కూడా ఏదైనా లోపాన్ని సవరించుకోవాలనో, ఏ అంశంలోనైనా మారాలనో అనుకుంటే వాటిని ఆచరణలో పెట్టండి.. అవి మీ ఆనందాలను రెట్టింపు చేయకపోతే చూడండి..

**గుసగుసలు..** మనకి ఇంటా బయటా ఎన్ని పనులున్నా మధ్యమధ్య ఉబుసుపోని కబుర్లు తప్పకుండా ఉంటాయి. అవి సినిమాలూ షికార్ల లాంటి సరదా విషయాలైతే బాగానే ఉంటుంది. అందులో వంక పెట్టాల్సిందేమీ లేదు. కానీ ఎవరో ఒకరి గురించి ఆరోపణలూ అమమానించే అంశాలైతే మట్టుకు ఆపేయడమే మేలు. ఇలాంటివి ఇవాళ కాకపోతే రేపైనా వాళ్లకి చేరతాయి. బాధ పడతారు.



నిజానికి ఈ ఆక్షేపణలతో మనకూ శాంతి ఉండదు. అవతలి వ్యక్తిలో ఉన్న లోపాల గురించేగా మాట్లాడుతున్నాం, తప్పేం ఉంది అనుకోవద్దు. ఒకవేళ అవి నచ్చలేదంటే ఆ వ్యక్తితోనే ప్రస్తావించడంమేలు. వీలైతే తమని తాము మార్చుకుంటారు. లేదంటే తమ ఇబ్బంది ఏమిటో చెబుతారు. అప్పుడిక మీకూ వారి పట్ల సానుభూతి కలుగుతుంది. చాటున అనడం వల్ల లాభం లేకపోగా శత్రుత్వం ఏర్పడుతుంది. అలాంటి బలహీనత ఉంటే వెంటనే మానేయండి. తోటివాళ్లు చెప్పబోయినా అక్కణ్ణించి వెళ్లపోండి.

**మొక్కలు నాటండి..** .'పర్యావరణ కాలుష్యం రోజు రోజుకీ పెరిగిపోతోంది. ప్లాస్టిక్ నిషేధాన్ని ప్రభుత్వం పెద్దగా పట్టించుకోవడంలేదు. ఇదెంత భయానకమో ఎవరికీ పట్టడం లేదు' అంటూ మనం రోజూ తిట్టుకుంటూనే ఉంటాం. ఇతరుల సంగతలా ఉంచి మనమేం చేయగలమో ఆలోచించండి. ఇకపై ప్లాస్టిక్‌ను దూరం పెడతానని గట్టిగా నిర్ణయించుకోండి. కూరగాయలూ అత్యవసరం సరుకుల కోసం మీ హ్యాండ్‌బ్యాగ్‌లో ఓ వస్త్రసంచి ఉంచుకున్నారంటే పాలిథిన్ కవర్లను నిరోధించినట్లే, మినరల్ వాటర్ బాటిళ్లు కొనకపోవడం లాంటి చర్యలతో మీ వంతు కాలుష్యం తగ్గించండి. మిమ్మల్ని చూసి ఇంకెందరో మారతారు. పనిలో పనిగా ఇంట్లోనో, రోడ్డు పక్కనో, ఖాళీ స్థలంలోనో నెలకి ఒక మొక్క నాటతానని ఒట్టు (ఓత్) పెట్టుకోండి. దీనివల్ల సామాజిక ప్రయోజనంతోబాటు గొప్ప సంతృప్తి మీ సొంతమౌతుంది. ❑

# డెలివరీ తర్వాత ఫిట్‌గా..

క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల అటు శారీరకంగా.. ఇటు మానసికంగా.. ఫిట్‌గా తయారుకావచ్చున్న సంగతి తెలిసిందే. అయితే ప్రసవానంతరం కూడా సరైన ఎక్సర్‌సైజ్ ప్రారంభిస్తే మళ్లీ ఫిట్‌గా తయారయ్యే అవకాశం ఉంది. ఈ క్రమంలో బిడ్డ పుట్టిన తర్వాత వ్యాయామాలు చేయడం వల్ల కలిగే ప్రయాఎజనాలేంటో తెలుసుకుందాం..

**వైద్య సలహా తప్పనిసరి...** బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత కొందరు మహిళలు అవగాహనా లోపంతో ఆల్లిష్ట ప్రకారం, వాళ్లకు ఇష్టమొచ్చిన వ్యాయామాలు చేస్తుంటారు. దీనివల్ల వివిధ ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. అందుకే ప్రసవానంతరం వ్యాయామం మొదలుపెట్టాలనుకుంటే మాత్రం. ఎప్పుడు మొదలుపెట్టాలి? ఏయే వ్యాయామాలు చేయాలి. ఎంతసేపు చేయాలి? తదితర విషయాల్లో డాక్టర్ సలహా తీసుకోవడం తప్పనిసరి.

**ప్రయోజనాలు....** ❖ ప్రెగ్నెన్సీ సమయంలో చాలామంది మహిళలు బరువు పెరగడం సహజం. కాబట్టి వ్యాయామం వల్ల శరీరంలోని క్యాలరీలు తగ్గ తద్వారా బరువు తగ్గే అవకాశం ఉంది.

❖ ప్రసనాంతరం శరీరంలోని అవయవాలు కాస్త బలహీనంగా, సెన్సిటివ్‌గా తయారవుతాయి. కాబట్టి బరువు లెత్తడం, వేగంగా చేసే పనులు.. మొదలైనవి చేయక పోవడం మంచిది. అలాగే బిడ్డ పుట్టిన తర్వాత ఫిట్‌గా తయారవడానికి వాకింగ్ చేయడం మాత్రం మరచిపోవద్దు.


వాకింగ్ చేసేటప్పుడు కాస్త వంగినట్లుగా కాకుండా నిటారుగా నడవాలి.

❖ ప్రసవానంతరం చాలామంది మహిళల్లో శక్తిస్థాయులు తగ్గిపోతాయి. ఫలితంగా నీరసపడిపోతారు. మళ్లీ వారి శరీరానికి శక్తి అందాలంటే వ్యాయామం చేయడం తప్పనిసరి.

❖ తల్లయిన తర్వాత కొందరు మహిళలు పలు రకాల కారణాల వల్ల ఒత్తిడికి గురవుతుంటారు. ఏదో తెలియన భయంతో ఉంటారు. వ్యాయామం చేయడం వల్ల శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారై ఆయా సమస్యల నుంచి ఉపశమన లభిస్తుంది. అలాగే అటు శారీరకంగానూ ఇటు మానసికంగానూ ప్రశాంతత చేకూరుతుంది.

❖ వ్యాయామ వల్ల రాత్రుళ్ల నిద్ర బాగా పట్టే అవకాశమూ ఉంది.

❖. ప్రసవానంతరం కొంతమంది మహిళల్లో నడుంనొప్పి, కాళ్లనొప్పులు.. వంటివి వస్తాయి. అలాంటప్పుడు వ్యాయామమే ఈ సమస్యలకు తగిన పరిష్కారం చూపుతుంది. అయితే ముందు చెప్పుకున్నట్లుగా.. ప్రసవానంతరం వ్యాయామాలు ఎప్పుడు ప్రారంభించాలి.



ఎలాంటి వ్యాయామం ఎంతసేపు చేయాలన్న విషయంలో మాత్రం వైద్యుని సంప్రదించిన తర్వాత మాత్రమే నిర్ణయం తీసుకోవాలి. ❑

# ఇది కచ్చితంగా సవాల్: రోహిత్



**గువహాటి:** శ్రీలంకతో తొలి వన్డే ఆడేందుకు టీమిండియా రెడీ అయింది. గువహాటి వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో శ్రీలంక కెప్టెన్ దాసున్ టాస్ గెలిచాడు. తాము ముందుగా బౌలింగ్ చేస్తామని వెల్లడించాడు. దీనిపై స్పందించిన రోహిత్ శర్మ తాము కూడా ముందుగా బౌలింగ్ చేయాలనే అనుకున్నామని చెప్పాడు. ప్రాక్టీస్ సమయంలోనే ఇక్కడ మంచు ప్రభావం ఉన్నట్లు తమకు అర్థమైందని, అందుకే ముందుగా బౌలింగ్ చేయాలని అనుకున్నానని చెప్పాడు. లంక జట్టు బౌలింగ్ ఎంచుకోవడంతో ఆ అవకాశం లేదన్న రోహిత్ ఇది తమకు ఖచ్చితంగా ఒక సవాల్ అని పేర్కొన్నాడు. అదే సమయంలో వన్డే వరల్డ్ కప్ కూడా భారత్‌లోనే జరగనున్న నేపథ్యంలో మంచు వంటి అంశాలకు కూడా జట్టు అలవాటు పడితే బెటర్ అని అభిప్రాయపడ్డాడు. ఈ మ్యాచ్‌లో ఆడే జట్టులో స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్‌కు చోటు దక్కలేదు. టాస్ సమయంలో జట్టును ప్రకటించిన రోహిత్ జట్టులో సూర్య లేని విషయాన్ని వెల్లడించాడు. చివరగా న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌లో ఆడిన సూర్యకుమార్ పెద్దగా ఆకట్టుకోలేదు. టీ20ల్లో రాణిస్తున్నప్పటికీ అతని వన్డే ఫామ్ అంత గొప్పగా లేదు. ఈ క్రమంలోనే అతన్ని పక్కన పెట్టినట్లు తెలుస్తోంది. అదే సమయంలో ఫామ్ లేక తంటాలు పడుతున్న కెఎల్ రాహుల్‌కు మరో అవకాశం ఇవ్వాలని టీం మేనేజ్‌మెంట్ భావించింది. రోహిత్, గిల్ ఓపెనర్లుగా బరిలో దిగుతున్నారు. శ్రీలంక జట్టులో కూడా ఒక మార్పు చేసినట్లు దాసున్ షనక తెలిపాడు. మహీష్ తీక్షణ ఆడటం లేదని వెల్లడించాడు. అతని స్థానంలో దునిత్ వెల్లెలిగా ఆడుతున్నట్లు చెప్పాడు.

## రెడ్‌హాట్ ఫామ్‌లో ఉన్నవాళ్లకు ఛాన్స్ ఇవ్వలేదని మండిపడుతున్న అభిమానులు

**ముంబయి:** టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్‌పై అభిమానులు మండిపడుతున్నారు. శ్రీలంకతో తొలి వన్డేకు ఎంపిక చేసిన భారత తుది జట్టుపై ఫ్యాన్స్ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ మ్యాచ్‌కు స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్‌తో పాటు యువ ఓపెనర్ ఇషాన్ కిషన్, మణికట్టు స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను ఎంపిక చేయలేదు. రెడ్ హాట్ ఫామ్‌లో ఉన్న ఈ ముగ్గురి ఆటగాళ్లను బెంచ్‌పై కూర్చోబెట్టడాన్ని ఫ్యాన్స్ సహించలేకపోతున్నారు. ఇదేం టీమ్ సెలక్షన్ అని మండిపడుతున్నారు. దాంతో రోహిత్ శర్మ, బిసిసిఐ, హ్యాష్ ట్యాగ్‌లో ట్విటర్‌లో ట్రెండ్ అవుతున్నాయి. శ్రీలంకతో మూడో టీ20లో సెంచరీతో చెలరేగి ఒంటిచేత్తో విజయాన్ని అందించిన సూర్యకుమార్ యాదవ్‌ను బెంచ్‌పై కూర్చోబెట్టడాన్ని ఫ్యాన్స్ జీర్ణించుకోలేకపోతున్నారు. తనకే సాధ్యమైన 360 ఆటతో శ్రీలంక బౌలర్లకు చుక్కలు చూపించిన సూర్యను పక్కనపెట్టడం నమ్మశక్యంగా లేదని మండిపడుతున్నారు. ఫ్యాన్స్‌తో పాటు మాజీ క్రికెటర్లు, విశ్లేషకులు సైతం టీమిండియా మేనేజ్‌మెంట్ నిర్ణయాన్ని తప్పుడుతున్నారు. అసలు ఏ ఉద్దేశంతో టీమ్ సెలెక్ట్ చేస్తున్నారో అర్థం కావడం లేదని, రెడ్ హాట్ ఫామ్‌లో ఉన్న ఆటగాళ్లను పక్కనపెట్టడం ఏం స్ట్రాటజీ అర్థం కావడం లేదంటున్నారు. బంగ్లాదేశ్ పర్యటనలో ఓపెనర్‌గా బరిలోకి దిగి డబుల్ సెంచరీ బాదిన ఇషాన్ కిషన్‌కు టీమ్‌మేనేజ్‌మెంట్ మొండిచెయ్యి చూపించింది. శుభమన్ గిల్‌ను సాకుగా చూపిస్తూ ఇషాన్ కిషన్‌పై వేటు వేసింది. వాస్తవానికి కెఎల్ రాహుల్ కోసమే ఇషాన్‌కిషన్, సూర్యకుమార్ యాదవ్‌ను పక్కనపెట్టినట్లు తెలుస్తున్నది. గత కొంతకాలంగా నిలకడలేని ఫామ్‌తో టీమిండియా ఓటములకు కారణమవుతున్న కెఎల్ రాహుల్‌కు అవకాశాలు ఇవ్వడంపై ఫ్యాన్స్ మండిపడుతున్నారు. రాహుల్‌ద్రవిడ్, రోహిత్ శర్మలే కెఎల్ రాహుల్‌కు అనవసర ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపిస్తున్నారు. వెటరన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ పరిస్థితి అయితే మరీ దారుణంగా ఉంది. గతేడాది కాలంగా బెంచ్‌కే పరిమితం అవుతున్న ఈ మణికట్టు స్పిన్నర్ వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నా పట్టించుకోవడం లేదు. డబుల్ సెంచరీతో చేసిన ఇషాన్‌కిషన్, సెంచరీతో సూపర్ ఫామ్‌లో ఉన్న సూర్యకుమార్‌యాదవ్, బంగ్లా పర్యనటనలో సత్తా చాటిన కుల్దీప్‌యాదవ్‌ను పక్కన పెట్టడం ఏంటో తమకు అర్థం కావడం లేదని, టీమిండియాను ఆ దేవుడే కాపాడాలని, జట్టును పదేపదే మార్చడంతో రెండు ప్రపంచకప్‌లు కోల్పోయినా బుద్ధి రాలేదని ఘాటుగా విమర్శిస్తున్నారు.



## ఆట



# తొలి వన్డేలో భారత్ విజయం

## శతక్కొట్టిన విరాట్ కోహ్లీ

**గౌహాతి, జనవరి 10:** శ్రీలంకతో జరిగిన తొలి వన్డేలో భారత జట్టు 67 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. భారత్ నిర్దేశించిన 374 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 306 పరుగులు చేసి పరాజయం పాలైంది. శ్రీలంక కెప్టెన్ దాసున్ షనక ఒంటరి పోరాటం చేసి సెంచరీ సాధించినప్పటికీ జట్టును విజయ తీరాలకు చేర్చలేకపోయాడు. భారీ విజయ లక్ష్యంతో బ్యాటింగ్ చేపట్టిన శ్రీలంకకు ఆరంభం కలిసి రాలేదు. 19 పరుగుల వద్ద అవిష్క ఫెర్నాండో వికెట్‌ను కోల్పోయిన శ్రీలంక..ఆ తర్వాత 23 పరుగుల వద్ద మరో వికెట్‌ను, 64 పరుగుల వద్ద మూడో వికెట్‌ను కోల్పోయింది. క్రీజులో పాతుకుపోయిన ఓపెనర్ పాథుమ్ నిశ్శంక మాత్రం భారత బౌలర్లకు ఎదురొడ్డి నిలిచాడు. 80 బంతుల్లో 11 ఫోర్లతో 72 పరుగులు చేసి అవుటయ్యాడు. చరిత్ అసలంక 23 పరుగులకు, ధనంజయ డి సిల్వా 47 పరుగులకు అవుటయ్యారు. కెప్టెన్ షనక ఇన్నింగ్స్ ప్రారంభించే సమయానికే టాపార్డర్ పెవిలియన్ దారి పట్టింది. దాంతో, టీమిండియాను జాగ్రత్తగా ఎదుర్కొంటూ వికెట్‌ను కాపాడుకుంటూ పరుగులు తీశాడు. మొత్తంగా 88 బంతుల్లో 12 ఫోర్లు, 3 సిక్సర్లతో సెంచరీ(108) సాధించాడు. అంతకుముందు టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 373 పరుగుల భారీ స్కోర్ సాధించింది. భారత బ్యాటర్లు దుమ్మురేపారు. టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ శతక్కొట్టగా రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ హాఫ్ సెంచరీలతో రాణించారు. దాంతో శ్రీలంక ముందు టీమిండియా 374 పరుగుల భారీ లక్ష్యాన్ని నమోదు చేసింది. రోహిత్, శుభమన్‌గిల్ అద్భుత ఆరంభానికి విరాట్ కోహ్లీ సెంచరీ తోడవడంతో భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 373 పరుగులు చేసింది. శ్రీలంక బౌలర్లలో కసున్ రజితా మూడు వికెట్లు తీయగా దిల్షాన్ మదుషంక, చమిక కరుణరత్నే, డసన్ షనక, ధనుంజయ డిసిల్వా తలో వికెట్ తీసారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా ఓపెనర్లు రోహిత్ శర్మ, శుభమన్‌గిల్ శుభారంభం అందించారు. ఆరంభం నుంచే శ్రీలంక బౌలర్లపై రోహిత్ ఎదురుదాడికి దిగగా శుభమన్ తనదైన శైలిలో పరుగులు రాబట్టాడు. దాంతో పవర్ ప్లేలో టీమిండియా వికెట్ నష్టపోకుండా 75 పరుగులు చేసింది. కెప్టెన్ రోహిత్‌శర్మ 83 పరుగులు చేసి సెంచరీ ముంగిట అవుటయ్యాడు. శుభమన్‌గిల్ 70, శ్రేయాస్ అయ్యర్ 28, కెఎల్ రాహుల్ 39, హార్దిక్ పాండ్యా 14 పరుగులు చేశారు. శ్రీలంక బౌలర్లలో కాసున్ రజిత 3 వికెట్లు పడగొట్టాడు. భారత బౌలర్లలో ఉమ్రాన్ మాలిక్ 3 వికెట్లు పడగొట్టాడు. ఈ విజయంతో మూడు వన్డేల సిరీస్‌ను 1..0తో భారత్ శుభారంభం చేసింది.

## సచిన్ రికార్డును అధిగమించిన కోహ్లీ

**న్యూఢిల్లీ:** టీమిండియా క్రికెట్ అభిమానులకు తన బ్యాటింగ్‌తో అలరించే స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ. తన ఫామ్‌ను కొనసాగిస్తూ శ్రీలంకతో తొలి వన్డేలో సెంచరీ బాదేశాడు. వన్డే ప్రపంచకప్ జరిగే ఈ యేడాది విరాట్ కోహ్లీ అద్భుతంగా ప్రారంభించడం విశేషం. ఇదే ఫామ్‌ను కొనసాగిస్తే మాత్రం భారత్‌కు అదనపు బలం కావడం ఖాయం. ఇక ఈ సెంచరీతో విరాట్ కోహ్లీ పలు రికార్డులను తన ఖాతాలో వేసుకొన్నాడు. స్వదేశంలో 20 సెంచరీలు సాధించి, సచిన్‌తో సమంగా కోహ్లీ నిలిచాడు. అయితే మొత్తం 49 వన్డే సెంచరీల్లో సచిన్ 20 కొట్టగా కేవలం 102 వన్డేల్లోనే 20 సెంచరీలు భారత్ వేదికగా బాదాడు. శ్రీలంకపై అత్యధికంగా సెంచరీలు సాధించిన బ్యాటర్‌గా విరాట్ రికార్డు సృష్టించాడు. ఇంతకుముందు ఎనిమిదేసి శతకాలతో సచిన్, కోహ్లీ సమంగా ఉండేవారు. ఇప్పుడు 9వ సెంచరీని కోహ్లీ తన ఖాతాలో వేసుకొన్నాడు. అలాగే ఆస్ట్రేలియా, శ్రీలంక జట్లపై తొమ్మిది సెంచరీలు సాధించిన బ్యాటర్‌గా అవతరించాడు. అన్ని ఫార్మాట్లలో కలిపి విరాట్ శతకాల సంఖ్య 73కి చేరింది. ఇందులో 27 టెస్టు సెంచరీలు కాగా మరో 45 వన్డే శతకాలు ఉన్నాయి. గతేడాది ఆసియా కప్‌లో తొలిసారి టీ20ల్లోనూ సెంచరీ నమోదు చేశాడు. దీంతో సచిన్ తర్వాత విరాట్ అత్యధిక శతకాలతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. ప్రస్తుతం వన్డేల్లో విరాట్ కోహ్లీ 12,584 పరుగులతో ఆరో స్థానంలో ఉన్నాడు. అతడి కాస్త దూరంలో జయవర్ధనె ఉన్నాడు. ఇక ఈ జాబితాలో సచిన్ 18,426 పరుగులతో అగ్రస్థానంలో ఉండడం విశేషం.

## చందా కొచ్చర్ జైలు నుంచి విడుదల..

**న్యూఢిల్లీ, జనవరి 10:** ఐసిఐసిఐ బ్యాంకు మాజీ సిఇఒ చందా కొచ్చర్, ఆమె భర్త చందా కొచ్చర్ అరెస్ట్ అక్రమమంటూ బాంబే హైకోర్ట్ తీర్పు వెలువరించింది. దీంతో మంగళవారం చందా, దీపక్ కొచ్చర్‌లు జైలు నుంచి విడుదలయ్యారు. నిబంధనలకు విరుద్ధంగా విడియో కాన్ గ్రూప్‌కు రూ.3 వేల కోట్ల రుణం మంజూరు చేశారంటూ గతేడాది డిసెంబరు 23న సిబిఐ అధికారులు కొచ్చర్ దంపతుల్ని అరెస్ట్ చేశారు. జనవరి 25న కొచ్చర్‌ల కుమారుడు వివాహం జరగాల్సి ఉండగా, అంతకంటే ముందే వారిద్దరి అరెస్ట్ సరైంది కాదంటూ కోర్టు తీర్పు ఇవ్వడంతో భారీ ఊరట లభించినట్లయింది. కేసు నమోదు చేసిన నాలుగేళ్ల తర్వాత ఆ జంటను అరెస్టు చేయడానికి గత కారణాన్ని అరెస్ట్ మెమోలలో పేర్కొనలేదని కోర్టు సోమవారం తెలిపింది. అరెస్ట్ మెమోలలో పేర్కొన్న పిటిషనర్లను అరెస్టుచేయడానికి కారణం తప్పనిసరి నిబంధనలను స్పష్టంగా ఉల్లంఘించడమే అని పేర్కొంది. నిందితులు చేసిన తప్పు ఒప్పుకోకపోతే, వాళ్లు విచారణకు సహకరించలేమని చెప్పలేమని తెలిపింది. అవినీతి నిరోధక చట్టం కింద తమ అరెస్టు చట్టవిరుద్ధమని, దర్యాప్తు ప్రారంభించేందుకు చట్టంలోని సెక్షన్ 17ఎ కింద అనుమతి తప్పనిసరి అని, ఈ దర్యాప్తును ప్రారంభించడానికి ఏజెన్సీకి అలాంటి అనుమతి లేదని కొచ్చర్ దంపతులు గతంలో కోర్టు ముందు వాదించారు. కాగా ఇప్పటి ఐసిఐసిఐ రుణం కేసులో విడియోకాన్ గ్రూప్ చైర్మన్ వేణుగోపాల్ ధూత్‌ను కూడా సిబిఐ అరెస్ట్ చేసిన విషయం విదితమే.



## అన్లాన్ టెక్నాలజీ లిస్టింగ్ అదుర్స్

**ముంబై, జనవరి 10:** కరోనా తర్వాత రిటైల్ ఇన్వెస్టర్లు మార్కెట్లకు చాలా కీలకంగా మారారు. ఈ క్రమంలో ఐపిఒలో షేర్ల కోసం చాలా సార్లు పాల్గొంటున్నారు. ఎందుకంటే లిస్టింగ్ సమయంలో మంచి లాభాలను ఆర్జించవచ్చునేది వారి ప్లాన్. అలాంటి వారికి ఎస్ఎంఇ విభాగంలో కొత్తగా లిస్ట్ అయిన అన్లాస్ టెక్నాలజీ సొల్యూషన్స్ లిమిటెడ్ షేర్ మొదటి రోజే మంచి రాబడిని అందించింది. అన్లాన్ టెక్నాలజీ సొల్యూషన్స్ స్టాక్ ప్రస్తుతం ఎన్ఎస్ఇలో దాదాపుగా రూ.251 వద్ద ట్రేడవుతోంది. ఇది కంపెనీ ఇష్యూ సమయంలో ప్రకటించిన రేటు కంటే దాదాపుగా 150 శాతం అధికం. కంపెనీ ఐపిఒ ప్రైస్ బ్యాండ్‌ను రూ.90-100గా నిర్ణయించింది. దీంతో ఇన్వెస్టర్లు మొదటి రోజే ధనవంతులయ్యారు. అంటే ఎవరైనా ఈ కంపెనీ షేర్లలో రూ.లక్ష పెట్టుబడి పెట్టినట్లయితే వారికి లిస్టింగ్ తర్వాత రూ.1.50 లక్షల వరకు లాభం వచ్చి ఉండేది. స్టాక్ లిస్టింగ్ సమయంలో అత్యధికంగా 163 శాతం మేర లాభపడింది. అలా కంపెనీ షేర్లు తొలిరోజు దూకుడుగా రూ.263.65 స్థాయికి చేరుకున్నాయి. అయితే లిస్టింగ్ సమయంలో మాత్రం షేర్ రూ.251.10 వద్ద తన ప్రయాణాన్ని మొదలుపెట్టింది. కంపెనీ ఐపిఒ క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషన్ కొనుగోలుదారుల విభాగంలో 54సార్లు, ఎన్ఐఐల ద్వాఆర 883 సార్లు, రిటైల్ పోర్షన్ 447 సార్లు సబ్‌స్క్రైబ్ అయింది. కంపెనీ షేర్లు గ్రే మార్కెట్లో కూడా మంచి రేటు పలికాయి. ఎటిఎస్ కంపెనీ ముంబై కేంద్రంగా తన వ్యాపారాన్ని కొనసాగిస్తోంది. దీనికి ఢిల్లీ, బెంగళూరులతో పాటు మరిన్ని చోట్ల ఆఫీసులు కూడా ఉన్నాయి. కంపెనీ విమానయానం, పెట్రోకెమికల్స్, రిఫైనరీస్, ట్రాన్స్‌పోర్ట్, ఎనర్జీ, మైనింగ్ వంటి కీలక వ్యాపారాల్లో ఉండే కంపెనీలకు టెక్నికల్ సొల్యూషన్స్ అందిస్తుంది. ఈ రంగాల్లోని కంపెనీలు వినియోగించే వివిధయంత్రాలకు అవసరమైన నాణ్యమైన స్పేర్‌పార్ట్స్, యాక్సిసరీస్ వంటి వాటిని అందిస్తుంటుంది. అలా హై ఎండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కంపెనీల్లోని మెషిన్ల జీవితకాలాన్ని కాపాడేందుకు అవసరమైన సాంకేతిక సేవలను అందిస్తోంది.

## బంగారంపై 16% రాబడి ఇస్తాం: ఫింటెక్ యాప్

**ముంబై, జనవరి 10:** ఫైనాన్షియల్ సేవలు అందించే ఫింటెక్ యాప్ గుల్లక్ 'గుల్లక్ గోల్డ్ ప్లస్' అనే పథకాన్ని ప్రకటించింది. బంగారాన్ని ఆభరణాల వర్తకులకు ఇస్తే ఏకంగా 16శాతం రాబడిఇస్తానని ఈ సంస్థ హామీ ఇస్తోంది. బంగారంలో పెట్టుబడులపై చారిత్రకంగా చూస్తే సగటున వార్షిక రాబడి 11 శాతంగా ఉంది. దీని కంటే 5శాతం అధిక రాబడిని గుల్లక్ ఆఫర్ చేస్తోంది. 5శాతం అదనపు రాబడిని 24కె బంగారం రూపంలో, అది కూడా తన నెట్ వర్క్ పరిధిలోని జ్యుయెలర్ల నుంచి ఆఫర్ చేస్తోంది. జ్యుయెలర్‌కు ఇచ్చే బంగారానికి 100 శాతం బ్యాంకు గ్యారంటీ ఉంటుంది. బంగారాన్ని లీజుకు ఇచ్చే విధానం ఆఫ్ లైన్‌లో ఉంది. కానీ ఇది కేవలం 0.01 శాతం జనాభాకే పరిమితమైంది. గుల్లక్ మొదటి సారి డిజిటల్ రూపంలో ఈ సేవలను ఆఫర్ చేస్తోంది. యూజర్లు మరింత సంపాదించేందుకు వీలుగా సురక్షిత మార్గాలను ఆఫర్ చేయాలని అనుకుంటున్నాం అని సంస్థ సహ వ్యవస్థాపకుడు దిలీప్ జైన్ తెలిపారు. ఇలా లీజుకు తీసుకునే బంగారంతో జ్యుయెలర్లు తమ మూలధన అవసరాలను తీర్చుకుంటారు. ధరల అస్థిరతలను అధిగమించే వెసులుబాటు ఏర్పడుతుంది. గుల్లక్ యాప్ ద్వారా బంగారాన్ని లీజుకు తీసుకునే జ్యుయెలర్లను అగ్మంట్ ధ్రువీకరిస్తుంది. ప్రతి జ్యుయెలర్ తీసుకునే బంగారానికి అగ్మంట్ భద్రతకు హామీ ఇస్తోంది. కావాలంటే బంగారం లేదంటే నగదును ఇంటి వద్దకే తెచ్చిస్తారు. కనీసం 0.5గ్రాముల నుంచి బంగారాన్ని లీజుకు ఇచ్చుకోవచ్చు.




## బ్లాక్ మనీ కేసులో అనిల్ అంబానీ.. టాక్స్ అధికారులకు కోర్టు ప్రశ్నలు!

**ముంబై, జనవరి 10:** సంపన్న వ్యాపారవేత్త రిలయన్స్ చైర్మన్ ముఖేష్ అంబానీ తమ్ముడు అనిల్ అంబానీ. వ్యాపారాలు పతనం తర్వాత ఆయనను అనేక కేసులు చుట్టుముట్టాయి. చాలా కంపెనీలు దివాలా ప్రక్రియలో భాగంగా విక్రయానికి కూడా వచ్చాయి. అయితే ఇప్పుడు ఆయన మళ్లీ చిక్కుల్లో పడే సంకేతాలు కనిపిస్తున్నాయి. పన్ను ఎగవేత కేసులో రిలయన్స్ అడాగ్ చైర్మన్ అనిల్ అంబానీపై ఆదాయపు పన్ను శాఖ నోటీసులు పంపింది. ఈ నోటీసుకు వ్యతిరేకంగా అనిల్ అంబానీ బాంబే హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ విషయంపై బాంబే హైకోర్టు కొన్ని ప్రశ్నలు సంధించింది. ఈ నోటీసుల విషయంలో బ్లాక్ మనీకి సంబంధించిన కొన్ని నిబంధనలు రిట్రోస్పెక్టివ్ ఎఫెట్ అంటే గతకాలం నుంచి అమలుకావడంపై కోర్టు ప్రశ్నలు లేవనెత్తింది. పిటిషన్ విచారణ సమయంలో కోర్టు వ్యాఖ్యానిస్తూ, భవిష్యత్తులో ప్రభుత్వం ఏం చేస్తుందనే విషయాలను ఒక వ్యక్తి ఎలా పొందడం సాధ్యపడుతుందని ప్రశ్నించింది. పన్ను ఎగవేత కేసులో అనిల్ అంబానీకి ఆదాయపు పన్నుశాఖ నోటీసులిచ్చింది. ఈ వ్యవహారంలో అనిల్ అంబానీ మొత్తం రూ.420 కోట్ల పన్ను ఎగవేతకు పాల్పడినట్లు ఐటి శాఖ తన నోటీసుల్లో వెల్లడించింది. అంబానీ సోదరుడు మొత్తంగా రెండు స్విస్ బ్యాంకు ఖాతాల్లో రూ.814 కోట్లపై పన్ను ఆదా చేసినట్లు ఐటి అధికారులు వెల్లడించారు. బ్లాక్ మనీ టాక్స్ ఇంపోజిషన్ యాక్ట్-2015లోని పలు సెక్షన్ల కింద తాజాగా అనిల్ అంబానీకి నోటీసులు జారీచేసింది. అయితే తాజాగా ఈ వ్యవహారం కోర్టుకు చేరుకోవడంతో వివాదం చెలరేగుతోంది. ఐటి నోటీసులకు ఛాలెంజ్ చేస్తూ అనిల్ అంబానీ కోర్టుకు వెళ్లడంతో బాంబే హైకోర్టు ప్రశ్నల వర్షం కురిపించింది. ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు కేసును ఫిబ్రవరి 20కి వాయిదా వేసింది. అప్పటి వరకు అనిల్ అంబానీపై కఠిన చర్యలు తీసుకోవద్దని కోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది.



గత సంవత్సరం ఆగస్టు 8న నోటీసులు పంపిన ఐటి అధికారులు పన్నును వ్యాపారవేత్త ఉద్దేశపూర్వకంగానే ఎగవేశారని ఆరోపించింది. స్విస్ ఖాతాలో ఉన్న డబ్బు వివరాలను ఆదాయపు పన్ను శాఖకు తెలియచేయలేదంది. అందుకే బ్లాక్ మనీయాక్ట్ కింద షోకాజ్ నోటీసులు జారీచేసింది.

## వాణిజ్యం

## సెర్బియాలో సోనాకు వాటాలు

**ముంబై, జనవరి 10:** ఆటో విడిభాగాల తయారీ సంస్థ సోనా బిఎల్‌డబ్ల్యూ ప్రెసిషన్ ఫోర్జింగ్స్ తాజాగా సెర్బియాకు చెందిన నోవోలిక్‌లో 54శాతం వాటాలు కొనుగోలు చేసింది. ఈ డీల్ విలువ 40.5మిలియన్ యూరోలు అంటే దాదాపు రూ.356 కోట్లు. అధునాతన డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్స్ సెన్సార్స్ మార్కెట్లోకి ప్రవేశించేందుకు ఇది ఉపయోగపడనుంది. ఆటోమోటివ్ పరిశ్రమలో అత్యంత వేగంగా ఎదుగుతున్న ఈ విభాగం 2030 నాటికి 43 బిలియన్ డాలర్ల స్థాయికి చేరుతుందన్న అంచనాలు ఉన్నాయి. వాటాల కొనుగోలు డీల్ 2023 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో పూర్తయ్యే అవకాశాలున్నాయని సోనా కామ్‌స్టార్ ఎడి వివేక్ విక్రమ్ సింగ్ తెలిపారు. తదుపరి దశ వృద్ధి కోసం సోనాతో భాగస్వామ్యం ఉపయోగపడగలదని నోవెలిక్ సహ వ్యవస్థాపకుడు వెల్కో మిహాయ్‌లోవిక్ చెప్పారు. గతేడాది నోవెలిక్ ఆదాయం 9.3మిలియన్ యూరోలుగా ఉండగా, లాభం 2.5 మిలియన్ యూరోలుగా నమోదైంది.


## టాటా ఏస్ ఎలక్ట్రిక్ డెలివరీలు షురూ

**ముంబై, జనవరి 10:** వాహన తయారీ సంస్థ టాటా మోటార్స్ ఏస్ ఎలక్ట్రిక్ మినీ ట్రక్ డెలివరీలు ప్రారంభించింది. ముందుగా 10 నగరాల్లో డెలివరీలను చేపట్టినట్లు కంపెనీ వెల్లడించింది. ఢిల్లీ, పుణె, ముంబై, బెంగళూరు, హైదరాబాద్, చెన్నై వీటిలో ఉన్నాయని వెల్లడించింది. ఈవిజెన్ పవర్‌ట్రైయిన్‌తో టాటా నుంచి తొలిసారిగా ఇది రూపుదిద్దుకుంది. 130 ఎన్ఎం గరిష్ట టార్క్‌తో 27 కిలోవాట్ పవర్ మోటార్ ఏర్పాటు ఉంది. ఒకసారి ఛార్జింగ్‌తో 154 కిలోమీటర్లు ప్రయాణిస్తుందని కంపెనీ తెలిపింది. 2022 మే నెలలో ఏస్ ఎలక్ట్రిక్‌ను టాటా మోటార్స్ ఆవిష్కరించింది. ఆ సందర్భంగా అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, బిగ్‌బాస్కెట్, సిటీ లింక్, డివోటి, లెక్స్‌ట్రాన్స్‌పోర్ట్, మూవింగ్, యేలో ఈవీతదితర కంపెనీలతో మొత్తం39వేల యూనిట్ల ఎలక్ట్రిక్ ఏస్‌సరఫరాకు ఒప్పందం కుదిరింది. కాగా పెట్రోల్,డీజిల్, సిఎన్‌జి వేరియంట్లలోనూ లభిస్తుంది.



## మూడు లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

**ముంబై, జనవరి 10:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాల్లో ముగిసాయి. ఎఫ్ఐఐల అమ్మకాల ఒత్తిడి, ఫెడ్ వడ్డీరేట్ల భయాల కారణంగా, మంగళవారం సెన్సెక్స్ 700 పాయింట్లకుపైగా నష్టపోయింది. ఆరంభంలోనే డీలాపడిన సూచీలు రోజంతా అదే ధోరణిని కనబరచాయి. ఐటి, ఫైనాన్షియల్స్, బ్యాంకింగ్ సహా దాదాపు అన్ని రంగాల షేర్లలోనూ అమ్మకాల ఒత్తిడి నెలకొంది. దీంతో నిఫ్టీ 18వేల స్థాయి దిగువకు చేరింది. చివరికి సెన్సెక్స్ 632 పాయింట్లు క్షీణించి 60,115 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 176పాయింట్లు క్షీణించి 17,925 వద్ద స్థిరపడింది. టాటా మోటార్స్, దివీస్ ల్యాబ్స్, అపోలో హాస్పిటల్స్, హిండాల్కో, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బిపిసిఎల్ వంటి షేర్లు లాభపడ్డాయి. అదానీ ఎంటర్ ప్రైజెస్, ఐషర్ మోటార్స్, భారతీఎయిర్‌టెల్, అదానీ పోర్ట్స్, ఎస్‌బిఐ, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అటు డారుతో మారకంలో రూపాయి విలువ కూడా రూ.62 పైసలు పెరిగి రూ.81.85 స్థాయికి చేరింది. ఈ పతనంతో లక్షల కోట్ల బిఎస్ఇ మార్కెట్ విలువ తుడిచిపెట్టుకుపోయింది. బిఎస్ఇ మార్కెట్ విలువ నమోదు ప్రకారం సోమవారం నాటి రూ.282.99 లక్షల కోట్ల విలువతో పోలిస్తే దలాల్ స్ట్రీట్ రూ.3 లక్షల కోట్లను కోల్పోయింది. సోమవారం వెలువడ్డ టిసిఎస్ ఫలితాలు ఇన్వెస్టర్లను నిరాశపర్చాయి. దీంతో ఇంట్రాడేలో రెండుశాతం మేర నష్టపోయిన ఈ స్టాక్ చివరికి 1.11 శాతం క్షీణించి రూ.3,283 వద్ద నిలిచింది. టాటా మోటార్స్‌కు చెందిన జాగ్వార్ ల్యాండ్‌రోవర్ రిటైల్ విక్రయాలు 5.9శాతం పెరిగిన నేపథ్యంలో కంపెనీ షేరు ఇంట్రాడేలో 6శాతానికిపైగా పెరిగింది. చివరి 5.92 శాతం పుంజుకుని రూ.412.50 వద్ద నిలిచింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.